

2లో

రాఖీ పూట కాసుల పంట



కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 04, సెప్టెంబర్ 2026 16 పేజీలు



జ్వరం జ్వరం



విస్తరిస్తున్న విష జ్వరాలు..

రోగులలో భిన్న లక్షణాలు

జిజిహెచ్‌లో పెరుగుతున్న ఓపి..

పరిశుభ్రతతోనే నియంత్రణ

వర్షాకాల వేళ జ్వరం భయంతో వణికి పోతున్నారు ప్రజలు. అందరూ ఒకే రకమైన జ్వరంతో కాకుండా, ఒక్కొక్కరు పలు రకాల జ్వరాలతో పీడింప బడుతున్నారు. ఈ వ్యాధుల సీజన్ లో జ్వరాలు రావడం సాధారణమే అయినప్పటికీ, ప్రస్తుతం జ్వరపీ డితులలో భిన్నమైన లక్షణాలు కనిపిస్తు న్నాయి. ఒక్కరితో మొదలై ఆప్రాంతంలో ఉన్న వారందరికీ జ్వరాలు విస్తరిస్తున్నా యి. ఒక ప్రాంతం మొత్తం జ్వరాలవాడగా తయారవుతోంది. సాధారణం గా వచ్చే జ్వరాల వల్ల పెద్దగా భయం ఉండదు. కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త

2లో

జర భద్రం...



2లో



ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా

పటిష్ట చర్యలు చేపట్టాలి..

నీటిపారుదల శాఖ పనితీరుపై సమీక్షా సమావేశంలో కలెక్టర్ కోయ శ్రీహర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని జల వనరులను కాపాడుతూ వర్షపు నీటిని పూర్తిగా వినియోగంలోకి తెచ్చేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు.



కొండా అవుట్.. ఆది ఇన్..?

మంత్రి వర్గ మార్పులపై జోరుగా చర్చ.. తెరపైకి వేములవాడ ఎమ్మెల్యే పేరు!



వేములవాడ ప్రభాతవార్త: తెలంగాణ రాజకీయాల్లో మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణపై మరోసారి చర్చ ఊపందుకుంది. మంత్రి కొండా సురేఖ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం తో ఆమె స్థానంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాసు అవకాశం దక్కవచ్చన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల కొండా సురేఖ కుటుంబానికి సంబంధించిన రాజకీయ వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరింది. దీంతో కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో తెరపైకి ఆది శ్రీనివాస్ పేరు వినబడుతోంది.

2లో

రాఖీ పూట కాసుల పంట

ఆర్టీసీకి పండగ ఆదాయం రూ.14.78 కోట్లు
మొదటి స్థానంలో కరీంనగర్ 2 డిపో
సమిష్టి కృషివల్లే లాభాలలో ఆర్టీసీ ..
సిబ్బందికి స్వీట్‌లు పంచిన ఆర్ఎం

కరీంనగర్ బిజినెస్, ప్రభాతవార్త : అన్నా చెల్లెల్ల ఆత్మీయతకు ప్రతీక అయినటువంటి రాఖీ పండుగ అనగానే ముందుగా గుర్తొచ్చేది ప్రయాణం. అత్తవారింటి నుంచి, ఉపాధి కోసం వెళ్లిన ప్రాంతం నుంచి, హాస్టళ్ళలో, పట్టణాలలో చదువుకుంటున్న విద్యార్థినిలు, యువతులు తమ అన్న తమ్ముళ్లు ఉండే ప్రాంతానికి వెళ్లి మరీ రాఖీ కడతారు. అందుకు మెజారిటీ ప్రజలు ఆర్టీసీ బస్సులను ఆశ్రయిస్తారు. అందులో ముఖ్యంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న మహాలక్ష్మీ అనే ఉచిత ప్రయాణ సౌకర్యం ఉండడంతో, మహిళలంతా ఆర్టీసీ బస్సులలోనే ప్రయాణం చేస్తున్నారు. ఆర్టీసీ ఆదాయాన్ని పెంచుకునేందుకు రాఖీ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ రీజియన్ లోని 11 డిపోల పరిధిలో ప్రత్యేక బస్ సర్వీస్ లను ఏర్పాటు చేసింది.

ఆర్టీసీకి పండగ ఆదాయం రూ.14.78 కోట్లు.....

కరీంనగర్ రీజియన్ పరిధిలోని 11 డిపోలలో టీజీఎస్ఆర్టీసీ ఈనెల 27 నుంచి 31 వరకు రీజియన్ నుంచి 4940 బస్సులు, 21.40 లక్షల కిలోమీటర్లు తిరుగగా, 27.39 లక్షల మంది ప్రయాణం సాగించారు. ఇందులో 19.55 లక్షల మంది మహిళా ప్రయాణికులు అంటే దాదాపు 70 శాతం ఉండటం విశేషం. ఆర్టీసీకి మొత్తం రూ.14.78 కోట్ల ఆదాయం సమకూరింది. ఇందులో జీరో టికెట్ల ద్వారా 27.39 లక్షల మంది రూ.8.50 కోట్ల వ్యాపారం అందించారు. ఈనెల 28న రాఖీ పౌర్ణమి సందర్భంగా 988 బస్ లు తిప్పగా, అత్యధికంగా 6.38 లక్షల మంది ప్రయాణించారు. వీరిలో 4.73 లక్షల మంది మహాలక్ష్మీ లబ్ధిదారులు ఉన్నారు. మొత్తం ఆదాయం రూ.3.60 కోట్లు సమకూరగా, జీరో టికెట్ల ద్వారా రూ.2.20 కోట్లు వ్యాపారం కావడం విశేషం. అయిదు రోజుల్లో 5.47లక్షల మంది ప్రయాణించగా, రోజుకు రూ.2.95 కోట్ల ఆదాయం సమకూరింది.

మొదటి స్థానంలో కరీంనగర్ 2 డిపో.....

కరీంనగర్ రీజియన్ పరిధిలో ఆర్టీసీ ఆదాయపరంగా కరీంనగర్2 డిపో రూ.2.24 కోట్లు అర్జించి మొదటి స్థానంలో నిలిచింది. గోదావరిఖని డిపో రూ.2.05 కోట్లు, జగిత్యాల డిపో రూ.1.65 కోట్లతో రెండవ మూడవ స్థానాలలో నిలిచాయి. మంథని డిపో రూ.86 లక్షలతో చివరిస్థానంలో నిలిచింది. ప్రయాణికుల సంఖ్య పరంగా చూస్తే గోదావరిఖని డిపో 3.89 లక్షలు, జగిత్యాల డిపో రూ.3.37 లక్షలు, కరీంనగర్1 డిపో 3.16 లక్షలతో తొలి మూడు స్థానాల్లో నిలవగా, 1.32 లక్షల మంది ప్రయాణికులతో మంథని డిపో చివరి స్థానంలో నిలిచింది.

సమిష్టి కృషివల్లే లాభాలలో ఆర్టీసీ.....

కరీంనగర్ రీజియన్‌లో రక్షాబంధన్ సందర్భంగా ప్రయాణికులకు ఇబ్బందులు కలగకుండా సిబ్బంది సమిష్టి కృషి చేయడం వల్లనే ఆర్టీసీ లాభాల బాటలో ఉందని రీజనల్ మేనేజర్ బి.రాజు అన్నారు. లక్షలాది మంది ప్రయాణికులు సురక్షితంగా వారివారి గమ్యస్థానాలకు చేరారని, అధికారులు, డ్రైవర్ లు, కండక్టర్ లు, ఇతర సిబ్బంది వృత్తినిభద్దత వల్లే ఇది సాధ్యమైందని కొనియాడారు. ఆర్టీసీని ఆదరించిన ప్రయాణికులకు ధన్యవాదములు తెలిపారు.

సిబ్బందికి స్వీట్‌లు పంచిన ఆర్ఎం.....

రాఖీ పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకొని ఆర్టీసీకి అత్యధిక ఆదాయాన్ని సమకూర్చిన సందర్భంగా సంస్థ వైస్ చైర్మెన్, మేనేజింగ్ డైరెక్టర్ వై.నాగిరెడ్డి ఆదేశానుసారం సంస్థలోని ప్రతి ఉద్యోగికి కరీంనగర్ రీజినల్ మేనేజర్ శ్రీ బి.రాజు గురువారం మిఠాయిలు పంపిణీ చేసి, వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ పీ.మల్లేశం, పర్సనల్ ఆఫీసర్, యం.సంపత్ కుమార్, అకౌంట్స్ ఆఫీసర్ పీ.రవి కుమార్, సూపర్ వైజర్ లు జ్యోత్న, శ్రీనివాస్, ప్రవంతి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.







కొండా అవుట్.. ఆది ఇన్?

మంత్రి వర్గ మార్పులపై జోరుగా చర్చ..
తెరపైకి వేములవాడ ఎమ్మెల్యే పేరు!

వేములవాడ ప్రభాతవార్త: తెలంగాణ రాజకీయాల్లో మంత్రి వర్గ పునర్వ్యవస్థీకరణపై మరోసారి చర్చ ఊపందుకుంది. మంత్రి కొండా సురేఖ విషయంలో పార్టీ అధిష్ఠానం తీసుకున్న నిర్ణయం తో ఆమె స్థానంలో వేములవాడ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్కు అవకాశం దక్కవచ్చన్న ప్రచారం రాజకీయ వర్గాల్లో హాట్‌టాపిక్‌గా మారింది. ఇటీవల కొండా సురేఖ కుటుంబానికి సంబంధించిన రాజకీయ వ్యాఖ్యల నేపథ్యంలో కాంగ్రెస్‌లో చర్చకు దారితీసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారంపై పార్టీ క్రమశిక్షణ కమిటీ వివరణ కోరింది. దీంతో కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడంతో తెరపైకి ఆది శ్రీనివాస్ పేరు వినబడుతోంది.

ఆది శ్రీనివాస్‌కు ఎందుకు అవకాశం?

వేములవాడ నుంచి కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచిన ఆది శ్రీనివాస్ ప్రస్తుతం ప్రభుత్వ విప్‌గా కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారు. ఉత్తర తెలంగాణలో కాంగ్రెస్ బలోపేతం, ప్రాంతీయ ప్రాతినిధ్యం, సామాజిక సమీకరణాలు వంటి అంశాల నేపథ్యంలో ఆయన పేరు మంత్రి పదవికి పరిశీలనలో ఉందన్న ప్రచారం జరుగుతోంది. ప్రతినిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవ చేయడం,ముఖ్యంగా మున్నూరు కాపు సామాజిక వర్గానికి మంత్రివర్గంలో ప్రాతినిధ్యం కల్పించాలన్న డిమాండ్ నేపథ్యంలోనూ ఆది శ్రీనివాస్ పేరు తెరపైకి వచ్చినట్లు రాజకీయ విశ్లేషణలు చెబుతున్నాయి.

వేములవాడలో ఆసక్తికర చర్చ

శ్రీనివాస్‌కు మంత్రి పదవి దక్కితే వేములవాడ నియోజకవర్గానికి రాష్ట్ర మంత్రివర్గంలో మరింత ప్రాధాన్యం లభించే అవకాశం ఉందన్న అభిప్రాయం స్థానికంగా వ్యక్తమవుతోంది. ఇప్పటికే ప్రభుత్వ విప్ హోదాలో వేములవాడ అభివృద్ధి, శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి అంశాలపై ఆయన చురుకుగా వ్యవహరిస్తున్నారు.కొండా సురేఖను తప్పించడం కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి అధికారిక ధ్రువీకరణ రావడంతో అందువల్ల ప్రస్తుతం దీనిని మంత్రి వర్గ మార్పులపై ప్రచారం ఆది శ్రీనివాస్ పేరు పరిశీలనలో ఉందన్న సమాచారం.

ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష
సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సమీక్షా సమావేశం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త: జిల్లాలోని జల వనరులను కాపాడుతూ వర్షపు నీటిని పూర్తిగా వినియోగంలోకి తెచ్చేలా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల దగ్గర ఎలాంటి కబ్జాలకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేసి జల వనరుల రక్షణ కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లాలోని చిన్నతరహా సాగునీటి చెరువుల కట్టల గట్టితనాన్ని పరిశీలించి, తూములు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించడంతో పాటు ఏయే ప్రాంతాల్లో మరమ్మతులు అవసరమో గుర్తించి, వాటికి తగిన నిధుల కోసం ప్రతిపాదనలు రూపొందించి పంపాలని కోరారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక మట్టి, పిచ్చిమొక్కలను తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని తెలిపి, కాలువ స్థలాల్లో అక్రమణలు ఉంటే వెంటనే గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే సమయంలో లభించే ప్రతి వర్షపు నీటి బొట్టును నిల్వ చేసి, వ్యవసాయ అవసరాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించి, జల వనరుల నిర్వహణ తీరు, కాలువల స్థితిగతులు, చెరువుల కట్టలు, తూముల పనితీరును అధికారులు ఎల్లప్పుడూ గమనిస్తుండాలని తెలిపారు. అధికారులు, ఇంజినీర్లు కేవలం ఆఫీసులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా తిరిగి పనుల తీరుతెన్నులను, నీటి వనరుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.





జ్వరం... జర భద్రం...

విస్తరిస్తున్న విష జ్వరాలు.. రోగులలో భిన్న లక్షణాలు
జిజిహెచ్‌లో పెరుగుతున్న ఓపి.. పరిశుభ్రతతోనే నియంత్రణ

కరీంనగర్ హెల్త్, ప్రభాతవార్త : వర్షాకాల వేళ జ్వరం భయంతో వణికి పోతున్నారు ప్రజలు. అందరూ ఒకే రకమైన జ్వరంతో కాకుండా, ఒక్కొక్కరు పలు రకాల జ్వరాలతో పీడింపబడుతున్నారు. ఈ వ్యాధుల సీజన్ లో జ్వరాలు రావడం సాధారణమే అయినప్పటికీ, ప్రస్తుతం జ్వరపీడితులలో భిన్నమైన లక్షణాలు కనిపిస్తున్నాయి.

విస్తరిస్తున్న విష జ్వరాలు

ఒక్కరితో మొదలై ఆప్రాంతంలో ఉన్న వారందరికీ జ్వరాలు విస్తరిస్తున్నాయి. ఒక ప్రాంతం మొత్తం జ్వరాలవాడగా తయారవుతోంది. సాధారణంగా వచ్చే జ్వరాల వల్ల పెద్దగా భయం ఉండదు. అది నయం కావడానికి కూడా తక్కువ సమయం తీసుకుంటుంది. కానీ మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాల ప్రభావం శరీరంపై ఎక్కువగా ఉంటుంది. ఈ సీజన్‌లో మలేరియా, టైఫాయిడ్ లాంటి జ్వరాలే కాకుండా విష జ్వరాలు విస్తరిస్తున్నాయి. విష జ్వరాల తీవ్రత వల్ల రోగులు ప్రాణాపాయస్థితికి చేరుకునే అవకాశం కూడా ఉన్నది. ఈ సైజన్ లో ఏ జ్వరం అయినా నిర్లక్ష్యంగా తీసుకోకుండా వైద్యులను సంప్రదించాల్సిన అవసరం ఉంది.

రోగులలో భిన్న లక్షణాలు

సాధారణ జ్వరాలలో శరీరం వేడిగా ఉండడం, నీరసం ప్రధాన లక్షణాలు కనిపిస్తాయి. కానీ ప్రస్తుతం జ్వరపీడితులలో పొడి దగ్గు, గొంతు నొప్పి, శరీరం నొప్పులు ఉంటున్నాయి. తద్వారా రోగులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. మరికొందరిలో చేతులలో బలం లేక బలహీనంగా ఉన్నట్లు అనిపించి పనులు చేసుకోలేకపోతున్నారు. కొందరికైతే ఏడు రోజులకు పైగా జ్వరం తగ్గకుండా అదేవిధంగా ఉంటోంది.

జిజిహెచ్ లో పెరుగుతున్న ఓపి

జ్వరపీడితులు ఆసుపత్రుల వైపుకి క్యూ కడుతున్నారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జ్వరాల ప్రభావంతో చికిత్స కోసం వస్తున్న వారి ఓపి సుమారు రోజుకు 2000 వరకు ఉంతోందని ఆసుపత్రి వర్గాలు తెలియజేస్తున్నాయి. ఈ నెలలో సుమారు 30 వేల మంది జ్వరంతో ఓపికి వచ్చారని వైద్య అధికారులు తెలిపారు. ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో జ్వరాలతో వచ్చిన వారికి చికిత్స చేయడం కోసం ప్రత్యేక జ్వరాల వార్డులు ఏర్పాటు చేసి అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

పరిశుభ్రతతోనే నియంత్రణ

పరిశుభ్రతతో మాత్రమే రోగాలను నియంత్రించడం సాధ్యమవుతుంది. మున్సిపల్ అధికారులు, వైద్య ఆరోగ్యశాఖ అధికారులు పరిశుధ్య నిర్వహణ, దోమల నియంత్రణకు ఫాగింగ్ చేయడం, యాంటీ లార్వా స్ప్రేయింగ్ వంటి చర్యలను ముమ్మరం చేయాల్సిన అవసరం ఉంది. ప్రజలు వ్యక్తిగత శుభ్రతను పాటించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. పరిశుభ్రమైన నీటిని, ఆహారాన్ని తీసుకోవడం, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం ద్వారా వ్యాధులను అరికట్టవచ్చు.

రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా తులసి రామ్ గౌడ్



రామగిరి ప్రభాతవార్త రామగిరి మండలం కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా కొరకొప్పుల తులసి రామ్ గౌడును నియమించినట్లు రామగుండం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కాన్సింగ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. స్వర్గీయ శ్రీపాద రావు ప్రియ శిష్యుడు, తెలంగాణ మంత్రివర్యులు శ్రీధర్ బాబు, మరియు శీను బాబు నమ్మిన బంటు కాంగ్రెస్ పార్టీ విధేయుడు సీనియర్ నాయకుడు మాజీ ఉమ్మడి కమాన్పూర్ మండలం ఎంపీపీ కోరుకొప్పుల నీరజ తులసీరామ్ గౌడ్ ను రామగిరి మండల కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షునిగా నియమించడం జరిగింది. తనపై నమ్మకంతో ఈ నియామకానికి సహకరించిన మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు మరియు తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ మరియు తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దుద్దిల్ల శీను బాబు, రామగుండం ఎమ్మెల్యే జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మక్కన్ సింగ్ కు ప్రత్యేక కృతజ్ఞతలు ఆయన తెలిపారు.

వీణవంక లో బి ఆర్ ఎస్ పోరుబాట రైతుల నిరసన

భారీగా తరలివచ్చిన రైతులు
ప్రభుత్వ హామీలను అమలు చేయాలని డిమాండ్ : ఎమ్మెల్యే పాడి

వీణవంక, ప్రభాత వార్త:

కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో వచ్చి మూడు సంవత్సరాలు గడుస్తున్న ప్రజలకిచ్చిన ఆరు గారంటీలు,420 హామీలను అమలు చేయాలని కోరుతూ రాష్ట్ర బి ఆర్ ఎస్ పార్టీ పిలుమేరకు హుజురాబాద్ నియోజక వర్గం వీణవంక మండలకేంద్రములో గురువారం బి ఆర్,ఎస్ నాయకులు, కార్యకర్తలు రైతులు,మహిళలు , యువకులు సుమారు రెండు వేయిల మంది తో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి భారీ నిరసన తో పాటు ధర్నాకు దిగారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఎన్నికల సమయంలో కాంగ్రెస్ నాయకులు దేవాలయాల్లో దేవుడి సాక్షిగా ప్రమాణాలు చేసి ప్రజలకు గ్యారంటీ కార్డులు అందజేసి,అధికారంలోకి వచ్చి 1000రోజులైన అమలు చేయకుండా మాట తప్పారని విమర్శించారు.రాష్ట్రములో రైతులు యూరియా కొరత తో ఇబ్బందులేదుర్కొంటున యూరియా యాప్ ను తొలగించాలని,రైతు సంక్షేమ పథకాల నిరక్ష్యం ,సాగునీటి విషయములో ప్రభుత్వ వైఫల్యం రైతాంగాన్ని తీవ్రంగా నష్టపరిచాయన్నారు.అంతే కాకుండా రైతు భరోసా ను పెంచాలని,అన్ని రకాల వడ్లకు క్వింటాలకు 500 రూ.బోనస్ ఇవ్వాలని,ఈ పథకాలు అమలు కాక రైతులు తీవ్ర నిరాశలో ఉన్నారని ఆయన పేర్కొన్నారు.అలాగే మహిళలకు నెలకు 2500 ఆర్థిక సాయం,తులం బంగారం,విద్యార్థులకు ఉచిత స్కూటీలు,వృద్దులు, వితంతు, దివ్యాంగులకు పెంచిన పింఛన్లు నిరుద్యోగ భృతి,విద్యా భరోసా కార్డులు,రెండు లక్షల ఉద్యోగాల వంటి కీలక హామీలన్నింటినీ కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని విమర్శించారు.ప్రభుత్వం ప్రజలకు చెల్లించాల్సిన బకాయిలను వెంటనే చెల్లించాలని ఎమ్మెల్యే డిమాండ్ చేశాడు. రైతు,మహిళల,యువత,విద్యార్థుల ఆశలను కాంగ్రెస్ ప్రభుత్వం వమ్ము



చేసిందన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన ప్రతి హామీని అమలు చేసేవరకు బి ఆర్ ఎస్ ప్రజల పక్షాన రాజీలేని పోరాటం కొనసాగిస్తుందని ఆయన స్పష్టం చేశాడు. ఉప్పొంగిన ఉత్సాహంతో ఎమ్మెల్యే నృత్యం ..వీణవంక మండల కేంద్రంలో బి ఆర్ ఎస్ ఆధ్వర్యములో నిర్వహించిన రైతు ధర్నా విజయవంతం కావడంతో యాదిలో యాది కోస్తావు సార్.... మల్లన్నడస్తావ్ కేసీఆర్. అనే పాటపై వందల మంది బి ఆర్ ఎస్ నేతలతో కలిసి ఉప్పొంగిన ఉత్సాహంతో ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నృత్యం చెయ్యగా ,ఆ నృత్యం,పాట అక్కడి జనాన్ని ఎంతగానో ఆకట్టుకున్నది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నేతలు బండ శ్రీనివాస్,బాలకిషన్ రావు, మున్సి పల్ చైర్మన్ మోలుగు దిలీప్,డి సి సి బి ఉపాధ్యకుడు రమేష్, ముసిపట్ల తిరుపతి రెడ్డి,మాడ సాధవ రెడ్డి,విజయభాస్కర్ రెడ్డి,కామిడి శ్రీనివాస్ రెడ్డి,నీల కుమార స్వామి,సత్యనారాయణ,కాంతా రెడ్డి, మధుసూదన్ రెడ్డి స్థానిక సర్పంచ్ దాసారపు సరోజన రాజేంద్రప్రసాద్ తో పాటు వివిధ గ్రామాల సర్పంచులు,నాయకులు,కార్యకర్తలు, రైతులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ థౌసండ్ వాలా సూపర్ సక్సెస్ : ప్రణవ్ బాబు

నియోజకవర్గవ్యాప్తంగా ఘనంగా ప్రజాపాలన విజయోత్సవ ర్యాలీలు

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:





కాంగ్రెస్ 1000 రోజుల పాలన ప్రజా సంక్షేమంతో ఖిథౌసండ్ వాలాఖి లాగా సూపర్ సక్సెస్ కాగా, ప్రతిపక్ష బిఆర్ఎస్ మాత్రం అట్టర్ ఫ్లాప్ అయ్యిందని హుజురాబాద్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వొడితల ప్రణవ్ తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కొలువుదీరి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా హుజురాబాద్ నియోజకవర్గవ్యాప్తంగా విజయోత్సవ సంబురాలు అంబరాన్నంటాయి. పీసీసీ, డీసీసీ పిలుపు మేరకు, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు ఆదేశాలతో అన్ని మండల, పట్టణ ప్రధాన కూడళ్లలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున విజయోత్సవ ర్యాలీలు నిర్వహించాయి.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... కాంగ్రెస్ 1000 రోజుల పాలన ప్రజా సంక్షేమంతో ఖిసూపర్ సక్సెస్ఖిగా నిలవగా, ప్రతిపక్ష బిఆర్ఎస్ మాత్రం పూర్తిగా అట్టర్ ఫ్లాప్ అయ్యిందని పేర్కొన్నారు. ఉనికిని కాపాడుకోవడానికే ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నిత్యం దొంగ డ్రామాలు ఆడుతున్నారని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సన్న బియ్యం పంపిణీ, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, రైతులకు రూ. 500 బోనస్, రైతు భరోసా, రుణమాఫీ, ఆరోగ్యశ్రీ పరిమితి రూ.10 లక్షలకు పెంపు, నిరుద్యోగులకు 67 వేల ఉద్యోగాలు వంటి అనేక సంక్షేమ పథకాలతో ప్రజా ప్రభుత్వం ప్రజల మనసు గెలుచుకుందని స్పష్టం చేశారు. పదేళ్ల బిఆర్ఎస్ పాలనలో చేయలేని పనులను నేడు ప్రజా ప్రభుత్వం చేసి చూపిస్తుంటే చూసి ఓర్వలేకపోతున్నారని మండిపడ్డారు. హుజురాబాద్ పట్టణంలో భారీ ర్యాలీ కేక్ కటింగ్హుజురాబాద్ పట్టణంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు దాదాపు 500 మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. బాణాసంచా కాల్చి, కేక్ కట్ చేసి సంబురాలు జరుపుకున్నారు. అంబేద్కర్ చౌరస్తాలో కాంగ్రెస్ ప్రభుత్వానికి అనుకూలంగా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... హుజురాబాద్ అభివృద్ధికి ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు నిత్యం మంత్రులు, అధికారులతో సంప్రదింపులు జరుపుతూ నిధులు తీసుకువస్తుంటే, స్థానిక ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాత్రం అభివృద్ధి నిరోధకుడిగా మారాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత 1000 రోజుల్లో నియోజకవర్గానికి కౌశిక్ రెడ్డి తెచ్చిన నిధులు శూన్యమని ఎద్దేవా చేశారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మున్సిపల్ చైర్పర్సన్ సుహాసిని, వైస్ చైర్పర్సన్ అంజలి, కౌన్సిలర్లు, జిల్లా అధికార ప్రతినిధులు, జనరల్ సెక్రటరీలు, మహిళా నాయకురాళ్లు, సేవాదళ్, మైనారిటీ, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యూఐ, సోషల్ మీడియా విభాగం నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. జమ్మికుంటలో బైక్ ర్యాలీతో దద్దరిల్లిన వీధులు....జమ్మికుంట పట్టణంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పరశురామారావు, పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో కోరపల్లి గ్రామం నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌరస్తా వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. 1000 రోజుల్లో ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు పేద ప్రజల గడపకు చేరాయని నాయకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ స్వప్న, వైస్ చైర్మన్ సతీష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, సర్పంచులు, ఉప సర్పంచులు, మహిళా అధ్యక్షురాళ్లు, మండలపట్టణ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఇల్లందకుంటలో ఘనంగా సంబురాలు....ఇల్లందకుంట మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో ప్రజా పాలన విజయోత్సవ ర్యాలీ ఘనంగా సాగింది. పురవీధుల గుండా ర్యాలీ తీసి, బాణాసంచా కాల్చారు. సంక్షేమం, అభివృద్ధిని సమపాళ్లలో ముందుకు తీసుకెళ్తున్న ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, చిత్తశుద్ధి ఉంటే కౌశిక్ రెడ్డి నియోజకవర్గానికి నిధులు తీసుకువచ్చి మాట్లాడాలని సవాల్ విసిరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట దేవాలయ చైర్మన్ రామారావు, డైరెక్టర్లు, సర్పంచులు, మహిళా అధ్యక్షురాలు, మండల కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. కమలాపూర్లో బిఆర్ఎస్పై నిప్పులు చెరిగిన కాంగ్రెస్ శ్రేణులు....కమలాపూర్ మండల కేంద్రంలో మండల అధ్యక్షుడు వాసాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రజాపాలన ర్యాలీ విజయవంతంగా జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ... పదేళ్ల పాలనలో పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇల్లు కూడా ఇవ్వని బిఆర్ఎస్ నాయకులు, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తుంటే ఓర్వలేక అక్కసు వెళ్లగక్కుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్పర్సన్ ఝాన్సీ, మార్కెట్ డైరెక్టర్లు, కమలాపూర్ మండల సర్పంచులు, ఉప సర్పంచులు, మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

భగవద్గీత జ్ఞాన మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మున్సిపల్ చైర్మెన్

జమ్మికుంట/ హుజూరాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట పట్టణ పరిధిలో గల శ్రీ భగవద్గీత జ్ఞానమందిరంలో గురువారం మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పోటీ చేసి గెలిచిన 23వ వార్డులోనీ శ్రీ భగవద్గీత జ్ఞాన మందిరంలో శ్రీకృష్ణ అష్టమి పురస్కరించుకొని ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజలలో పాల్గొనడం మనస్సుకు ఆహ్లాదాన్ని నింపిందన్నారు. అనంతరం పట్టణంలోని భక్తులకు కృష్ణాష్టమి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ చందా రాజు, కూతటి తిరుపతి, జుగురూ సదానందం మున్సిపల్ మేనేజర్ జి రాజిరెడ్డి లతో పాటు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

జమ్మికుంట టౌన్ ప్రభాతవార్త;



జమ్మికుంట మండలంలోని కోరపల్లి ప్రాథమిక పాఠశాలలో ముందస్తుగా కృష్ణాష్టమి వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నారులు గోపిక శ్రీకృష్ణుని వేషధారణలో కోలాటాలు పట్టుకొని పాటలకు అనుగుణంగా నృత్యాలు చేస్తూ అందరిని విశేషంగా ఆకట్టుకున్నారు. అనంతరం పాఠశాల కార్యక్రమాన్ని నిర్వహించగా విద్యార్థులు పోటీపడి ఉట్టిని కొట్టారు.పుట్టిన కొట్టిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవీందర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలను ప్రతిబింబించే విధంగా ప్రతి పండుగను అంగరంగ వైభవంగా నిర్వహించడంతో పాటు ఆ పండుగల యొక్క విశిష్టతలను విద్యార్థులకు తెలిసేలా చేయడం జరుగుతుందని విద్యార్థుల ను తయారు చేసేందుకు సహకరించిన తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు బలరాం, కుమారి ,రేఖ ,శైలజ తదితరులు పాల్గొన్నారు.

దాతృత్వం చాటిన ప్రముఖ వ్యాపారవేత్త నాగపురి రాజు

కమలాపూర్: ప్రభాత వార్త.



మండలంలోని గుండేడు గ్రామంలో ప్రముఖ వ్యాపారవేత్త నాగపురి రాజు తన దాతృత్వాన్ని చాటుకున్నారు. గ్రామ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు స్పోర్ట్స్ దుస్తులను అందజేశారు. అంతేకాకుండా పాఠశాల భవనానికి రంగులు వేయించి మరమ్మత్తులు చేయించారు.గ్రామంలోని ప్రధాన కూడలి వద్ద శాంతి భద్రతల కోసం సొంత నిధులతో సీసీ కెమెరాలను ఏర్పాటు చేయగా వాటిని గురువారం ప్రారంభించారు. అదేవిధంగా మసీదు వద్ద గద్దె నిర్మాణం కోసం, ఇటీవల మరణించిన గ్రామానికి చెందిన మేకల పౌలు కుటుంబానికి ఆర్థిక సహాయం అందించారు.ఊరిపై మమకారంతో అభివృద్ధి పనులు చేపడుతున్న రాజును గ్రామస్తులు ఈ సందర్భంగా ఘనంగా సత్కరించి అభినందించారు.

రాహుల్ గాంధీ పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలి

దళితులు అంటే బిజెపికి లెక్కలేదు

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణ, మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిలుపు మేరకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పై ఉత్తరాఖండ్ పోలీసులు కేసు నమోదు చేశారని, ఇట్టి కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని నిరసిస్తూ కోరుట్ల పట్టణ కొత్త బస్టాండ్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం ముందు ధర్నా రాస్తారోకో చేపట్టారు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు లు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఉత్తరాఖండ్ రాష్ట్రం హల్ద్వా జిల్లాలో ఎస్ఐఆర్ పై నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున కార్గే విచ్చేసి అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన ప్రసంగించి వెళ్లిన తర్వాత ఆ సభా ప్రాంగణాన్ని అక్కడి బిజెపి నేతలు గంగాజలంతో శుద్ధి చేయడం జరిగిందని, ఒక దళితనేత వచ్చి సమావేశం ఏర్పాటు చేసి వెళ్తే ఆ సభా ప్రాంగణాన్ని గంగా జలంతో శుద్ధి చేయడం ఎంత వరకు సమంజసమన్నారు. భారతీయ జనతా పార్టీకి దళితులంటే లెక్క లేదని బీజేపీ కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలే చేస్తుందని కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడు కూడా బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసమే కృషి చేస్తుందని, ఇట్టి విషయాన్ని యావత్ భారత దేశ ప్రజలు గమనించాలని కోరారు. రాహుల్ గాంధీ మాట్లాడితే ఆయనపై కేసు పెట్టడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు.



భారతీయ జనతా పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు మానుకొని ప్రజలకు సేవ చేయాలని, అలాగే రాహుల్ గాంధీ పై పెట్టిన కేసును వెంటనే ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో భారతీయ జనతా పార్టీ దళితులపై ఎంత అక్కసితో ఉందో ప్రజలకు వివరించి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ తిరుమల వసంత గంగాధర్, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పన్నాల అంజిరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

చలో హైదరాబాద్ మహాధర్నాను జయప్రదం చేయాలి

కోరుట్ల టౌన్, ప్రభాతవార్త:



ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణుద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్ల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం, ప్రభుత్వ హామీల సాధన కోసం తెలంగాణ ఎంప్లాయీస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 10న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్‌ఖి ఉద్యోగుల హక్కుల సాధన సభను రాష్ట్రవ్యాప్తంగా విజయవంతం చేయాలని ఎస్టీయూ జగిత్యాల జిల్లా ప్రధాన కార్యదర్శి పాలెపు శివరామకృష్ణ పిలుపునిచ్చారు. కోరుట్ల మండలంలో ఎస్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ మెరుగైన ఫిట్‌మెంట్‌తో 2వ పీఆర్సీ నివేదికను వెంటనే అమలు చేయాలని, ఉద్యోగులకు పెండింగ్‌లో ఉన్న మొత్తం 6 కరవు భత్యాలను తక్షణమే విడుదల చేయాలన్నారు. ఉద్యోగులు, పెన్షనర్ల పెండింగ్ బిల్లులను నెలకు కనీసం రూ. 2వేల కోట్ల చొప్పున చెల్లించాలని,కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్‌ను పూర్తిగా రద్దు చేసి, పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. ఉద్యోగుల ఆరోగ్య పథకంను ఎలాంటి లోపాలు లేకుండా పూర్తిగా, సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలతో పాటు, పెండింగ్‌లో ఉన్న మిగిలిన అన్ని డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, ఈ మహాధర్నాకు ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ పెద్ద సంఖ్యలో తరలి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయు కోరుట్ల మండల శాఖ అధ్యక్షులు సిరిపురం రాజేష్, జిల్లా ఉపాధ్యక్షులు రవూఫ్, జిల్లా కార్యదర్శి పరందాం, తదితరులు పాల్గొన్నారు.

రైతు పండించేది పంట కాదు ఉపాధి

వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు

కాంగ్రెస్ పాలనపై బి ఆర్ ఎస్ నిరసన కార్యక్రమం

కథలాపూర్ (ప్రభాత వార్త),



తెలంగాణ రాష్ట్రంలో రైతులు పండించేది పంటలు కాదని ఉపాధి పండిస్తున్నారని బి.ఆర్.ఎస్ వేములవాడ నియోజకవర్గం ఇంచార్జ్ చెల్మెడ లక్ష్మీనరసింహారావు అన్నారు, వెయ్యి రోజుల కాంగ్రెస్ విఫల పాలనపై గురువారం మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా లక్ష్మీనరసింహారావు మాట్లాడుతూ రైతులు పండించే పంటలపైనే తెలంగాణలో వ్యాపారాలు ఆధారపడి ఉన్నాయని వాటితోనే ఎన్నో సంస్థలు నడుస్తూ ప్రజలకు ఉపాధి అందిస్తున్నారని, కాంగ్రెస్ ముఖ్యమంత్రి అసమర్థ పాలన సాగిస్తున్నారని ఆయన అన్నారు, కాలేశ్వరం నిర్మిస్తే అది కూలేశ్వరం అంటూ మాట్లాడడం సరికాదన్నారు, రివర్స్ పంపింగ్ ద్వారా నీరు వస్తే వరద కాలువ జీవనదిగా మారి కోట్లాది రూపాయల పంటలు పండి రాష్ట్రం సస్యశ్యామల మవుతుందన్నారు, జగిత్యాల జిల్లా బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు విద్యాసాగర్ రావు మాట్లాడుతూ 100 రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి 1000 రోజులైనా పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు ఇది దొంగ ప్రభుత్వం దొంగ ముఖ్యమంత్రి కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణను దొంగోని చేతిలో పెట్టామని రైతులు మనస్థాపానికి గురవుతున్నారన్నారు, ఈ కార్యక్రమంలో సంజీవరెడ్డి అనే రైతు బ్యాగులతో కుట్టించిన అంగీని ధరించి దానిపై కాంగ్రెస్ వైఫల్యాలను రాసి వినూత్న నిరసన తెలిపారు,ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ తుల ఉమా, మాజీ మార్కెట్ చైర్మన్ లోకబాపురెడ్డి, బి ఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, గడ్డం భూమారెడ్డి, నాగం భూమయ్య, రేవతి, మామిడిపల్లి రవీందర్, మహిపాల్ రెడ్డి, బాలు, కలిగోట గంగారెడ్డి,సీతారాం సంజీవరెడ్డి, కిరణ్ రావు, జలంధర్, కొమ్ముల కిషన్ రెడ్డి, కల్లెడ శంకర్, పూండ్ర జనార్దన్ రెడ్డి, సర్పంచులు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.



గ్రంథాలయానికి ఎల్ఐసి మేనేజర్ టేబుల్ కుర్చీల అందజేత

కోరుట్ల, ప్రభాతవార్త :



ఎల్ఐసి 70 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా కోరుట్ల పట్టణంలోని స్వచ్ఛందంగా నడుస్తూ ఉచిత కోచింగ్ నిర్వహిస్తున్న సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం నకు గురువారం రోజున కోరుట్ల జీవిత బీమా పాలసీ కేంద్రం కోరుట్ల బ్రాంచి మేనేజర్ కే. మోహన్ కృష్ణ, చీఫ్ అడ్వైజర్ ఏలేటి లక్ష్మణ్‌రెడ్డి లు టేబుల్, కుర్చీలు గ్రంథాలయం కు అందజేశారు.గ్రంథాలయం ఇంకా అభివృద్ధి పథకంలో నడవాలని అనేక మంచి కార్యక్రమాలు నిర్వహించాలని ఆశించారు.ఈ కార్యక్రమంలో సి ప్రభాకర్ స్మారక గ్రంథాలయం అధ్యక్షులు రాస భూమయ్య, ఏఐటీయూసీ కార్మిక సంఘాల అధ్యక్షుడు సుతారి రాములు,అడ్వకేట్లు బెజ్జారపు ప్రేమ్ సాగర్,ఓటరుకారి శ్రీనివాస్,మరిపెల్లి గంగాధర్, శ్రీహరి, ఏకీపూర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కోరుట్ల వార్త



కోరుట్ల కాంగ్రెస్ నాయకుల నిరసన విడ్డూరం

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలో కాంగ్రెస్ నాయకులు నిరసన చేపట్టడం విడ్డూరంగా ఉందని బీజేపీ నియోజకవర్గ నాయకులు పెండెం గణేష్ అన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాహుల్ గాంధీపై ఎఫ్ఐఆర్ విషయంలో ఇంత ఆందోళన వ్యక్తం చేస్తున్న కాంగ్రెస్ నాయకులు ఆఎఫ్ఐఆర్ బీజేపీ పెట్టలేదనే కనీస విషయం కూడా తెలుసుకోకుండా నిరసనలు చేయడం సరికాదన్నారు. ఉత్తరాకాండ్ ఘటనపై ఆరోపణలు చేసే ముందు పూర్తి వాస్తవాలను ప్రజలముందు పెట్టాలని, ఆధారాలు లేకుండా ప్రతి విషయాన్నీ కులం, మతం కోణంలోకి తీసుకెళ్లి రాజకీయాలు చేయడం మానుకోవాలన్నారు.

గడి పాఠశాలలో ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల పట్టణంలోని ప్రాథమిక పాఠశాల ఎస్ఆర్ఎస్పి క్యాంప్ గడి పాఠశాలలో శ్రీకృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ వేషధారణలో అందంగా ముస్తాబై ఆకట్టుకున్నారు.విద్యార్థులు శ్రీకృష్ణుడి బాల్య లీలలు, భక్తి గీతాలు, నృత్యాలు తదితర సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రధా నోపాధ్యాయులు నూనావత్ రాజు మాట్లాడుతూ ఇటువంటి పండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు మన సంస్కృతి, సంప్రదాయాలు మరియు పండుగల విశిష్టతపై అవగాహన కలుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు,అబ్దుల్ రహూఫ్, పూర్ణ చందర్, ధనలక్ష్మి, సుమలత, సరస్వతి, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఇన్స్ట్రక్టర్ ప్రసన్న విద్యార్థులు పాల్గొన్నారు.

సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడితే కఠిన చర్యలు

కోరుట్ల, ప్రభాతవార్త:



కోరుట్ల మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ అరుణ్ కుమార్ ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని బిర్యానీ సెంటర్లు, టిఫిన్ సెంటర్, స్వీట్ హౌస్ లు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి వారు వినియోగిస్తున్న సింగిల్ యూజ్ ప్లాస్టిక్ స్వాధీన పరుచుకొని రూ. 30వే జరిమానాలు విధించడంతో పాటు అవగాహన కల్పించారు. ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చెయ్యని దుకాణా దారులకు ట్రేడ్ లైసెన్స్ రెన్యువల్ చేసుకోవాలన్నారు. ఈ మున్సిపల్ ఇంచార్జ్ కమీషనర్ అరుణ్ కుమార్ మాట్లాడుతూ సింగిల్ యూజ్ ప్లాస్టిక్ ను పూర్తిస్థాయిలో నిషేదించాలి లేనియెడల భారీ జరిమానాలు విధించడంతో పాటు దుకాణాలు సీజ్ చేయడం జరుగుతుందని, ట్రేడ్ లైసెన్స్ లేని వారు వెంటనే తీసుకోవాలన్నారు. వ్యాపార కార్యకలాపాలతో వెలువడిన చెత్తను తడి, పొడి,హానికరక చెత్తగా వేరు చేసి షాప్ వద్దకు వచ్చే మున్సిపల్ వాహనాలకు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో సానిటరీ ఇన్స్పెక్టర్ అశోక్,రికార్డ్ అసిస్టెంట్ జగదీష్, వార్డ్ ఆఫీసర్ వెంకటేష్, రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజా ప్రభుత్వంలో స్మార్ట్ కార్డుల పంపిణీ

- ఎండపల్లి మండలంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటు.
- ఉమ్మడి వెల్గటూర్ మండలంలో ట్రామా కేర్ సెంటర్.
- రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్.

ఎండపల్లి ,ప్రభాతవార్త :

బీఆర్ఎస్ ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల కొరకు దరఖాస్తులు చేసుకునే వారని కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో స్మార్ట్ రేషన్ కార్డులను అర్హులైన వారి అందజేస్తున్నామని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల జిల్లా ఎండపల్లి మండల కేంద్రంలో గురువారం జరిగిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి లక్ష్మణ్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ గత ప్రభుత్వ కాలంలో రేషన్ కార్డుల కొరకు గ్రామానికి వచ్చిన నాయకులకు దరఖాస్తు చేసుకునే వారని అన్నారు. 2023లో మార్పు కోరుకొని ప్రజలు ఎన్నుకున్న ప్రజా ప్రభుత్వంలో అర్హులైన వారికి స్మార్ట్ కార్డులను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. ఉమ్మడి వెల్గటూర్ మండల అభివృద్ధికి తాను కట్టుబడి ఉన్నట్లు మంత్రి స్పష్టం చేశారు. నియోజకవర్గంలో ఇప్పటికే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం తో పాటు ధర్మపురిలో డిగ్రీ కళాశాల ఏర్పాటు చేశామని మంత్రి గుర్తు చేశారు. మండలంలో ఐటిఐ ఏర్పాటు చేస్తున్నామని ఎండపల్లి మండలంలో పాలిటెక్నిక్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తానని మంత్రి తెలిపారు. ఉమ్మడి వెల్గటూర్ మండల ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడానికి పాసిగాం గ్రామంలో ట్రామా కేర్ సెంటర్ ఏర్పాటు చేస్తామని మంత్రి తెలిపారు. నియోజకవర్గంలోని ప్రజలకు ధర్మపురి లో అందుబాటులో ఉంటూ బాధ్యత మర్చిపోకుండా అందరి సమస్యలు



తీర్చు తున్నానని మంత్రి వివరించారు. నియోజకవర్గంలో పెండింగ్ లో ఉన్న రోళ్ళ వాగు ప్రాజెక్ట్ నిర్మాణం పూర్తి చేసి రంగదామునిపల్లి చెరువు అభివృద్ధితో పాటు జంగల్ నాల ప్రాజెక్టు అభివృద్ధి చేసి సాగునీటిని పూర్తిస్థాయిలో అందిస్తామని మంత్రి తెలిపారు. ప్రజా ప్రభుత్వంలో కొండపల్లి మండలంలో 9,900 రేషన్ కార్డులను పంపిణీ చేస్తున్నామని మంత్రి తెలిపారు. రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. కొండపల్లి గ్రామానికి 33 ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడం జరిగిందని మంత్రి తెలిపారు. ఎండపల్లి గ్రామంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తానని మంత్రి హామీ ఇచ్చారు. ఎండపల్లి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం డ్రైనేజీ నిర్మాణం తో పాటు ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణం పూర్తి చేస్తానని మంత్రి ఈ సందర్భంగా హామీ ఇచ్చారు.ఎండపల్లిలో ఎక్స్ప్రెస్ బస్సు ఆపే విధంగా చర్యలు తీసుకుంటా మని జూనియర్ కళాశాల ఏర్పాటు చేస్తామని మంత్రి హామీ ఇచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మారం సునీత, జగిత్యాల అడిషనల్ కలెక్టర్ లతతో పాటు జగిత్యాల ఆర్డిఓ మధుసూదన్ వివిధ శాఖల అధికారులు మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

కళాశాలల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి బకాయిలు విడుదలకు కృషి చేస్తా

కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్
మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



ప్రైవేట్ డిగ్రీ, ఇంటర్మీడియట్ కళాశాలలకు ప్రభుత్వం నుంచి రావాల్సిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల కొరకు కృషి చేయాలని కోరుతూ కోరుట్ల నియోజకవర్గ కళాశాలల యాజమాన్యాల ప్రతినిధులు కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్‌ను విజ్ఞప్తి చేశారు.మెట్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం ఎమ్మెల్యేను కలిసిన ప్రతినిధులు తమ సమస్యలను వివరించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు సకాలంలో విడుదల కాకపోవడంతో కళాశాలల నిర్వహణతో పాటు అధ్యాపకులు,సిబ్బంది జీతాల చెల్లింపుల్లో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని తెలిపారు. ఇంటర్మీడియట్ కళాశాలలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లిన యాజమాన్యాలు,ప్రభుత్వం నుంచి రావాల్సి న బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు కళాశాలల సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై ఎమ్మెల్యే డా.సంజయ్ స్పందిస్తూ..ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిల విడుదల కోసం ప్రభుత్వం దృష్టికి సమస్యను తీసుకెళ్లి,బకాయిలు విడుదలయ్యేలా తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.అలాగే ప్రైవేట్ డిగ్రీ,ఇంటర్మీడియట్ కళాశాలల సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకునేలా ప్రభుత్వంతో మాట్లాడతాన ని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కళాశాలల ప్రతినిధులు ఇల్లెందుల శ్రీనివాస్,బిజ్జారపు ప్రవీణ్‌కుమార్,కల్వకోట చంద్ర ప్రకాష్ తదితరులున్నారు.

విద్యతో పాటు శాస్త్రీయ దృక్పథం పెంపొందించాలి

వేములవాడ ప్రభాత వార్త:

విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు ప్రయోగాత్మక, శాస్త్రీయ పరిజ్ఞానం అందించేందుకు ప్రభుత్వం పాఠశాలల్లో మోలిక వసతులు కల్పిస్తోందని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ల్యాబ్, గ్రంథాలయాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం సైన్స్ ల్యాబ్‌ను పరిశీలించి పనితీరును అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రయోగాల ద్వారా పాఠ్యాంశాలను సులభంగా అర్థం చేసుకునేందుకు సైన్స్ ల్యాబ్ ఉపయోగ పడుతుందని తెలిపారు. గ్రంథాలయం విద్యార్థినుల్లో పఠనాసక్తిని, సాధారణ



జ్ఞానాన్ని పెంపొందిస్తుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో ప్రైవేట్ పాఠశాలలకు దీటైన విద్యా వాతావరణం కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు.అందుబాటులోకి వచ్చిన సౌకర్యాలను విద్యార్థినులు సద్వినియోగం చేసుకుని విద్యలో రాణించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్‌లు అజయ్‌కొండ శేఖర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దగ్ధం

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



తెలంగాణ బిజెపి రాష్ట్ర కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడిని, సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు పూయడాన్ని ఖండిస్తూ గురువారం హుజురాబాద్ అంబేద్కర్ చౌరస్తాలో బిజెపి ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ప్రజాస్వామ్య వ్యవస్థలో రాజకీయ భేదాభిప్రాయాలను ప్రజాస్వామ్య పద్ధతుల్లో వ్యక్తం చేయాలే తప్ప, రాజకీయ ప్రత్యర్థుల, కార్యాలయాలపై దాడులకు పాల్పడటం సరికాదని అన్నారు. బిజెపి రాష్ట్ర కార్యాలయం పై జరిగిన దాడి ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని, ఇలాంటి దాడులను భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని తెలిపారు. గురు సంత్ రవిదాస్ చిత్రపటంపై నల్లరంగు పూయడం అత్యంత హేయమైన చర్య అని నాయకులు అన్నారు. మహనీయుల చిత్రపటాలపై నల్లరంగు పూయడం కోట్లాది ప్రజల మనోభావాలను అవమానించడమేనని పేర్కొన్నారు. దాడికి పాల్పడిన వారిపై ప్రభుత్వం, పోలీసులు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉందనే అహంకారంతో ప్రతిపక్ష పార్టీ నాయకులు,కార్యకర్తలను భయభ్రాంతులకు గురిచేసే ప్రయత్నాలను సహించేది లేదని నాయకులు స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల సంక్షేమం కోసం భారతీయ జనతా పార్టీ నిరంతరం పోరాడుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో హుజురాబాద్ ఎస్సీ మోర్చా అధ్యక్షులు శ్రీధర్, బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, జిల్లా కౌన్సిల్ మెంబర్ రావుల వేణు, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ మెంబర్ సబ్బని రమేష్, టౌన్ జనరల్ సెక్రెటరీలు తిప్పబత్తిని రాజు, గంట సంపత్ తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

మండల వైద్యాధికారి అంజిత్ రెడ్డి
మెట్‌పల్లి రూరల్,ప్రభాతవార్త:



సీజనల్ వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు చేపడుతున్నామని మండల వైద్యాధికారి డాక్టర్ ఎల్లాల అంజిత్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని ఆత్మకూర్ గ్రామంలో హెల్త్ సబ్‌సెంటర్‌ను వైద్యాధికారి డా. ఎల్లాల అంజిత్ రెడ్డి గురువారం తనిఖీ చేశారు.ఈసందర్భంగా సబ్‌సెంటర్‌లో నిర్వహిస్తున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాలకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి ధృవీకరించారు.ప్రస్తుతం కొనసాగుతున్న సీజనల్ వ్యాధులు (డెంగ్యూ,మలేరియా,చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు,అతిసార వ్యాధులు) నివారణ చర్యలపై సిబ్బందితో ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు.జ్వరాల పర్యవేక్షణ,ఇంటింటి సర్వేలు,అనుమానిత కేసుల సకాలంలో గుర్తింపు, దోమల నివారణ చర్యలు,తాగునీటి పరిశుభ్రత,ప్రజల్లో అవగాహన కార్యక్రమాలనుమరింత సమర్థవంతంగా నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.అనంతరం స్థానిక ప్రజలతో మాట్లాడి సబ్‌సెంటర్ ద్వారా అందుతున్న ఆరోగ్యసేవల వినియోగంపై వివరాలు తెలుసుకున్నారు. జ్వరం,ఇతర సీజనల్ వ్యాధుల లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్యకేంద్రాన్ని సంప్రదించాలని,వైద్యుల సలహాలు పాటించాలని ప్రజలకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ కృష్ణవేణి పాల్గొన్నారు.

కాంగ్రెస్ తీరుకు వ్యతిరేకంగా బీజేపీ ధర్నా

కమలాపూర్: ప్రభాత వార్త.



భారతదేశంలో గొప్ప సంతులలో ఒకరైన సంత్ రవిదాస్ దళిత కులానికి చెందినవారు, రామానందాచార్యుల శిష్యుడిగా చెబుతారు. కవిగా, పేద ప్రజల మనిషిగా ఆయనకు గొప్ప గుర్తింపు ఉంది. అలాంటి మహనీయుడి వాల్ పోస్టర్ పై కాంగ్రెస్ కార్యకర్తలు నల్ల ఇంకు చల్లడాన్ని తీవ్రంగా ఖండిస్తూ గురువారం కమలాపూర్ లో భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమం నిర్వహించారు. అదేవిధంగా బీజేపీ కార్యాలయంపై జరిగిన దాడిని కూడా తీవ్రంగా ఖండిస్తూ నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్లెక్సీని దగ్ధం చేసేందుకు యత్నించగా పోలీసులు అడ్డుకున్నారు. ఈ కార్యక్రమంలో, కమలాపూర్ సర్పంచ్ పబ్బు సతీష్,ఉప్పలపల్లి సర్పంచ్ శ్రీనివాస్,భారతీయ జనతా పార్టీ నాయకులు వలిగే సాంబారావు, భూపతి ప్రవీణ్,తుమ్మ శోభన్ బాబు,బండి కళాధర్, రవికుమార్, అశోక్,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సీఎం దిష్టిబొమ్మ దగ్ధం

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం కోరపల్లి గ్రామంలో బీజేపీ పార్టీ మండల అధ్యక్షుడు రమేష్ యాదవ్ ఆధ్వర్యంలో గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను బిజెపి నాయకులు దగ్ధం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నల్గొండ జిల్లా బీజేపీ కార్యాలయంపై కాంగ్రెస్ నాయకులు దాడి చేసి, దళిత నాయకున్ని అవమానపర్చే విధంగా ఆయన సంతు రామదాసు చిత్ర పటంపై రంగు చల్లడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు ఆకుల రాజేందర్, బీజేపీ నాయకులు సంపెల్లి సంపత్ రావు, మల్లేష్ పాటు పలువురు పాల్గొన్నారు.

లక్షలు వెచ్చించారు లక్షణంగా వదిలేశారు

అభివృద్ధి పనులకు నోచుకోని చిట్టాపూర్ గ్రామం

అధికార వైఫల్య లోపం కారణమా..? కాంట్రాక్టర్ల లోపమా..?

మధ్యంతరంగా నిలిచిపోయిన అంగన్వాడి భవనం.

మల్లాపూర్ ,ప్రభాతవార్త:





మల్లాపూర్ మండలం చిట్టాపూర్ గ్రామంలోని 10 సంవత్సరాల క్రితం మొదలుపెట్టినటువంటి అంగన్వాడీ భవనం పూర్తయి ఇప్పటికి పూర్తిస్థాయి మరమ్మత్తులకు నోచుకోవడం లేదు. వాటికి తలుపులు కిటికీలు ఎలక్ట్రిసిటీ లేక మధ్యంతరంగా ఆగిపోయింది పది సంవత్సరాల క్రితం పూర్తయి నటువంటి భవనము ఇప్పటికి ఓపెన్ కాలేకపోవడం గమనార్హం.అంగన్వాడి భవనం నిర్మాణానికి చెందిన కాంట్రాక్టర్ అతనికి బిల్లులు రాలేదని వాపోతున్నాడు. ప్రభుత్వ కార్యాలయం చుట్టూ తిరిగి తిరిగి అలసిపోయానని కాంట్రాక్టర్ చెప్పుకొచ్చారు.భవన నిర్మాణం పూర్తి అయ్యి కూడా ఓపెనింగ్ కు నోచుకోలేని నూతన గ్రామ సచివాలయంయదాది దాటినా ఒక్క రూపాయి కూడా రాని బిల్లులు ఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద గ్రామపంచాయతీ కార్యాలయాన్ని నిర్మించారు భవన నిర్మాణానికి సంబంధించి ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా రాలేదని కాంట్రాక్టర్ వాపోతున్నారు. ఈ భవనము నిర్మాణం పూర్తి అయినప్పటికీ ఇప్పటివరకు కూడా ఓపెనింగ్ కాలేదు. ఉన్నతాధికారులు ఇకనైనా స్పందించి సదరు కాంట్రాక్టర్లకు రావలసిన డబ్బులు ఇప్పించి క్రమపంచాయతీ ఓపెనింగ్ కు సహకరించాలని గ్రామస్తులు కోరుతున్నారు.మధ్యంతరంగా ఆగిపోయిన ప్రాథమిక వైద్య కేంద్రంప్రాథమిక వైద్య కేంద్రం అనేది ప్రజలకు ఎంతో అవసరం జబ్బు పడినవారు ఎక్కడికి వెళ్లాలో తెలియని పరిస్థితి నెలకొంది. ఆశా వర్కర్లు ఇంటింటికీ తిరుగుతూ మందుల పంపిణీ చేస్తున్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాన్ని నిర్మాణాన్ని మధ్యలోనే నిలిపివేయడానికి గల కారణాలు ఇప్పటివరకు తెలియ రాలేదు. దయచేసి మా ప్రజల బాధలను అర్థం చేసుకొని, అధికారుల యంత్రాంగం తమ తమ బాధ్యతలని నిబద్ధత తోటి పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుచున్నారు.పాత గ్రామపంచాయతీలోనే విద్యుత్ శాఖ వారు అంగన్వాడీలు, ఆశా వర్కర్లు, గ్రామ సెక్రెటరీ, గ్రామపంచాయతీ సర్పంచ్, ఇతరులు అరకోర వసతుల మధ్య వారి విధులను నిర్వర్తిస్తున్నారు.

రైతుల గోడు పట్టించుకోరా ? కాంగ్రెస్ ప్రభుత్వం పై పోరాటం ఆపేది లేదు

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్

మల్లాపూర్, ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేసేదాకా పోరాటం ఆపేది లేదని కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ కాంగ్రెస్ ప్రభుత్వం పై ఫైర్ అయ్యారు. గురువారం రైతుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మల్లాపూర్ మండల కేంద్రంలోని భరతమాత కూడలి వద్ద ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు,రైతులు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు.రైతుబంధు అందకపోవడం, రుణమాఫీ పూర్తిస్థాయిలో అమలు కాకపోవడం, అవసరమైన సమయంలో యూరియా అందుబాటులో లేకపోవ డంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని అన్నారు. వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేస్తూ, నీటిపారుదల రంగాన్ని నిరక్ష్యం చేస్తున్నారని విమర్శించారు. రైతు బీమా అమలులోనూ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను పూర్తిస్థాయిలో అమలు చేసే వరకు రైతుల పక్షాన తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు.రైతుల సమస్యలపై ప్రభుత్వం వెంటనే స్పందించి పరిష్కార చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సంజయ్ డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ చిట్యాల లక్ష్మణ్, సింగిల్ విండో చైర్మన్ వేంపేట నర్సా రెడ్డి, బద్ద మంజిరెడ్డి, నేరెళ్ల మోహన్‌రెడ్డి, సంధిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, తోట శ్రీనివాస్,బండి లింగస్వామిగౌడ్,శరత్‌గౌడ్,కదులుక నరసయ్య,దిలీప్,మేకల సతీష్, పెద్దిరెడ్డి లక్ష్మీనరసయ్య,దళిత రాజు,గౌరు నాగేష్,డీలర్ మల్లయ్య,ఆదిరెడ్డి, నరేష్‌రెడ్డి,తోట్ల భూమయ్య,లక్ష్మీనరసయ్య,లక్ష్మణ్, అశోక్, డబ్బా రమేష్, నోముల రాజేందర్, పెరుమాళ్ల అర్జున్, ముద్దం సతీష్, గంగాధర్, దేవన్న, రఫీ తదితరులు పాల్గొన్నారు.

అయ్యప్ప దేవాలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలి

కమిషనర్‌కు 11, 12వ వార్డుల ప్రజల వినతి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి పట్టణం మీదుగా వెళ్తున్న ఎన్‌హెచ్63 జాతీయ రహదారిపై పెరుగుతున్న ట్రాఫిక్‌రద్దీ, ప్రమాదాలను నివారించేందుకు అయ్యప్ప దేవాలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ డివైడర్, సెంట్రల్ లైటింగ్ ఏర్పాటు చేయాలని 11, 12వ వార్డుల ప్రజలు కోరారు. ఈ మేరకు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం పోలీస్ స్టేషన్ వరకు మాత్రమే సెంట్రల్ డివైడర్, లైటింగ్ సౌకర్యం ఉండటంతో ఆ తర్వాతి ప్రాంతాల్లో వాహనాలు,పాదచారుల రాకపోకలు ఇబ్బందికరంగా మారుతున్నాయని తెలిపారు.పట్టణవిస్తరణతో పాటు ఈ ప్రాంతంలో సూపర్ మార్కెట్లు, ఆసుపత్రులు, వ్యాపార సంస్థలు, ఫంక్షన్ హాళ్లు, పాఠశాలలు పెరగడంతో నిత్యం భారీగా వాహనాల రాకపోకలు సాగుతున్నాయని పేర్కొన్నారు.ఉదయం,సాయంత్రం వేళల్లో ట్రాఫిక్‌రద్దీ తీవ్రంగా ఉంటోందని,అక్రమ యూటర్న్‌లు,రహదారిని అడ్డంగా దాటుతున్న వాహనాలు,పాదచారుల కారణంగా ప్రమాదకర పరిస్థితులు నెలకొంటు న్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికే చిన్నపాటి ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, భవిష్యత్తులో ప్రాణనష్టం జరిగే ప్రమాదం ఉందని తెలిపారు.ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని అయ్యప్ప దేవాలయం నుంచి వెంకట్రావుపేట వరకు సెంట్రల్ డివైడర్, లైటింగ్ ఏర్పాటు చేయడంతో పాటు సంబంధిత అధికారులు స్థల పరిశీలన నిర్వహించి శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. ప్రమాదాలు జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే నివారణ చర్యలు చేపట్టాలని వినతిపత్రంలో విజ్ఞప్తి చేశారు.

స్కూటీ పై ఊరేగిన ఎలుగు బంటి

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలో కోతుల బెడద ఎక్కువైందని 14 వ వార్డు సభ్యురాలు ఏనుగు లక్ష్మి భర్త సామాజిక కార్యకర్త అయినటువంటి ఏనుగు వెంకటరెడ్డి ఎలుగుబంటి వేషం వేసి వాడవాడలో తిరుగుతూ కోతు లను తరిమి వేశారు. ఈ వేషం చూసి కోతులు పరుగు అందుకున్నాయి.ఈ సంఘటన చూసి గ్రామ ప్రజలు వెంకటరెడ్డి సేవలు మరువలేనివి,ఇలా ప్రతిరోజు 14 వార్డులల్లో రోజు ఒక వార్డు తిరుగు తూ కోతులను తరిమి వేయాలని కోరారు. ఏది ఏమైనా స్కూటీ పై ఎలుగు బంటి వేషం కొందరిని ఆశ్చర్యపరి చింది.

మెట్‌పల్లి వార్త

హెల్త్ కార్డ్స్ తో ప్రయోజనాలు ఎన్నో

బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి

మెట్‌పల్లి టౌన్, ప్రభాతవార్త:



తెలంగాణ అడ్వకేట్ వెల్ఫేర్ ట్రస్ట్ రెన్యూవల్ చేసిన హెల్త్ కార్డ్స్ వల్ల న్యాయవాదులకు ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి అని మెట్ పల్లి బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ ఏలేటి రాంరెడ్డి అన్నారు. న్యాయవాదులకు జారీ అయినా హెల్త్ కార్డుల్ని గురువారం ఆయన పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,హెల్త్ కార్డులు న్యాయవాదులకే కాకుండా వారి కుటుంబ సభ్యులకు కూడా ఉపయోగపడటం సంతోషంగా ఉందన్నా రు.నూతనబార్ కౌన్సిల్ సభ్యులు కొలువు దీరాక హెల్త్‌కార్డ్స్‌లేని న్యాయ వాదులకు కూడా కార్డ్స్ జారీ కావడానికి కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం లో అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ చెర్లపల్లి ఆనంద్ గౌడ్, బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, సంయుక్త కార్యదర్శి మగ్గిడి నర్సయ్య, క్యాషియర్ బిగుల్లా శంకర్, కల్చరల్ సెక్రటరీ కాజీపేట స్రవంతి, న్యాయవాదులు జిల్లా వెంకటేశ్వర్లు,పోలకొండ దయాకర్ వర్మ, గడ్డం శంకర్ రెడ్డి,ఎలాల మధుసూదన్ రెడ్డి,పుప్పాల భానుమూర్తి, రాంపల్లి జగన్,జేడి సుధాకర్,నేరెళ్ల శ్రీధర్,పసునూరి శ్రీనివాస్,పడిగేలా శ్రీనివాస్, వెల్మల స్వప్న రావు,అండె సంజయ్ ఉన్నారు.

వికాస్ మోడల్ స్కూల్ లో కృష్ణాష్టమి వేడుకలు

మల్లాపూర్ ప్రభాతవార్త



మల్లాపూర్ మండల కేంద్రంలోని వికాస్ మోడల్ పాఠశాలలో గురువారం రోజున ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణ వేషాధారణతో పాటు ఉట్టి కొట్టడంతో కరస్పాండెంట్ అశోక్ మాట్లాడుతూ కృష్ణాష్టమి వేడుకల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లావణ్య, టీచర్స్ సానజ సుచిత్ర రోజా సుస్మిత తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి

మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వనమహోత్సవ కార్యక్రమంలో భాగంగా మెట్‌పల్లి పట్టణంలోని3,4, 14,22, 24వ వార్డుల్లో గురువారం మొక్కల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి వార్డు ప్రజలకు మొక్కలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ పెరుగుతున్న కాలుష్యాన్ని అరికట్టడంతో పాటు భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన గాలి, పచ్చని వాతావరణం అందించేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. నాటిన ప్రతి మొక్కను సంరక్షించే బాధ్యతను ప్రజలు తీసుకోవాలని కోరారు.పర్యావరణ పరిరక్షణలో ప్రజల భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని అన్నారు.కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఓంకార్ నవీన్, కమిషనర్ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు బత్తుల నరేష్, పందిరి రమేష్, గుడికందుల అజయ్, అంగడి పురుషోత్తం, మాసుల ప్రవీణ్, బంగారు కాళ కిషోర్, దొనికెల శిరీష, పూదరి జ్యోతి, కోఆప్షన్ సభ్యురాలు గజం లక్ష్మి, ఎన్విరాన్‌మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, వార్డు అధికారులు, సిబ్బంది, పట్టణ ప్రముఖులు, వార్డు ప్రజలు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

ఇంటి నిర్మాణ పనులు వేగంగా పూర్తి చేసుకోవాలి

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామని, సొంత ఇంటి కల సాకారం చేస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. మొదటి విడత కింద మంజూరు అయి నిర్ణీత సమయంలో ఇండ్ల





నిర్మించుకొని ఇందిరమ్మ ఇండ్ల మంజూరు ధ్రువ పత్రాల పంపిణీ కార్యక్రమాన్ని తెలంగాణ గృహ నిర్మాణ సంస్థ ఆధ్వర్యంలో సిరిసిల్ల మున్సిపల్ పరిధిలోని సాయి మణికంఠ ఫంక్షన్ హాల్ లో గురువారం నిర్వహించగా, ప్రభుత్వ విప్, వేముల వాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వవిప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేస్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణంతో పేదవాడి సొంత ఇంటి కల నెరవేరుతుందని స్పష్టం చేశారు. అలాగే ఆయా గ్రామాలు, మున్సిపాలిటీల పరిధిలో కూలీలకు ఉపాధి,వివిధ వృత్తుల వారికి పని, దుకాణ దారులకు వ్యాపార లావాదేవీలు కొనసాగుతున్నాయని వెల్లడించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు ముమ్మరంగా సాగుతున్నాయని పేర్కొన్నారు. రాష్ట్రంలో సంక్షేమ, అభివృద్ధి పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని తెలిపారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతన పెన్షన్లు ఇచ్చేందుకు దరఖాస్తులు స్వీకరిస్తున్నామని పేర్కొన్నారు. అన్ని వర్గాల అభ్యున్నతి లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు అమలు చేస్తుందని వివరించారు. జిల్లాలోని ధార్మిక, కార్మిక క్షేత్రాల అభివృద్ధికి పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ఇండ్లు వేగంగా పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. సొంత ఇల్లు ప్రతి ఒక్కరి కల....జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ సొంత ఇల్లు నిర్మాణం ప్రతి ఒక్కరి కల అని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు పత్రాలు పొందిన వారు ప్రభుత్వం నిర్ణయించిన విస్తీర్ణంలో ఇల్లుకు త్వరితగతిన ముగ్గు పోసుకోవాలని సూచించారు. ప్రతి మండల కేంద్రంలోని మోడల్ హౌస్ లను తప్పనిసరిగా సందర్శించాలని, ప్రభుత్వం ఇచ్చే రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయంతోనే ఇల్లు పూర్తి చేసుకోవాలని పిలుపు నిచ్చారు. రెండో విడత కింద ప్రతి నియోజకవర్గానికి 2,000 ఇండ్లు చొప్పున మంజూరు చేసిందని తెలిపారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మించుకునే వారికి నాలుగు దశల్లో మొత్తం రూ. ఐదు లక్షల ఆర్థిక సహాయం బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతుందని వెల్లడించారు. పంచాయతీ కార్యదర్శి,హౌసింగ్ అధికారులు లబ్ధిదారుల ఇంటికి వచ్చి ఇండ్ల నిర్మాణ దశల ఫోటోలు తీస్తారని తెలిపారు. ఇండ్ల నిర్మాణాలు పూర్తి చేసి.గృహ ప్రవేశాలు చేసి ఆనందంగా ఉండాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్య నారాయణ గౌడ్, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ చైర్మన్లు జిందం కళ, పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్లు తిరుపతి, ఎల్లయ్య, రాజు, స్వరూప, సబేరా బేగం, రాణి, రాములు నాయక్, విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, సిరిసిల్ల ఆర్డీఓ శ్రీధర్ బాబు, తహసీల్దార్ మహేష్, కౌన్సిలర్లు, సర్పంచులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

చెరువులు, రిజర్వాయర్ల సంరక్షణ, అభివృద్ధికి చర్యలు : జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:

జిల్లాలో గుర్తించిన చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధికి చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. చెరువులు (వెట్‌ల్యాండ్స్) సంరక్షణ, అభివృద్ధిపై అటవీ శాఖ, రెవెన్యూ, నీటి పారుదల, మత్స్య, వ్యవసాయ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ సంబంధిత అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అటవీ శాఖ అధికారి సత్యనారాయణ, అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ చెరువులు (వెట్‌ల్యాండ్స్) నీరు నిల్వ ఉండే భూములు ప్రకృతి సమతుల్యతకు కీలకమని, ఇవి భూగర్భ జలాల పెరుగుదలకు, పర్యావరణ పరిరక్షణకు ఎంతో దోహదపడతాయని తెలిపారు. జిల్లాలో మొత్తం 164 చెరువులు గుర్తించామని వెల్లడించారు. ఆయా చెరువుల హద్దులు, పూర్తి విస్తీర్ణం, ఎఫ్ టీ ఎల్ ను రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, అటవీ శాఖ, నీటి పారుదల ఇతర శాఖల సమన్వయంతో సర్వే, మ్యాపింగ్, ఆన్లైన్లో నమోదు ప్రక్రియ పూర్తి చేయాలని ఆదేశించారు. వాటి అభివృద్ధి కోసం అటవీ శాఖకు ప్రతిపాదనలు పంపించాలని ఆదేశించారు. ఆయా జల వనరుల అభివృద్ధి, మరమ్మత్తు పనులను అటవీ శాఖ ఆధ్వర్యంలో చేస్తారని పేర్కొన్నారు. దీంతో వలస, స్థానిక పక్షులు, జంతువులకు ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అలాగే పర్యాటక రంగం అభివృద్ధికి దోహదపడుతుందని



పేర్కొన్నారు. భవిష్యత్తు లో చెరువులు కబ్జా నుంచి రక్షించవచ్చని స్పష్టం చేశారు. మొక్కల, చేపల పెంపకం, పర్యాటక అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. రెవెన్యూ, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా సర్వే కొనసాగుతుందని తెలిపారు. అటవీ శాఖ, నీటి పారుదల శాఖ, ఇతర ప్రభుత్వ శాఖల అధికారులు తమ శాఖలకు చెందిన భూముల వివరాలు సర్వే అధికారులకు ఇవ్వాలని, సర్వేలో పాల్గొనాలని ఆదేశించారు. దీంతో ఆయా శాఖల భూముల వివరాలు పక్కాగా నమోదు అవుతాయని వెల్లడించారు. వ్యవసాయ శాఖ అధికారులు ప్రస్తుతం సర్వే కొనసాగుతున్న గ్రామాల్లో రైతులు పాల్గొనేలా సమాచారం అందిం చాలన్నారు. ఈ సమావేశంలో ఆర్డీఓలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి, డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా మత్స్య శాఖ అధికారి సౌజన్య, నీటి పారుదల శాఖ అధికారి ప్రశాంత్ కుమార్ ఆయా శాఖల అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్య పాలన పై నిరసన

రాజేశ్వరరావు నగర్ కాలనీలో బీఆర్ఎస్ ధర్నా

గంభీరావుపేట, ప్రభాతవార్త:

వెయ్యి రోజుల కాంగ్రెస్ ప్రభుత్వ వైపల్య పాలనపై బిఆర్ఎస్ నాయకులు గురువారము పలు గ్రామాల్లో నిరసన వ్యక్తం చేశారు. గంభీరావుపేట మండలం రాజేశ్వరరావు నగర్ కాలనీలో నాస్కామ్ చైర్మన్ కొండూరు రవీందర్‌రావు రైతులతో కలిసి ధర్నా నిర్వహించారు. వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనపై ప్లే కార్డులు ప్రదర్శించారు. రైతులకు విద్యుత్, సాగునీరు,ఎరువులు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని మండిపడ్డారు. ఈ సందర్భంగా రవీందర్ రావు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలు వంద రోజుల్లో నెరవేరుస్తామని చెప్పిన ప్రభుత్వం వెయ్యి రోజులు గడుస్తున్నా రైతుల సమస్యలు పరిష్కరించడంలో నిరక్ష్యం వహిస్తోందని విమర్శించారు. సాగుకు అవసరమైన నాణ్యమైన విద్యుత్, సాగునీరు, ఎరువులు సకాలంలో



అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేస్తుందన్నారు. ఎరువుల కోసం రైతులు రోజుల తరబడి నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. డిజిటల్ విధానాల పేరుతో మరింత గందరగోళం నెలకొందని అన్నారు. రైతు సంక్షేమంపై ప్రభుత్వం వివక్ష చూపుతోందని ఆరోపించారు. రైతులకు ఇచ్చిన హామీలైన సాగుకు నిరంతర విద్యుత్, అవసర మేరకు ఎరువులు లతోపాటు సాగునీటి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. సమస్యలు పరిష్కరించే వరకు బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగిస్తామని స్పష్టం చేశారు. పలు గ్రామాల్లో నిర్వహించిన ధర్నా నిరసన కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు రైతులు పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

నెహ్రూనగర్ పాఠశాలలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త:



మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (నెహ్రూనగర్)లో ముందస్తు శ్రీకృష్ణాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. విద్యార్థులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం చిన్నారులతో ఉట్టి కొట్టించి, అందరికీ సేమియా పాయసం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమం లో ప్రధానోపాధ్యాయులు వాసాల హరిప్రసాద్, ఉపాధ్యాయులు నందిని, లావణ్య, లక్ష్మీనరసింహస్వామి, ప్రసన్న, కరుణ, రూపతో పాటు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఘనంగా ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

గంభీరావుపేట, ప్రభాతవార్త:



ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు గురువారం గంభీరావుపేట మండలం గజసింగవరం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా జరిగాయి. పాఠశాలకు చెందిన చిన్నారుల శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణ తో ఉట్టి కొట్టించే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థుల కృష్ణుడు, గోపికల వేషధారణ పలువురిని ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మాలోతు రవి, ఉపాధ్యాయులు ఎర్ర అంజయ్య, ఎర్ర సత్యనారాయణ, శాంత, సురేష్, భార్గవి, రమ్య, నీలిమ లతోపాటు విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలు పంపిణీ

ముస్తాబాద్ ప్రభాత వార్త:



ముస్తాబాద్ మండల కేంద్రానికి సంభందించి ఆయా గ్రామాలకు చెందిన అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇండ్ల ప్రొసీడింగ్ కాపీలను లబ్ధిదారులకు జిల్లా ప్రధాన కార్యదర్శి ఏళ్ల బాల్ రెడ్డి ఆధ్వర్యములో గురువారం అందజేశారు. ఈ కార్యక్రమములో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గజ్జెల రాజు, ఉపాధ్యక్షులు యరాటీ కరుణాకర్, ఏదునూరి భాను, ఆరుట్ల మహేష్, రంజాన్ నరేష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

కుట్టు మిషన్లకిదరఖాస్తు చేసుకోవాలి

పెగడపల్లి, ప్రభాతవార్త: బీసీ మహిళలకు ఆటోమేటిక్ కుట్టు మిషన్లు అందించేందుకు ప్రభుత్వం 2026-27 సంవత్సరానికి పథకాన్ని అమలు చేస్తోందని ఎంపీడీవో ప్రేమ్ సాగర్ తెలిపారు. 18 నుంచి 55 ఏళ్లలోపు అర్హులైన మహిళలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇందిరమ్మ కుట్టు మిషన్ పథకానికి దరఖాస్తు చేసుకున్న వారు ఆన్‌లైన్ దరఖాస్తు పత్రంతో పాటు పాస్‌పోర్టు సైజు ఫొటో, ఆధార్, రేషన్ కార్డు, ఆదాయ, కుల ధ్రువీకరణ పత్రాల జిరాక్స్ ప్రతులను రెండేసి సెట్లు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని తెలిపారు. కుట్టు శిక్షణ ధ్రువీకరణ పత్రం ఉన్న అభ్యర్థులు దాని ప్రతిని జత చేస్తే ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.

క్రీడలకు నిధులేక్కడ.?

దాతలతో క్రీడా పోటీలు నెట్టుకొస్తున్న ఉపాధ్యాయులు

ఎస్ జి ఎఫ్ పోటీలకు నిధుల కొరత. క్రీడాకారులకు దక్కని ప్రోత్సాహం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

గ్రామీణ ప్రాంత క్రీడలకు ప్రోత్సాహం అందిస్తాం, క్రీడాకారుల ప్రతిభ గుర్తిస్తామంటూ పాలకుల హామీలు కాగితాలకే పరిమితమవుతున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో ఉండే క్రీడాకారులను వెలికి తీసేందుకు ప్రతియేట ప్రభుత్వం స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ పోటీలను నిర్వహిస్తుంది. క్రీడల నిర్వహణ బాధ్యత మాత్రం గాలికొదిలింది. గ్రామాల్లో విద్యార్థుల కోసం నిర్వహించే ఖో ఖో, వాలీబాల్, కబడ్డీ పోటీలు నిర్వహించేందుకు సరైన సౌకర్యాలు, మైదానాలు,క్రీడా వస్తువులు లేకపోవడంతో పోటీల్లో పాల్గొనే విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. వాటిని సమకూర్చేందుకు కావలసిన నిధుల మంజూరు ప్రభుత్వం చేయకపోవడంతో ఉపాధ్యాయులు దాతల సాయం పరుగులు పెడుతున్నారు.కొంతమంది ఉపాధ్యాయులే తమ సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులకు బహుమతులతో పాటు భోజన సౌకర్యం, క్రీడ సామాగ్రి సమకూరుస్తున్నారు. ఇలా ప్రతిసారి ఎస్ జిఎఫ్ పోటీల



నిర్వహణ భారంగా మారినప్పటికీ విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కలిగించేందుకు ఉపాధ్యాయులు ముందుకు వస్తున్నారు. పలుమార్లు క్రీడా పోటీల నిర్వహణకు నిధులు మంజూరు చేయాలని ప్రభుత్వానికి వినతులు, పాలకులకు మొరపెట్టుకున్న ఫలితం లేకుండా పోతుంది. ప్రభుత్వం స్పందించి క్రీడలకు సరిపడా నిధులు వెచ్చించి, క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలని కోరుతున్నారు.క్రీడల పట్ల చిన్న చూపు జిన్నా అనూష, సర్పంచ్ పల్లిమక్త గొప్పలు చెప్పుకునే ప్రభుత్వం క్రీడల పట్ల చిన్న చూపు చుస్తుంది. క్రీడాకారులకు సరైన ప్రోత్సాహం అందిస్తలేదు. ఎస్ జీ ఎఫ్ పోటీలకు నిధులు మంజూరు చేసి, క్రీడాకారులకు మరింత ప్రోత్సాహం అందించాలి.

క్రీడా విజేతలకు బహుమతుల ప్రధానం

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పిల్లి మండల స్థాయి ఎస్జీఎఫ్ గేమ్స్ లో భాగంగా అండర్ 14 ,అండర్ 17 బాలుర, బాలికల ఖోఖోపోటీలు విలాసాగర్ జడ్పిహెచ్ఎస్ హైస్కూల్లో నిర్వహించారు. ఈ పోటీలో అండర్17 బాలుర విభాగంలో తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల బోయిన్ పల్లి ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్ పాఠశాల లు అందుకున్నాయి. బాలురఅండర్ 14 విభాగం లో ప్రథమ బహుమతి తెలంగాణ గురుకుల సాంఘిక సంక్షేమ పాఠశాల బోయిన్ పల్లి,ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్ పాఠశాల లు అందుకున్నాయి. అండర్ 14 బాలికల విభాగంలో జెడ్పిహెచ్ఎస్ నర్సింగాపూర్ ప్రథమ బహుమతి, ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్లు అందుకున్నాయి. అండర్ 17 బాలికల విభాగంలో ప్రథమ బహుమతి జెడ్పిహెచ్ఎస్ కోరం పాఠశాలకు ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ విలాసాగర్ లు అందుకున్నాయి .తదనంతరం జరిగినటువంటి బహుమతుల ప్రదాన కార్యక్రమంలో మండ



ల విద్యాధికారి ఎన్ శ్రవణ్ కుమార్ జెడ్ పి హెచ్ ఎస్ విలాసాగర్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు బలగం శ్రీనివాస్,విలాసాగర్ గ్రామ సర్పంచ్ ఏనుగుల కనకయ్య వార్డు సభ్యులు దమ్మ వెంకటరమణ విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల లోని వివిధ పాఠశాలల్లో పని చేస్తున్నటువంటి పిడిలు పంతం ప్రభాకర్ , తోకల మధుకర్ రెడ్డి, నర్ర శ్రీనివాస్ రెడ్డి,నరేశ్, రాజు, ప్రణయ్, రమాదేవి,దివ్య లు పాల్గొన్నారు.

బోయిన్ పల్లి లో బిజెపి నిరసన

బోయిన్ పల్లి ప్రభాత వార్త

భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర శాఖ కార్యాలయం వద్ద తెలంగాణ యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో జరిగిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ, ఈ ఘటనకు పూర్తి బాధ్యత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ బోయినపల్లి మండల ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు సుంకపాక ప్రభు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేసి, సంత్ రవిదాస్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పరశురామ్ ఎడపల్లి మాట్లాడుతూ, బీజేపీ రాష్ట్ర కార్యాలయం వద్ద జరిగిన ఘటనను తీవ్రంగా ఖండించారు. రాష్ట్ర రాజధానిలో ఒక రాజకీయ పార్టీ కార్యాలయం వద్ద ఇలాంటి చర్యలు జరుగుతున్నా ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ప్రేక్షక పాత్ర వహించడం దురదృష్టకరమన్నారు.ఈ ఘటనకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నైతిక బాధ్యత వహించి ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. సంత్



రవిదాస్ గారి చిత్రపటాన్ని అవమానించడం, బీజేపీ కార్యాలయాన్ని లక్ష్యంగా చేసుకోవడం తెలంగాణ సమాజం సహించదని స్పష్టం చేశారు.రాజకీయ కక్ష సాధింపు చర్యలను వెంటనే నిలిపివేసి, ఘటనకు బాధ్యులైన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో మరింత ఉధృతమైన ప్రజా ఉద్యమాన్ని చేపడతామని హెచ్చరించారు...ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా మండల అధ్యక్షుడు సుంకపాక ప్రభు, జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మండల ప్రధాన కార్యదర్శి మెరుపుల గంగాధర్ గౌడ్, సినీయర్ నాయకులు గుడి రవీందర్ రెడ్డి , గంగాధర్ చారి, స్వామి కుమార్, శ్రీకాంత్, నిఖిల్, లింగమూర్తి, శ్రీనివాస్ రెడ్డి, కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ 1,000 రోజుల పాలనలో దగాపడ్డ తెలంగాణ

యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలి

కౌలు రైతులకు హామీ ఇచ్చిన ..15,000 ఆర్థిక సాయం వెంటనే ప్రకటించాలి

బీఆర్ఎస్ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్ పల్లి మండలం వెంకట్రావుపల్లి గ్రామంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కత్తెరపాక కొండయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1,000 రోజుల పాలనను నిరసిస్తూ నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కత్తెరపాక కొండయ్య మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న యూరియా యాప్‌ను వెంటనే తొలగించాలని, కౌలు రైతులకు హామీ ఇచ్చిన ..15,000 ఆర్థిక సాయాన్ని వెంటనే ప్రకటించాలని కోరారు.అలాగే రైతుల వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టబోమని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, రైతులకు 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్ అందించాలని, రైతు భరోసా పథకాన్ని సకాలంలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.సన్న వడ్లతో పాటు దొడ్డు వడ్లకు కూడా బోనస్ ఇవ్వాలని, పీఏసీఎస్‌లకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.యూరియా యాప్‌పై సరైన అవగాహన లేకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, సరైన సమయంలో యూరియా అందకపోతే పంటలకు నష్టం వాటిల్లే ప్రమాదం



ఉందని ఆయన అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్‌తో పాటు, పంట వేసే సమయంలోనే రైతుబంధు సాయం అందేదని, రైతులకు అందుబాటులో యూరియా లభించేదని గుర్తు చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతుల సమస్యలను పట్టించుకునే నాథుడే లేకుండా పోయారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బీఆర్ఎస్ పార్టీ చేస్తున్న ప్రధాన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే రైతుల పక్షాన పెద్ద ఎత్తున ధర్నాలు, నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఇన్సూరెన్స్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గం ఏకగ్రీవ ఎన్నిక

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:



కరీంనగర్ డివిజనల్ నాయకులు వామన్ రావు, బసవేశ్వర్ ల ఆధ్వర్యంలో హుజురాబాద్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నికలు జరిగాయి. ఈ సందర్భంగా యూనియన్ నూతన కమిటీని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.నూతన కార్యవర్గంలో అధ్యక్షులుగా ఆకుల చందర్, వైస్ ప్రెసిడెంట్‌గా మేకల ప్రేమ్ కుమార్, కార్యదర్శిగా వంకుడోతూ కరుణాకర్, సహాయ కార్యదర్శులుగా బి. రవి కుమార్, ఎం. వివేక్, కోశాధికారిగా రుద్రారపు కుమార్, జనరల్ కౌన్సిల్ మెంబర్‌గా బొంకూరి కుమార్ లు ఎన్నికయ్యారు. అలాగే ఈసీ మెంబర్లుగా ఋషితరెడ్డి, అనిలా, గోపికిషోర్, గోరెమియా, ఆశిశువర్ధన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నాయకులు తెలిపారు.

రైతు భీమా పథకం కొనసాగించాలి

రెడ్డి కార్పొరేషన్ కు నిధులు కేటాయించాలి

బోయిన్ పల్లి ప్రభాత వార్త



ఈనెల 8న హైదరాబాదులో జరిగే రెడ్ల నిరసన దీక్షను విజయవంతం చేయాలనీ రెడ్ల సంఘం జిల్లా అధ్యక్షులు గుండారం కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినపల్లి మండల కేంద్రంలోని ఆర్ఎంపి , పీఎంపి భవన్ లో సమావేశం ఏర్పాటు చేశారు .అనంతరం ఈనెల 8న హైదరాబాదులో జరిగే రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ను ఆవిష్కరించారు అనంతరం జిల్లా అధ్యక్షులు కృష్ణారెడ్డి మాట్లాడుతూరైతు కుటుంబాలను పెద్ద దిక్కును కోల్పోతే ఆ ఇంటి కి ఆర్థిక బరోసా ఇచ్చే రైతు భీమా పథకం కొనసాగించాలి, పేద రెడ్లకు ఉపాధి అవకాశాలు కల్పించాలని ఏర్పాటు చేస్తామన్న రెడ్డి కార్పొరేషన్ కు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 082026 నాడు రెడ్డి కార్పొరేషన్ కు వెయ్యి కోట్ల నిధి తో పాటు వెంటనే పాలకవర్గం ఏర్పాటు చేయాలని వేలాదిమందితో...ఇందిరాపార్క్ హైదరాబాద్ లో జరుగబోయే " రెడ్ల నిరసన దీక్ష " కు తెలంగాణ జిల్లాల నుండి పెద్ద ఎత్తున తరలిరావాలని ప్రతి రెడ్డి కుటుంబాన్ని కోరుతున్నాను అన్నారు.మాటిచ్చి మరచిపోయిన రాష్ట్ర ప్రభుత్వానికి మరోసారి గుర్తు చేయడానికే దీక్ష. రెడ్డి కార్పొరేషన్ తో పాటు రైతు భీమా పథకం కొనసాగించాలి. ఈ డబ్ల్యూ ఎస్ పదిశాతం రిజర్వేషన్ ను అన్ని ప్రభుత్వ విభాగాల్లో పూర్తి స్థాయిలో అమలు చేయాలని, మన... మన పిల్లల భవిష్యత్ కోసమే చేస్తున్న దీక్ష కు తెలంగాణ జిల్లాలోని ప్రతి గ్రామంలో ఉన్న ప్రతి రెడ్డి కుటుంబం నుండి ఒకరు రావాలని ఆయన పిలుపు ఇచ్చారు. ఈ కార్యక్రమంలోఉప అధ్యక్షులు డబ్బా తిరుపతి రెడ్డి. ఉప అధ్యక్షులు నారెడ్ల రాఘవ రెడ్డి. ఈ సి నెంబర్ కంది భాస్కర్ రెడ్డి,జిల్లా నాయకులు గుర్రాల రాజిరెడ్డి , సింగిల్ విండో ఫోరంల అధ్యక్షులు తీపి రెడ్డి కిషన్ రెడ్డి, మండల రెడ్డి సంఘం నాయకులు డబ్బు తిరుపతి రెడ్డి, నిమ్మ వినోద్ రెడ్డి, బోయినపల్లి మండల రెడ్డి సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మండల కేంద్రంతో పాటు లింగంపేట, ఎన్గల్,ఆశిరెడ్డి పల్లె తదితర గ్రామా ల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో గురువారం ముందస్తు శ్రీకృష్ణ



జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్గల్ ప్రాథమిక పాఠశాల లో ప్రధానోపాధ్యాయులు వంగ తిరుపతి చిన్నారి విద్యార్థులు గోపికలు,కృష్ణుని వేషాదరణతో గ్రామ పంచాయతీ వరకు శోభ యాత్ర నిర్వహించారు. అనంతరం శ్రీకృష్ణుని వేషాధారణలో ఉన్న చిన్నారులకే ఉట్టి కొట్టించారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ లు కొక్కుల నరేష్,ఆసినిపర్తి శోభారాణి సుధాకర్,ఉప సర్పంచ్ ఆకుల ఎల్లయ్య, మ్యకల జలంధర్, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శీలం సునీత రాణి ,ఉపాధ్యాయులు గుండి శ్రీలత,ఎన్ .నరేందర్ ,ఎ.కృష్ణచైతన్య, కవిత,పల్లవి,గీత, సంఘవి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

మైనర్ బాలికతో అసభ్యకర ప్రవర్తన..

నిందితుడికి ఐదేళ్ల కఠిన కారాగార శిక్ష రూ.50 వేల జరిమానా

జూలపల్లి,ప్రభాతవార్త:

మైనర్ బాలికతో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో నిందితుడికి పెద్దపల్లి పోక్సో కోర్టు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది.ఎలిగేడు మండలం రాములపల్లికి చెందిన తీట్ల నవదీప్ (22) ఈ కేసులో నిందితుడిగా ఉన్నాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.2025 ఏప్రిల్ 10న బాలిక తల్లిదండ్రులు కూలీ పనులకు వెళ్లగా, పాఠశాల నుంచి ఇంటికి వచ్చిన బాలిక ఆడుకునేందుకు నిందితుడి ఇంటికి వెళ్లింది.ఈ క్రమంలో నిందితుడు బాలికను బెడ్‌రూమ్‌లోకి తీసుకెళ్లి అసభ్యకరంగా ప్రవర్తించినట్లు పోలీసుల దర్యాప్తులో వెల్లడైంది.బాలిక అక్కడి నుంచి తప్పించుకుని ఇంటికి చేరుకుని తల్లికి జరిగిన విషయాన్ని చెప్పింది.దీంతో బాలిక తల్లి వెంటనే ఆమెను తీసుకుని జూలపల్లి పోలీస్ స్టేషన్‌లో అప్పటి ఎస్‌హెచ్ఓ సిహెచ్. సనత్‌కుమార్‌కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.నిందితుడిని అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించడంతో పాటు, దర్యాప్తు పూర్తిచేసి కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు.కేసును విచారించిన పెద్దపల్లి పోక్సో కోర్టు న్యాయమూర్తి కె. స్వప్నరాణి ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం నిందితుడిపై నేరం రుజువైనట్లు నిర్ధారించారు.దీంతో నవదీప్‌కు ఐదేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ.50 వేల జరిమానా విధించారు.శిక్ష పడటంలో కీలక పాత్రకేసులో పబ్లిక్ ప్రాసిక్యూటర్ డొంకెన రవీందర్ సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టి సమర్థవంతంగా వాదనలు వినిపించడం ద్వారా నేరం రుజువు చేయడంలో కీలక పాత్ర పోషించారు.పెద్దపల్లి డీసీపీ భూక్య రాంరెడ్డి,ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో అధికారులు,సిబ్బంది దర్యాప్తు,కోర్టు ప్రక్రియలో సహకరించారు.ఈ కేసులో సహకరించిన పొన్నమనేని రంజిత్ రావు,సుల్తానాబాద్ సీఐ,ఎస్ఐ ఎల్. మధుకర్ (ఎలిగేడు), కోర్టు కానిస్టేబుల్ పి.శ్రీనివాస్,హెచ్‌సీ204 సి.ఎం.ఎస్.పి. కోటేశ్వరరావు, హెచ్‌సీ2465లను రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అభినందించారు.

కాంగ్రెస్ పాలనలో రైతన్నల కు గోసలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త

క్తాంగ్రెస్ పాలనలో రైతులు అరిగోస పడుతున్నారని పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి అన్నారు గురువారం జరిగిన రైతు సదస్సు పోరుబాట కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆయన పాల్గొన్నారు రైతు సదస్సులో భాగంగా మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం మెయిన్ రోడ్డు వరకు ర్యాలీ నిర్వహించారు అనంతరం ఫంక్షన్ హాల్ లో హాల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ 1000 రోజుల కాంగ్రెస్ పాలనలో తెలంగాణాలోరైతులకు ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటి వరకు నెరవేర్చలేదని అన్నదాతలకు



కనీసం యూరియా అందించే స్థితిలో కూడా ప్రభుత్వం లేదని ఎరువుల కోసం రైతులు నానా అవస్థలు పడుతున్నారని షాప్ లేని యూరియా యాప్ లో ఎలా దొరుకుతుందనిప్రశ్నించారు..తెలంగాణలోని అర్హత ఉన్న ప్రతీ రైతుకు రుణమాఫీ చేయాలని రైతుల కుటుంబాలకు అండగా ఉండే రైతు భీమా పథకాన్ని ఎందుకు రద్దు చేసారని .అప్రకటిత విద్యుత్ కోతలతో రైతుల్ని ఇబ్బందులకు గురి చేస్తున్న ఈ ప్రభుత్వానికి రైతులు తగిన బుద్ధి చెబుతార నీ తెలిపారు ఈ అంశాలన్నింటినీ ప్రజల్లోకి తీసుకెళ్లాలని ఈ సందర్భంగా వారు కార్యకర్తలకు గుర్తుచేసారు ఈ కార్యక్రమంలో మండల మాజీ ఎంపీపీ నూనేటి సంపత్ యాదవ్ మాజీ జడ్పీటీసీ వంగళ తిరుపతి రెడ్డి మాజీ వైస్ ఎంపీపీ జూకంటి శిరీషఅనీల్ రైతు బంధు సమితి మాజీ అధ్యక్షులు నిదానపురం దేవయ్య మాజీ కో ఆప్షన్ సభ్యుడు లీదీ ఇబ్రాహీం సర్పంచ్లు భూస సదాశివరెడ్డి తీగల నాగరాజు మంతెన రాజయ్య ఉప సర్పంచ్లు మాజీ సర్పంచ్లు మాజీ ఎంపీటీసీలు వార్డు మెంబర్లు మండల పార్టీ యువ నాయకులు తదితరులు పాల్గొన్నారు

కాంగ్రెస్ పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా భూతగడ్డ సంపత్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

కాంగ్రెస్ పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా భూతగడ్డ సంపత్, మండల అధ్యక్షునిగా కట్కూరి సుధాకర్ రెడ్డిలు నియమితులయ్యారు. ఈ మేరకు కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ వారిని నియమిస్తూ నియామకపు పత్రాన్ని జారీ చేశారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కాంగ్రెస్ పెద్దపల్లి టౌన్ అధ్యక్షునిగా నియమితులైన భూతగడ్డ సంపత్, మండల అధ్యక్షునిగా నియమితులైన కట్కూరి సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ తమ నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబు, ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణా రావు, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్‌లకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పార్టీ బలోపేతానికి తమ సాయశక్తుల పని చేస్తామన్నారు.

నూతన కార్యాలయాన్ని ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్

పెద్దపల్లి, ప్రభాతవార్త:

పెద్దపల్లి పట్టణంలోని బస్టాండ్ వద్ద ఏర్పాటు చేసిన కాపి గోల్డ్ లోన్ కార్యాలయాన్ని మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా నిర్వహకులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యాలయ సిబ్బంది తదితరులున్నారు.

ఫామ్ పాండ్ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

పెద్దపల్లి రూరల్,ప్రభాతవార్త:

భూగర్భ జలాల వృద్ధి, రైతుల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం అందిస్తున్న ఫామ్ పాండ్ పథకాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని రాగినేడు సర్పంచ్ సోమకుమార్ కోరారు. పెద్దపల్లి మండలం పరిధిలోని రాగినేడు గ్రామ పంచాయతీలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద మంజూరైన ఫామ్ పాండ్ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా గ్రామంలోని వ్యవసాయ పొలంలో నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ ప్రత్యేక పూజలు నిర్వహించి, కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. అనంతరం స్వయంగా పార పట్టి మట్టిని తవ్వి కూలీలతో కలిసి కొద్దిసేపు శ్రమదానం చేసి వారిలో నూతనోత్సాహం నింపారు. ఈ సందర్భంగా సర్పంచ్ సోమకుమార్ మాట్లాడుతూ, వర్షపు నీరు ఎలాంటి వృథా కాకుండా నేరుగా పొలాల్లోనే నిల్వ చేయడం ద్వారా భూగర్భ జలాలు గణనీయంగా పెరుగుతాయని, ఇది సమీపంలోని బోరుబావుల్లో నీటి ఊటకు ఎంతగానో దోహదపడుతుందని వివరించారు. ఒకవేళ కరవు లేదా వర్షాభావ పరిస్థితులు తలెత్తితే ఈ కుంటల్లో నిల్వ ఉండే నీటి ద్వారా పంటలను అత్యవసర సమయాల్లో కాపాడుకోవచ్చని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సంతోష్ రెడ్డి, ఉప సర్పంచ్ సోనీ విజయ్, గ్రామ ఫీల్డ్ అసిస్టెంట్, పంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపాధి హామీ కూలీలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ వ్యవసాయ విధ్వంసంపై బీఆర్ఎస్ సదస్సు.

1000 రైతు వ్యతిరేక ప్రభుత్వాన్ని నిలదీసిన. మాజీ ఎమ్మెల్యే దాసరి

. ఓదెల,ప్రభాతవార్త:

బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశాల మేరకు ఓదెల మండల కేంద్రంలో మారుతి ఫంక్షన్ హాల్‌లో కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల లో జరిగిన వ్యవసాయ విధ్వంసం రైతు సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ హామీలన్నీ అబద్ధాలే ఇచ్చిన హామీల ప్ల కార్డులను పట్టుకుని రైతు వ్యతిరేక ప్రభుత్వానికి నిరసన తెలిపారు ముఖ్యఅతిథిగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్‌రెడ్డి మాట్లాడుతూ గత పదేళ్ల పాలనలో కేసీఆర్ రైతును రాజుగా నిలబెట్టారని ప్రస్తుత కాంగ్రెస్ పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా నాశనమవుతోందని ఆరోపించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలన్నీ అబద్ధాలుగా మిగిలిపోయాయని విమర్శించారు. రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఎక్కడ పోయిందని, యూరియా బస్తాల కోసం రైతులు రోడ్డెక్కాల్సిన పరిస్థితి ఎందుకు వచ్చిందని ప్రశ్నించారు. ఎకరానికి రూ.15 వేల రైతు భరోసా ఏమైందని,ఆగస్టు 14 నాటికి



చెల్లించాల్సిన రైతు బీమా ఎల్ఐసీ ప్రీమియాన్ని కూడా ప్రభుత్వం చెల్లించకుండా నిర్లక్ష్యం వహించిందని ఆరోపించారు. సన్న వడ్లకు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పి ప్రస్తుతం కేవలం ఏడు రకాలకే పరిమితం చేయడం సిగ్గుచేటన్నారు. బోనస్ విషయంలో ఇచ్చిన హామీలన్నీ బోగస్‌గా మారాయని విమర్శించారు. వర్షాభావ పరిస్థితులు నెలకొన్నప్పటికీ కేసీఆర్‌కు మంచి పేరు వస్తుందనే ఉద్దేశంతోనే కాళేశ్వరం మోటార్లను ఆన్ చేయడం లేదని ఆరోపించారు. చెరువులు, కుంటలను నింపకుండా పంటలను ఎండబెడుతున్నారని విమర్శించారు. కౌలు రైతులకు రూ.12 వేల ఆర్థిక సాయం, ఆడబిడ్డలకు స్కూటీలు, విద్యార్థులకు విద్యా భరోసా వంటి మేనిఫెస్టో హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. పెద్దపల్లి ఎమ్మెల్యే సొంత ఊరిలో మట్టి మాఫియాకు తెరలేపారని ఆరోపించారు. రైతులకు చుక్కలు చూపిస్తున్నారు తాజా మాజీ జెడ్పీటీసీ గంట రాములు యాదవ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో రైతులకు 24 గంటల విద్యుత్, సమయానికి ఎరువులు అందేవని అన్నారు. ప్రస్తుతం రైతులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పండించిన ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తీసుకొస్తే బస్తాకు 2.5 కిలోల కటింగ్ పెడుతూ రైతుల కడుపు కొడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు వెంటనే



కాళేశ్వరం ద్వారా నీటిని విడుదల చేసి పంట పొలాలను కాపాడాలని, ఎండిపోయిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస మ్యాడగోని శ్రీకాంత్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం యువత, రైతులను వంచించిందని ఆరోపించారు.కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై యువత, రైతుల తరఫున పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. గ్రామగ్రామాన తిరుగుతూ కాంగ్రెస్ చేస్తున్న మోసాలను, వ్యవసాయ విధ్వంసాన్ని ప్రజల్లోకి తీసుకెళ్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఐరెడ్డి వెంకట్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ రెడ్డి స్వరూప శ్రీనివాస్, పలు గ్రామాల సర్పంచులు మధ్యనవేణి రవి, జీల రాజు, గ్యారవేణి విజయ నాగరాజు, మాజీ సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి, టిఆర్ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు శ్రీకాంత్ గౌడ్ మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు ఆరెల్లి మొండయ్య, ఆళ్ల రాజిరెడ్డి, గోవిందుల ఎల్లస్వామి, పత్తి మాలతి సమ్మిరెడ్డి, ఓజ్జ కోమల శ్రీనివాస్, ఐరెడ్డి సరోజన కిషన్‌రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్లు బోడకుంట నరేష్, బుద్దే కుమార్, పోలోజ్ రమేష్, పాకాల సంపత్‌రెడ్డి, తీర్థాల కుమార్,రామ్ రెడ్డి, ఉప్పు సంపత్ కుమార్ వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

ఇల్లందుకుంటలో.. కాంగ్రెస్ విజయోత్సవ సంబరాలు

ఇల్లందుకుంట, ప్రభాతవార్త:



కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కేంద్రంలో పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్,డీసీసీ అధ్యక్షుడు మేడిపల్లి సత్యం, హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వొడితల ప్రణవ్ ల ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు పెద్ది కుమార్ ఆధ్వర్యంలో గురువారం ప్రజా పాలన విజయోత్సవ సంబరాల బైక్ ర్యాలీ 200 మంది కాంగ్రెస్ సైనికులతో నిర్వహించి, టపాకాయలు పేల్చి, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా రంజక పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు పెద్ది కుమార్, నాయకులు గూడెపు సారంగపాణి, ఎక్కటి సంజీవరెడ్డి, కనుమల్ల సంపత్, అన్నం ప్రవీణ్, వంగ రామకృష్ణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలుచేస్తూ, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి తెలంగాణ ప్రజల మద్దతు ఎల్లప్పుడు ఉండాలని కోరారు. కాంగ్రెస్‌పార్టీ అంటే కేవలం ఎన్నికల సమయంలో ప్రజల వద్దకు వచ్చే పార్టీ కాదు. ప్రజల కష్టాలను అర్థం చేసుకొని, వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి పనిచేసే పార్టీ అని అన్నారు.అభివృద్ధి అందరికీ – సంక్షేమం ప్రతి కుటుంబానికి" అనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందన్నారు.మహాలక్ష్మి పథకం ద్వారా మన రాష్ట్రంలోని మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా మహిళలకు ఎంతో ఉపయోగం కలిగిందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల మహిళలు విద్య, వైద్యం, ఉద్యోగం, ఇతర అవసరాల కోసం ప్రయాణించడానికి ఇదిఎంతో దోహదపడుతోందని,గృహజ్యోతి పథకం ద్వారా పేద, మధ్యతరగతి కుటుంబాలకు విద్యుత్ భారం తగ్గించేందుకు 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ అందించే గృహజ్యోతి పథకాన్ని ప్రభుత్వం అమలు చేస్తోందన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా రైతు రుణమాఫీ ద్వారా రైతులకు ఆర్థిక ఉపశమనం కల్పించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రైతు భరోసా, రైతు బీమా, పంటల కొనుగోలు వంటి అంశాల్లో రైతులకు అండగా నిలవడానికి ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. రైతు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. రైతు కుటుంబం సంతోషంగా ఉంటేనే గ్రామం అభివృద్ధి చెందుతుందని, ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు సొంతింటి కలను నిజం చేయాలనే లక్ష్యంతో ఇందిరమ్మ ఇళ్ల పథకం అమలు జరుగుతోందని, ఇది కేవలం ఒక ఇల్లు కాదు..పేద కుటుంబానికి భద్రత, ఆత్మగౌరవం, భవిష్యత్తుకు భరోసా అని వారు అన్నారు.మహిళలకు ఆర్థిక సాధికారత కోసం మహిళలను ఆర్థికంగా బలోపేతం చేయడానికి స్వయం సహాయక సంఘాలు, మహిళా సంఘాల ద్వారా వివిధ కార్యక్రమాలను ప్రభుత్వం ప్రోత్సహిస్తోందన్నారు. మహిళలు కేవలం కుటుంబాన్ని చూసుకునే వ్యక్తులు మాత్రమే కాదని,కుటుంబ ఆర్థిక అభివృద్ధికి, సమాజ అభివృద్ధికి నాయకత్వం వహించే శక్తి అని వారు పేర్కొన్నారు. తెలంగాణ యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించడం కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యాల్లో ఒకటని, ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ, ఉద్యోగ నియామక ప్రక్రియను ముందుకు తీసుకెళ్లడంతో పాటు యువతకు నైపుణ్యాభివృద్ధి, ఉపాధి అవకాశాలపై ప్రభుత్వం దృష్టి పెట్టిందన్నారు. యువత చేతిలో ఉద్యోగం ఉంటే కుటుంబంలో ధైర్యం ఉంటుందన్నారు. ఆరోగ్యం, విద్యకు ప్రాధాన్యత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడం, ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేయడం కూడా ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఉన్నాయన్నారు. ప్రతి పేద కుటుంబానికి నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం అందాలన్నదే మన ప్రభుత్వ లక్ష్యం. ఇటువంటి గొప్ప పథకాలతో, ప్రజా రంజక నిర్ణయాలతో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతుందని, అభివృద్ధి, సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఏలేటి నిర్మల రఘుపతి రెడ్డి, గుత్తికొండ రమ్య రవికుమార్, మస్కే రేణుక కుమార్, పి.ఎ.సి.ఎస్ చైర్మన్ కల్లెం సత్యనారాయణ రెడ్డి, మార్కెట్ డైరెక్టర్స్ ఉప్పల శ్రీనివాస్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెద్ది శివ కుమార్ లతో పాటు గ్రామ శాఖ అధ్యక్షులు, వార్డు మెంబర్స్ యూత్ కాంగ్రెస్, ఎన్.ఎస్.యు.ఐ. నాయకులు, మహిళా విభాగం నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

కమలాపూర్ లో కాంగ్రెస్ 1000 రోజుల ప్రగతి పాలన నివేదిక కార్యక్రమం

కమలాపూర్: ప్రభాత వార్త.



హుజురాబాద్ నియోజకవర్గ ఇన్చార్జి ఒడితెల ప్రణవ్ బాబు ఆదేశాల మేరకు గురువారం కమలాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం 1000 రోజుల ప్రగతి పాలన నివేదిక కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. మండల అధ్యక్షులు వాసాల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమం లో సుమారు వెయ్యిమంది కార్యకర్తలు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్, తెలంగాణ తల్లి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం మండల కేంద్రంలో భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం బస్టాండ్ కూడలిలో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, టీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రకటించిన మేనిఫెస్టో,కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పుడు ప్రకటించిన మేనిఫెస్టో ఏ మేరకు అమలయ్యాయో చర్చించేందుకు ఒకచోట కూర్చుని బహిరంగంగా పరిశీలించేందుకు ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ముందుకు రావాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీ రాణి రవీందర్, బాలసాని రమేష్ గౌడ్, మాట్ల రమేష్, మోటం కుమారస్వామి, పోడేటి బిక్షపతి, తడక శ్రీకాంత్, విష్ణుదాసు వంశీధర్ రావు, జనగాని శివకృష్ణ, ఆకినపల్లి బిక్షపతి, ఆడెపు విజయ, పుల్ల శోభన్, ముందెద్దుల నాగరాజు, పెరుమాండ్ల పరుశురాములు, గాలిబు నవీన్, గంధసిరి అనిల్, గంధసిరి బిక్షపతి, మాట్ల కళ్యాణ్, జన్ను బిక్షపతి, సర్పంచులు, వార్డు మెంబర్లు, మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, కాంగ్రెస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

మున్సిపల్ సర్వసభ్య సమావేశం

ఎజెండాలో 30 అంశాలకు ఆమోదం

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



హుజురాబాద్ మున్సిపల్ సర్వసభ్య సమావేశం గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో 30 అంశములను ప్రవేశపెట్టగా, మొత్తం అంశాలను సభ్యులు ఆమోదించారు. వినాయక నిమజ్జనము కొరకు సాధారణ నిధుల నుండి రూ. 9,75,000 లు, సద్దుల బతుకమ్మ, దసరా పండుగల నిర్వహణ కొరకు రూ. 27,50,000 లు కేటాయించారు. వర్షాకాలము దృష్ట్యా లీకేజీలు, రిపేర్లు, ఫ్లడ్ డ్యామేజీలను వెంటనే రిపేర్లు చేయుటకు అత్యవసర సిబ్బంది కొరకు ఎమర్జెన్సీ వాహనము ఏర్పాటుకు రూ. 5,00,000 లు, పురపాలక సంఘము నందు విధులు నిర్వహిస్తున్న పారిశుద్ధ్య 146 మంది కౌట్ సోర్సింగ్ సిబ్బందికి ఇన్సూరెన్స్ కొరకు రూ. 1,46,000 లు, డెడ్ బాడీ ఫ్రీజర్ల రిపేర్లు, నూతనముగా ఒక డెడ్ బాడీ ఫ్రీజర్ కొనుగోలు చేయుటకు రూ. 1,15,000 లు, వివిధ వార్డులలోని రహదారులలో ఏర్పడిన గుంతలలో మొరం పోయుటకు రూ. 1,00,000 లు, వివిధ వార్డులలో చెడిపోయిన కల్వర్టుల నిర్మాణములకు రూ. 2,00,000 లు, వివిధ వార్డులలో వీధి దీపములు లేని విద్యుత్ స్తంభములకు వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు 15వ ఆర్థిక సంఘ నిధుల నుండి రూ. 10,00,000 లు కేటాయించారు. ఈ సమావేశంలో వైస్ చైర్ పర్సన్ గూడూరి అంజలి, కమిషనర్ బి. కిషన్, వార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, మేనేజర్ ఆర్. భూపాల్ రెడ్డి, టౌన్ ప్లానింగ్ అధికారి జి. అభినవ్, సానిటరీ ఇన్స్పెక్టర్ డి. కిరణ్, టెక్నికల్ అధికారి నరేష్, జూనియర్ అకౌంట్స్ అధికారి ఎస్. ఆరతి, జూనియర్ అకౌంటెంట్ సి.హెచ్. గోపాల్ రెడ్డి, వ్యవస్థాపన క్లర్క్ టి. భవర్ సింగ్, రెవెన్యూ ఇన్స్పెక్టర్ ఎస్. శ్రీకాంత్, సిబ్బంది పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త



మార్కెట్ యార్డ్ కు మూడు రోజులు సెలవు

మార్కెట్ చైర్ పర్సన్ పుల్లూరి స్వప్న

జమ్మికుంట/ హుజురాబాద్, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్రంలో రెండవ అతిపెద్ద కాటన్ మార్కెట్ గా పేరుగాంచిన జమ్మికుంట మార్కెట్ యార్డ్‌కు మూడు రోజులు సెలవు ఉన్నందున రైతులు గమనించగలరని మార్కెట్ చైర్‌పర్సన్ పుల్లూరి స్వప్న గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 04 వ తేదీ శుక్రవారం కృష్ణాష్టమి సందర్భంగా, 5వ తేది శనివారం సెలవు, ఆదివారం 6వ తారీకు సాధారణసెలవు ఉన్నందున మూడు రోజులు సెలవు సందర్భంగా మార్కెట్ యార్డు మూసివేసి ఉంటుందని రైతులు గమనించి తిరిగి సోమవారం మార్కెట్‌యార్డ్ తిరిగి పునఃప్రారంభం అవుతుందని పేర్కొన్నారు రైతులు తమ సరుకులను మార్కెట్ యార్డ్‌కు తరలించకుండా సోమవారం తీసుకొనిరాగలరని మార్కెట్ చైర్‌పర్సన్ స్వప్న రైతులను కోరారు.

సర్ 2 ప్రక్రియను పరిశీలించి....బి ఎల్ ఏ లకు సూచనలు చేసిన.... సుడా చైర్మన్.

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలము కొండపాక గ్రామములో గురువారం సర్ 2 ప్రక్రియను పరిశీలించి,బూత్ స్థాయి సహాయకులకు హుజురాబాద్ నియోజకవర్గ ఇంచార్జి కరీంనగర్ సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆగ్రామములో 97,98 బూతులలో నోటీసులు వచ్చిన వారికి ఇండ్లకు బి ఎల్ ఓ,బి ఎల్ ఏ ల తో కలిసి వెళ్లి సంబంధిత అధికారులు సేకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎక్కువ శాతం నోటీసులు వచ్చిన వారిలో 2002 లో ఓటు వేసిన దానికి వాళ్ల వారసుల వయస్సు తేడా వచ్చిన వారున్నారని, తండ్రి పేరు,ఇంటి పేరులో తేడా ఉన్నవాళ్ళు 2002 ఓటరు లిస్ట్ మ్యాపింగ్ కు సంబంధించి సరైన సమాచారం ఇవ్వని వారున్నరనీ,అన్నింటికి దగ్గరుండి ఆధారాలు సేకరించి,తుది జాబితాలో వీరందరీ పేర్లు నమోదయ్యే విధంగా పని చేయాలని బాత్ స్థాయి సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మాజీ మండల అధ్యక్షుడు ఎం డి సాహెబ్ హుస్సేన్,నియోజక వర్గ ఈ ఆర్ ఓ కో ఆర్డినేటర్ మొలగూరి సదయ్య,గ్రామ సర్పంచ్ దాట్ల వీర స్వామి, ఈదునూరి పైడి, మ్యాదగోని శ్రీనివాస్,మహమ్మద్ సజ్జు,బి ఎల్ ఏ లు రామకృష్ణ,శ్రీనివాస్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఏక రూప దుస్తుల పంపిణీ

వీణ వంక,ప్రభాత వార్త:



వీణవంక మండలము చల్లూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నీ విద్యార్థులకు గురువారం ప్రభుత్వం రాగా,ఆ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సంపతాచార్య ఆహ్వానం మేరకు గ్రామ సర్పంచ్ రామిడి సంపత్ రెడ్డి,ఉప సర్పంచ్ పసిఒద్దీన్,అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ లు విద్యార్థులకు దుస్తులను అందజేశారు.

ప్రతి నీటి బొట్టును సద్వినియోగం చేసుకునేలా పటిష్ట చర్యలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



జిల్లాలోని జల వనరులను కాపాడుతూ వర్షపు నీటిని పూర్తిగా వినియోగంలోకి తెచ్చేలా పకడ్బంది చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష అధికారులను ఆదేశించారు. గురువారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో నీటిపారుదల శాఖ పనితీరుపై సంబంధిత అధికారులు, ఇంజినీర్లతో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మాట్లాడుతూ, జిల్లాలోని చెరువులు, కుంటలు, ఇతర నీటి వనరుల దగ్గర ఎలాంటి కబ్జాలకు అవకాశం ఇవ్వకూడదని స్పష్టం చేసి జల వనరుల రక్షణ కోసం అధికారులు ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. జిల్లాలోని చిన్నతరహా సాగునీటి చెరువుల కట్టల గట్టితనాన్ని పరిశీలించి, తూములు సరిగ్గా పనిచేస్తున్నాయో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించాలని ఆదేశించడంతో పాటు ఏయే ప్రాంతాల్లో మరమ్మతులు అవసరమో గుర్తించి, వాటికి తగిన నిధుల కోసం ప్రతిపాదనలు రూపొందించి పంపాలని కోరారు. కాలువల్లో పేరుకుపోయిన పూడిక మట్టి, పిచ్చిమొక్కలను తొలగించి నీటి ప్రవాహానికి ఎలాంటి అడ్డంకులు లేకుండా చూడాలని తెలిపి, కాలువ స్థలాల్లో అక్రమణలు ఉంటే వెంటనే గుర్తించి తొలగించాలని అధికారులను ఆదేశించారు. వర్షాలు కురిసే సమయంలో లభించే ప్రతి వర్షపు నీటి బొట్టును నిల్వ చేసి, వ్యవసాయ అవసరాలకు మళ్లించేలా చర్యలు తీసుకోవాలని సూచించి, జల వనరుల నిర్వహణ తీరు, కాలువల స్థితిగతులు, చెరువుల కట్టలు, తూముల పనితీరును అధికారులు ఎల్లప్పుడూ గమనిస్తుండాలని తెలిపారు. అధికారులు, ఇంజినీర్లు కేవలం ఆఫీసులకే పరిమితం కాకుండా క్షేత్రస్థాయిలో విస్తృతంగా తిరిగి పనుల తీరుతెన్నులను, నీటి వనరుల పరిస్థితిని స్వయంగా పరిశీలించి సమస్యలు ఎదురైతే వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో నీటిపారుదల శాఖ అధికారులు, ఇంజినీర్లు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణవేణి పాఠశాలల్లో కృష్ణలీలల సందడి

ఉట్టి కొట్టే కార్యక్రమం..

గోదావరిఖని, ప్రభాత వార్త:



.....కృష్ణవేణి పాఠశాల గోదావరిఖని, ఎన్టీపీసీ శాఖల్లో కృష్ణాష్టమి వేడుకలు గురువారం కన్నులపండువగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, రాధ, గోపికల వేషధారణలో మురిపించారు. పాఠశాల ప్రాంగణాలు బాలకృష్ణుడి లీలలతో సందడిగా మారాయి. విద్యార్థులు ప్రదర్శించిన కృష్ణుడి బాల్యలీలలు, గోపికలతో ఆటలు, గోవర్ధనగిరి ఘట్టం ఆకట్టుకున్నాయి. చిన్నారుల నృత్యాలు, భక్తిగీతాలు అలరించాయి. ఉట్టి కొట్టే కార్యక్రమంలో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. శ్రీకృష్ణుడి జీవితం, ఆయన బోధనలను తెలియజేస్తూ నిర్వహించిన కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేకతను తీసుకొచ్చాయి. వండుగల నిర్వహణ ద్వారా విద్యార్థులకు భారతీయ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని పరిచయం చేయడంతో పాటు, వాటి వెనుక ఉన్న విలువలను తెలియజేయాలనే ఉద్దేశంతో కార్యక్రమాలు నిర్వహించినట్లు పాఠశాల యాజమాన్యం తెలిపింది. శ్రీకృష్ణుడి జీవితంలోని ధర్మం, కర్తవ్యనిష్ఠ, సత్యం, ప్రేమ, ఐక్యత వంటి విలువలను విద్యార్థులు అలవర్చుకోవాలని సూచించింది. కార్యక్రమాల్లో పాఠశాల డైరెక్టర్ శ్రీనివాస్‌రెడ్డి, కరస్పాండెంట్ మంజుల శ్రీనివాస్‌రెడ్డి, అకడమిక్ ప్రిన్సిపాల్ రామకృష్ణ, ప్రిన్సిపాళ్లు రాజిరెడ్డి, సత్యనారాయణ, శైలజ, సిరాజ్‌బేగ్, ఉపాధ్యాయులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. చిన్నారుల వేషధారణలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాలల్లో కృష్ణాష్టమి వేడుకలు సందడిగా సాగాయి.

శిరీష హత్యాచార నిందితుడిని కఠినంగా శిక్షించాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

ఆదివాసి యువతి ఊకే శిరీషపై అత్యాచారం చేసి హత్య చేసిన షాన్ ఉల్లా ఖాన్ ను కఠినంగా శిక్షించాలని తెలంగాణ ప్రజాఫ్రంట్ జిల్లా అధ్యక్షులు గుమ్మడి కొమురయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పులిపాక రవీందర్ తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం చాటిగూడెం గ్రామానికి చెందిన ఆదివాసి యువతి ఊకే శిరీష 21 సంవత్సరాల వయసులో జీవనోపాధి కోసం హైదరాబాద్‌కు వెళ్లి తుక్కుగూడలోని ప్రైమ్ కేర్ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న క్రమంలో దారుణ అత్యాచారం, హత్యకు గురికావడతీవ్రంగా ఖండించారు. ఆగస్టు 28న ఆసుపత్రిలోకి ప్రవేశించిన నిందితుడు శిరీషపై అత్యాచారానికి పాల్పడి, ఆమెను హత్య చేసినట్లు పోలీసులు వెల్లడించిన నేపథ్యంలో, ఈ ఘటనపై సమగ్ర దర్యాప్తు జరిపి నిందితుడిని చట్ట ప్రకారం కఠినంగా శిక్షించాలని వారు డిమాండ్ చేశారు. జీవనోపాధి కోసం రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌కు ప్రతిరోజూ వేలాది మంది యువతీ యువకులు, ముఖ్యంగా గ్రామీణ మరియు పేద కుటుంబాలకు చెందిన వారు వలస వెళ్తున్నారన్నారు. అగ్నిమాపక రక్షణ, సీసీ కెమెరాలు, మహిళా సిబ్బందికి ప్రత్యేక భద్రతా ఏర్పాట్లు, రాత్రి విధుల్లో పనిచేసే సిబ్బందికి రక్షణ వంటి అంశాలపై ప్రభుత్వం కఠినమైన తనిఖీలు నిర్వహించాలని డిమాండ్ చేశారు. వైద్య అనుమతులు, సిబ్బంది భద్రత, రోగుల భద్రత వంటి అంశాల్లో నిబంధనలు ఉల్లంఘిస్తున్న సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. శిరీష కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 1 కోటి రూపాయల నష్టపరిహారం అందించాలని, ఆమె కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేటు ఆసుపత్రులు మరియు సంస్థల్లో పనిచేసే మహిళా ఉద్యోగుల భద్రతకు ప్రత్యేక మార్గదర్శకాలు రూపొందించి అమలు చేయాలని కోరారు.

నిబంధనలకు విరుద్ధంగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టిన అధికారులపై చర్యలు తీసుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త:

నిబంధనలకు విరుద్ధంగా తమ పట్టా భూమిలో డ్రైనేజీ నిర్మాణాలు చేపట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న మున్సిపల్ అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని బాధితులు నీలారపు సతీష్, నీలారపు మురళి కోరారు. పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామంలో తమకు ఉన్న భూమి విషయంలో జరిగిన అన్యాయంపై గురువారం వారు జిల్లా కలెక్టర్‌ను కలిసి ఫిర్యాదు చేశామని వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పెద్దపల్లి మున్సిపల్ పరిధిలోని చందపల్లి గ్రామంలో సర్వే నంబర్లు 1110/1, 1110/2 లలో తమ కుటుంబానికి చట్టబద్ధమైన పట్టా వ్యవసాయ భూమి ఉందని, మున్సిపల్ అధికారులు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండానే ఏకపక్షంగా డ్రైనేజీ పనులు మొదలుపెట్టారని, తమ అనుమతి లేకుండా పట్టా భూమిలో పనులు ఎలా చేస్తారని నిలదీసి, ఎలాంటి చట్టపరమైన విధివిధానాలు పాటించకుండా, నష్టపరిహారం కూడా ఇవ్వకుండా పనులు చేస్తున్నారన్నారు. ఈ డ్రైనేజీ పనుల కారణంగా తమ వ్యవసాయ పనులకు తీవ్ర అంతరాయం కలుగుతోందని వాపోయి, జరిగిన నష్టంపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులైన అధికారులపై తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. తమ పట్టా భూమి హక్కులకు రక్షణ కల్పించి, తమకు తగిన న్యాయం చేయాలని నీలారపు సతీష్, నీలారపు మురళి విజ్ఞప్తి చేశారు.

పెద్దపల్లి వార్త



పర్మిట్ రూమ్‌లో తినుబండారంలో ఇనుప తీగ..

ఎన్టీపీసీ ప్రభాతవార్త:



స్థానిక ఎన్టీపీసీ పరిధిలోని ఓ వైన్‌షాప్ పర్మిట్ రూమ్‌లో తినుబండారంలో ఇనుప తీగ రావడం కలకలం రేపింది. గురువారం ఓ వినియోగదారుడికి అందించిన తినుబండారంలో ఇనుప తీగ కనిపించినట్లు సమాచారం. దీన్ని నిర్వాహకుడి దృష్టికి తీసుకెళ్లగా, తనతో దురుసుగా ప్రవర్తించారని వినియోగదారుడు ఆవేదన వ్యక్తం చేశారు. ఆహార పదార్థాల్లో ఇలాంటి వస్తువులు రావడం వినియోగదారుల ఆరోగ్యానికి ప్రమాదకరమని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పర్మిట్ రూమ్‌లలో విక్రయించే తినుబండారాల నాణ్యత, పరిశుభ్రతపై అధికారులు తనిఖీలు నిర్వహించాలని కోరుతున్నారు. ఘటనపై సమగ్ర విచారణ చేపట్టి, బాధ్యులుగా తేలిన వారిపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. వినియోగదారుల ఆరోగ్యానికి భంగం కలగకుండా సంబంధిత అధికారులు తక్షణమే స్పందించాలని స్థానికులు కోరుతున్నారు.

జలసిరి పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలి

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:



పెద్దపల్లి మండలంలో జలసిరి పథకం పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల పరిషత్ అభివృద్ధి అధికారి శ్రీనివాస్ పేర్కొన్నారు. పెద్దపల్లి మండలంలో గురువారం ఎంపిడిఓ శ్రీనివాస్ అధ్యక్షతన జలసిరి పథకంపై ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ మండల పరిధిలోని వ్యక్తిగత ఫామ్ పాండ్స్, కమ్యూనిటీ ఫామ్ పాండ్స్, మ్యాజిక్ సోక్ పిట్స్, ఇంకుడు గుంతలు, కమ్యూనిటీ సోక్ పిట్స్, బోర్ వెల్ రీఛార్జ్ స్ట్రక్చర్స్, డ్రైనేజ్ పాయింట్స్ పనులను వేగంగా పూర్తి చేయాలని ఆదేశించారు. మంజూరైన ప్రతి పనిని తప్పనిసరిగా భూవన్ యాప్‌లో క్యాప్చర్ చేసి, ప్రోగ్రెస్ వచ్చేలా చూడాలని, ప్రతి పనిలో 60 శాతం లేబర్ ఉండేలా ప్లాన్ చేసుకోవాలని సూచించి, గ్రామ పంచాయతీల వారీగా పనుల పురోగతిపై రివ్యూ నిర్వహించారు. పనులలో నిర్లక్ష్యం వహించకుండా అనుకున్న లక్ష్యాలను సకాలంలో పూర్తి చేయాలని అధికారులు, సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశంలో ఫీల్డ్ అసిస్టెంట్లు, మేట్లు, టెక్నికల్ అసిస్టెంట్లు, జేఈలు, ఏపీవోలు తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి హామీ పనుల నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదు

పెద్దపల్లి రూరల్, ప్రభాతవార్త:

ఉపాధి హామీ పనుల పురోగతి, నాణ్యత విషయంలో ఎలాంటి లోపాలు ఉండకూడదని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కాలిందిని స్పష్టం చేశారు. పెద్దపల్లి మండలంలోని పెద్దబొంకూరు గ్రామంలో గురువారం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి కాలిందిని పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా ఆమె గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన వ్యక్తిగత ఫామ్ పాండ్ ను, నర్సరీని ప్రత్యక్షంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పనుల పురోగతి తీరును, నాణ్యతా ప్రమాణాలను నిశితంగా పరిశీలించి నిర్వహణ సరిగ్గా ఉండేలా సిబ్బందికి తగిన ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కలవల తిరుపతి, ఉప సర్పంచ్ మిట్టపల్లి వెంకటేష్, వార్డు మెంబర్లు, ఏపీవో ఎన్. రమేష్ బాబు, టెక్నికల్ అసిస్టెంట్లు రాజయ్య, జేఈ, దివ్య, ఫీల్డ్ అసిస్టెంట్ మల్లీశ్వరి తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వ పరిపాలన

- 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ.
- 9 లక్షల మందికి రేషన్ కార్డులు .
- ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు
- కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్న బిఆర్ఎస్ నాయకులు.
- ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

గంగాధర,ప్రభాతవార్త:



కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గంగాధరలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం.ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం పని చేస్తుందని ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం పేర్కొన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అభివృద్ధిని చూసి టిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని దుయ్య బట్టారు. కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా గురువారం గంగాధరలో నిర్వహించిన సంబరాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సత్యం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గంగాధర మండల కేంద్రం నుండి మధురానగర్ చౌరస్తా వరకు రెండు కిలోమీటర్లు ర్యాలీ నిర్వహించారు. మండల కేంద్రంలో బాబు జగ్జీవన్ రామ్, మధురానగర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహాలకు ఎమ్మెల్యే పూలమాల వేశారు.



ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్రంలో 1000 రోజుల సంక్షేమ పాలన పూర్తి చేసుకోవడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంలోని 25 లక్షల మంది రైతులకు రెండు లక్షల లోపు రుణమాఫీ, ప్రతి నియోజకవర్గానికి 6500 ఇందిరమ్మ ఇండ్లు, 9 లక్షల మందికి రేషన్ కార్డులు, 53 లక్షల కుటుంబాలకు ఉచిత విద్యుత్, 43 లక్షల మందికి చేయూత పెన్షన్లు ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనకు నిదర్శనం అన్నారు. రాష్ట్రంలో పదేళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న కేసీఆర్ ఎనిమిది లక్షల కోట్ల అప్పుచేసి తెలంగాణ రాష్ట్రాన్ని అప్పులకు కుప్పగా మార్చాలని దుయ్యబట్టారు. ప్రతిపక్ష నాయకుడిగా వెయ్యి రోజులు అసెంబీ్లకి రాకుండా ఫామ్ హౌస్ కేసీఆర్ పరిమితమయ్యాడని ఎద్దేవా చేశారు. ప్రతిపక్ష పాత్ర పోషించలేక టిఆర్ఎస్ పార్టీ చేతికిబడిందని, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధిని చూసి బిఆర్ఎస్ పార్టీ నాయకులు కళ్ళల్లో నిప్పులు పోసుకుంటున్నారని పేర్కొన్నారు. ఎవరెన్ని కుట్రలు చేసినా సంక్షేమం ఆగదని, వెయ్యి రోజులు కాదు, తెలంగాణ రాష్ట్రంలో పదివేల రోజులు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందని స్పష్టం చేశారు. 1000 రోజుల సంక్షేమ పాలన సంబరాలకు విచ్చేసిన కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,మార్కెట్ కమిటీ చైర్మన్ లు,సింగిల్ విండో చైర్మన్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళా కాంగ్రెస్,యువజన కాంగ్రెస్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు మహిళలు పాల్గొన్నారు.

గురు రవిదాస్ మహారాజ్ ఘటనకు నిరసనగా సీఎం దిష్టిబొమ్మ దహనం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి పట్టణంలో శ్రీ శ్రీ సంత్ శిరోమణి గురు రవిదాస్ మహారాజ్ చిత్రపటంపై నల్లరంగు చల్లిన ఘటనను తీవ్రంగా ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ దళిత మోర్చా జిల్లా అధ్యక్షులు బత్తుల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో గురువారం చొప్పదండి లో నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా బారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు సాయి మల్లేశం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. గురు రవిదాస్ మహారాజ్ పట్ల జరిగిన అవమానకర చర్యను ప్రభుత్వం తీవ్రంగా పరిగణించి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.గురు రవిదాస్ మహారాజ్ గారు సమాజంలో సమానత్వం, సామాజిక న్యాయం, మానవతా విలువల కోసం గొప్ప సందేశాన్ని అందించిన మహనీయులని, అలాంటి మహనీయుని చిత్రపటాన్ని అవమానించడం దళిత సమాజం మనోభావాలను దెబ్బ తీయడమేనని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు చిల్లా శ్రవణ్, 8 వ వార్డు కౌన్సిలర్ రాజన్నల రాజు, 13 వ వార్డు కౌన్సిలర్ జిట్టా మంగ కుమార్, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యం, జిల్లా కౌన్సిల్ మెంబర్ గుండేటి శివ షెంకర్, మండల ప్రధాన కార్యదర్శిలు కొమ్ము రమేష్, ఎడ్ల సురేష్, మండల ఉపాధ్యక్షులు సింగసాని కనకయ్య, మాజీ ఎంపి టిసి తోట కోటేష్, మండల కార్యదర్శి కాగితా సాయి, మాజీ పట్టణ అధ్యక్షులు బత్తిని ప్రశాంత్ దళిత మోర్చా మండల , పట్టణ అధ్యక్షులు రాజు , అశోక్, పట్టణ బీసీ మోర్చా అధ్యక్షులు అమరగొండ తిరుపతి, యువ మోర్చా అధ్యక్షులు గంగు సంపత్, మహిళా మోర్చా అధ్యక్షులు రమాదేవి, నాయకులు మంచికట్ల మల్లేష్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్,చంద్రశేఖరెడ్డి, గుర్రం సమరసింహ రెడ్డి, తాటిపెల్లి సతోష్, వడ్లూరి సుధాకర్,ముద్దం చందు, బొడిగె ఆదిత్య, సంకరి రాజు, జాగిరి రాజేందర్, మహేష్, కాదశి అఖిల్, దాడి సురేష్, నెల్లి అనిల్, శ్రీకాంత్ పాల్గొన్నారు నాయకులు, దళిత మోర్చా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పార్టీ శ్రేణులు పాల్గొని నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

హలో రెడ్డి ... చలో ఇందిరాపార్క్ పోస్టర్ ఆవిష్కరణ

రామడుగు, ప్రభాతవార్త :



హలో రెడ్డి.. చలో ఇందిరాపార్క్ రెడ్ల నిరసన దీక్ష పోస్టర్ను రామడుగు మండలం వెదిర గ్రామంలో రెడ్డి సంఘాల ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు వంచ సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రెడ్డి సంఘాల ఐక్యవేదిక, రెడ్డి జేఏసీ, రెడ్డి జాగృతి, రెడ్డి సంఘం తెలంగాణ లతోపాటుగా రెడ్డి సంఘాల ఆధ్వర్యంలో ...ఈనెల 8న ఇందిరా పార్క్ వద్ద నిర్వహించే రెడ్ల నిరసన దీక్ష కార్యక్రమానికి వేలాదిమంది రెడ్డి సంఘాల ప్రతినిధులు తరలిరావాలని ఆయన పిలుపు నిచ్చారు. రెడ్ల సమస్యల పైన ఈ నిరసన దీక్ష కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంఘాల ప్రతినిధులు చింతల శ్రీనివాసరెడ్డి, బి రెడ్డి ప్రేమ్ సాగర్ రెడ్డి ,దొడ్డ లచ్చిరెడ్డి ,దుద్యాల రాజిరెడ్డి, రాళ్ల బండి శ్రీనివాస్ రెడ్డి ,రాళ్ళబండి పురుషోత్తం రెడ్డి ,ఎలా జగన్ రెడ్డి ,పూర్మాని శ్రీనివాస్ రెడ్డి ,వంచ రాంగోపాల్ రెడ్డి,కోతి శ్రీనివాసరెడ్డి, దొడ్డ సంపత్ రెడ్డి ,వేములవాడ అమరేందర్ రెడ్డి లతోపాటుగా పలువురు రెడ్డి సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

ఆలరించిన చిన్నారుల వేషధారణలు

చొప్పదండి,ప్రభాతవార్త:



పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం జిల్లా కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా చిన్నారులు అలంకరించుకున్న వేషా ధారణలు ఎంతో అలరించాయి. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మేడి సాంబయ్య తో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చొప్పదండి వార్త



సన్న రకాల పంటకు బోనస్ రావాలంటే రైతులు 9 లోగా వడ్ల నమోదు చేసుకోవాలి

మల్యాల, ప్రభాతవార్త



ప్రస్తుత వానకాల సీజన్ కు గాను రైతులకు ప్రభుత్వం ప్రకటించిన వరి సాగుకు 7 సన్న రకాల విత్తనాల కొనుగోలుకు సంబంధించిన రైతు వివరా లను ఈనెల 9 లోగా ఆన్లైన్ లో నమోదు చేసుకోవాలని మండల వ్యవ సాయ అధికారి చంద్ర దీపక్ కోరారు, ఆయా రకాల విత్తనాలు కొనుగోలు చేసి సాగు చేసిన రైతులకు మాత్రమే ప్రభుత్వం అందజేసే బోనస్ వర్తిస్తుం దని, అందువల్ల రైతులు కొనుగోలు చేసిన డీలర్ వద్ద పట్టాదార్ పాస్ పుస్తకం,ఆధార్కార్డు,సెల్ఫోన్ నెంబర్ వంటి వివరాలను నమోదు చేసుకో వాలని, అంతేకాకుండా, రైతులు ఒకవేళ తమ సొంత విత్తనాలు లేదా తోటి రైతుల వద్ద ప్రభుత్వ వ్యవసాయ పరిశోధన స్థానాల్లో కొనుగోలు చేసిన ఎడల అట్టి వివరాలను కూడా తప్పనిసరిగా రైతులు స్వీయ ధ్రువీకరణ పత్రం ను సంబంధిత వ్యవసాయ విస్తీర్ణ అధికారికి తక్షణమే అందజే యాల న్నారు, లేకుంటే ప్రభుత్వం అందజేసే బోనస్ వర్తించదని స్పష్టం చేశారు, రైతులు తాము కొనుగోలు చేసిన విత్తనాలకు సంబంధించిన ఆన్లైన్ నమో దుకు ఈనెల 9 గడువు విధించినందున, ఆన్లైన్ నమోదు చేసుకుని ప్రభుత్వం అందజేసే బోనస్ ను సద్వినియోగం చేసుకోవాలని కోరుతూ గ్రామపంచాయతీలలో సర్పంచ్ల సమక్షంలో ఏఈవోలు రైతులకు అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు,ఈ మేరకు అన్ని గ్రామాలలో చాటింపు కూడా చేపట్టినట్లు తెలిపారు,

శ్రీరామోజు పద్మ నేత్రాలు సజీవం

చొప్పదండి,ప్రభాతవార్త:



చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామం కు చెందిన శ్రీరామోజు పద్మ (49) అనారోగ్యం కారణంగా మరణించగా అమరగోని సతీష్ లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి కొల్లూరి జితేందర్ నేత్రదానం పై అవగాహన కల్పించి, భర్త శ్రీరా మోజు శంకరాచార్యులు అనుమతితో శ్రీరామోజు పద్మ నేత్రాలను వాసన్ ఐ కేర్ ఆసుపత్రి టెక్నీషియన్ చందు ద్వారా సేకరించి హైదరా బాదు లోని వాసన్ ఐ కేర్ ఐ బ్యాంక్ కు తరలించారు. ఈ సందర్భంగా చొప్పదండి లయన్స్ క్లబ్ మార్కెటింగ్ చైర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్ మాట్లాడుతూ పద్మ నేత్రాలు ఇద్దరు అంధులకు చూపును ఇస్తాయని, భౌతికంగా మరణించినా పద్మ నేత్రాలు సజీవంగా ఉంటాయని అన్నారు. నేత్రదాత స్వర్గీయ శ్రీరామోజు పద్మ కు శ్రద్ధాంజలి ఘటించారు.ఈ కార్యక్రమంలో అమరగోని సతీష్, లయన్స్ క్లబ్ ఆఫ్ చొప్పదండి మార్కెటింగ్ చైర్మన్, జిల్లా జాయింట్ క్యాబినెట్ కోశాధికారి కొల్లూరి జితేందర్, వెంకటేశ్వర్లు,సాయికిరణ్,పూర్ణచందు , తిప్పర్తి శ్రీనివాస్, ముద్దసాని రత్నాకర్ , గాండ్ల సతీష్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి దిష్టిబొమ్మ దహనానికి యత్నం

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యాలయంపై కాంగ్రెస్ శ్రేణుల దాడికి నిరసన గా ఇల్లంతకుంట మండల కేంద్రం లో బిజెపి నాయకులు గురు వారం రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్రెడ్డి దిష్టి బొమ్మ దహనానికి ప్రయత్నిం చగా పోలీసులు పట్టుకొని వారిని పోలీస్ స్టేషన్ కు తరలించారు.ఈ కార్యక్రమం లో బిజెపి అధ్యక్షులు అనిల్ కుమార్ నాయకులు మామిడి హరీష్,బత్తిని స్వామి,కరిక నవీన్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నూతన సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయాన్ని ప్రారంభించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వేములవాడ టౌన్, ప్రభాతవార్త

వేములవాడ పట్టణంలోని మార్కెట్ యార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్,వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం రిబ్బన్ కటచేసి కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా,మెరుగ్గా అందేలా అవసరమైన మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలిపారు. వేములవాడ నియోజకవర్గంలో ప్రభుత్వ కార్యాలయాలకు అవసరమైన సౌకర్యాలను కల్పించేందుకు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు.గత కొన్ని సంవత్సరాలుగా అద్దె భవనంలో కొనసాగుతున్న సబ్‌రిజిస్ట్రార్ కార్యాలయం ప్రస్తుతం మార్కెట్ కార్యాలయ ఆవరణలోని భవనంలోకి మారడంతో అధికారులు, సిబ్బంది, ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.నూతన కార్యాలయం అందుబాటులోకి రావడంతో రిజిస్ట్రేషన్ సేవలు మరింత సౌకర్యవంతంగా అందనున్నాయని సబ్ రిజిస్ట్రార్



విజయభాస్కర్ తెలిపారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు కార్యాలయాన్ని అన్ని సౌకర్యాలతో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రిజిస్టార్ స్థిత ప్రజ్ఞ, మునిసిపల్ చైర్మన్ పుల్కం రాజు మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు తో పాటు కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, డాక్యుమెంట్ రైటర్స్ తదితరులు పాల్గొన్నారు .

అసెంబ్లీకి రాని కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలి

వేములవాడలో 500 మీటర్ల మేర భారీ ప్లెక్సీ ప్రదర్శనతో కాంగ్రెస్ నిరసన ర్యాలీ

ర్యాలీలో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్.

వేములవాడ ప్రభాతవార్త:



ప్రతిపక్ష నేత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ వేములవాడ నియోజకవర్గ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ ర్యాలీలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.సుమారు 500 మీటర్ల మేర భారీ ప్లెక్సీలను ప్రదర్శిస్తూ కాంగ్రెస్ శ్రేణులు పట్టణంలో ర్యాలీ నిర్వహించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరిస్తూ, ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్లెక్సీల రూపంలో ప్రదర్శించారు. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అసెంబ్లీకి రాని కేసీఆర్ ప్రతిపక్ష నేతగా పూర్తిగా విఫలమయ్యారని మాట్లాడారు. ప్రజా సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడని కేసీఆర్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోనే విఫలమైన ప్రతిపక్ష నేతగా కేసీఆర్ నిలిచిపోయారని విమర్శించారు.బీఆర్ఎస్‌ది ఫామ్‌హౌస్ పాలన కాంగ్రెస్‌ది ప్రజా పాలన అని ఆది శ్రీనివాస్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ముందుకు సాగుతోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందని పేర్కొన్నారు.రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి పెరుగుతున్న ప్రజాదరణను చూసి బీఆర్ఎస్ నాయకులు భయపడుతున్నారని ఆది శ్రీనివాస్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేకనే బీఆర్ఎస్ నాయకులు విమర్శలు చేస్తున్నారని ఆరోపించారు.గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారని, కల్వకుంట్ల కుటుంబం రాష్ట్ర ప్రజలకు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. ఆనాటి బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించేందుకే ఈ భారీ ప్లెక్సీ ప్రదర్శన చేపట్టామని తెలిపారు.బీఆర్ఎస్ పాలన విఫలమైందని ఆ పార్టీ నాయకురాలు కవిత సైతం చెబుతున్నారు. అలాంటప్పుడు కేసీఆర్ ప్రతిపక్ష నేతగా కొనసాగడంలో అర్థం ఏమిటని ఆది శ్రీనివాస్ ప్రశ్నించారు. రాష్ట్ర ప్రజలకు కల్వకుంట్ల కుటుంబం బాకీ ఉందని, గత పాలనపై ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంతో పాటు, గత బీఆర్ఎస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు తెలియజేస్తామని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. భారీగా నిర్వహించిన ఈ నిరసన ర్యాలీతో వేములవాడలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రాజు,మార్కెట్ కమిటీ చైర్మన్ రాజు, వైస్ చైర్మన్ రాకేష్, పట్టణ అధ్యక్షులు మధు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల కు బెంచీల వితరణ

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయిన్‌పల్లి మండలం లోని దేశాయిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఆ గ్రామానికి చెందిన రేకులపల్లి కార్తికేయ మల్లారెడ్డి నానమ్మ తాతయ్య జ్ఞాపకార్థం రూ.45000 విలువ గల 15 డ్యూయెల్ డెస్క్ బెంచీలను వితరణ చేశారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ నిమ్మ భాగ్యలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధి కొరకు ఏమి చేయడానికైనా సిద్ధం అని ఎప్పుడు ఏ సమస్య వచ్చినా తెలియజేస్తే వెంటనే పరిష్కారం చేస్తామని తెలియజేసారు.మండల విద్యాధికారి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ విద్యా దానం మహాదానం అని మౌలిక వసతులతో సతమాత మౌతున్న ప్రభుత్వ పాఠశాలకు డ్యూయెల్ డెస్కు లు అందించిన రేకులపల్లి ఫ్యామిలీ కి కృతజ్ఞతలు తెలిపారు. కాంప్లెక్స్ హెడ్ మాస్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల సంఖ్యా పెంచే బాధ్యత మీది పాఠశాల ను అభివృద్ధి చేసే బాధ్యత మాది అని చెప్పారు.తర్వాత రేకుల పల్లి కార్తికేయ ఫ్యామిలీ తరుపున హాజరైన రేకులపల్లి లక్ష్మారెడ్డి హాజరై పాఠశాలకు ఇవ్వే



కాకుండా ఒక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటుకు కృషి చేస్తామని తెలిపారు. పాఠశాల ప్రధాన ఉపాధ్యాయురాలు గిరిజా మాట్లాడుతూ డ్యూయెల్ డెస్క్ లు వితరణ చేసిన రేకుల పల్లి కార్తికేయ ఫ్యామిలీ కి పిల్లలు, తల్లిదండ్రులు మరియు పాఠశాల తరుపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమం లో ఉపసర్పంచ్ మనోహర్, ఉపాధ్యాయులు సత్యనారాయణ, తిరుపతి, వి.వో. ఏ లక్ష్మి,తల్లిదండ్రులు గ్రామ పెద్దలు , గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలకు డిజిటల్ కళ

వేములవాడ రూరల్ ప్రభాత వార్త:



వేములవాడ రూరల్ మండలంలోని నమిలిగుండుపల్లి స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో రీన్యూ సోలార్ ప్లాంట్ యాజమాన్యం తమ సామాజిక బాధ్యతగా అందించిన 75 ఇంచుల బిగ్‌వ్యూ స్మార్ట్ టీవీని పాఠశాలలో ఘనంగా ప్రారంభించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ సతీష్ రెడ్డి, మండల విద్యాశాఖాధికారి శ్రీ కిషన్ హాజరై, రిబ్బన్ కట్ చేసి ఈ స్మార్ట్ టీవీని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రభుత్వ పాఠశాలల్లో డిజిటల్ విద్యను ప్రోత్సహించడానికి రీన్యూ సోలార్ సంస్థ ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ ఆధునిక స్మార్ట్ టీవీ ద్వారా విద్యార్థులకు క్లిష్టమైన పాఠ్యాంశాలను కూడా దృశ్య శ్రవణ పద్ధతిలో సులభంగా అర్థమయ్యేలా బోధించవచ్చని తెలిపారు. విద్యార్థులు ఈ డిజిటల్ విద్యా విధానాన్ని సద్వినియోగం చేసుకుని చదువులో రాణించాలని ఆకాంక్షించారు.విద్యార్థులకు యూనిఫార్స్ పంపిణీ:ఈ ప్రారంభోత్సవ వేడుకల్లో భాగంగా పాఠశాల విద్యార్థులకు ఉచితంగా స్కూల్ యూనిఫార్స్ ను అతిథుల చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, రీన్యూ సోలార్ ప్లాంట్ ప్రతినిధులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు. పాఠశాల అభివృద్ధికి సహకరించిన దాతలకు ఉపాధ్యాయులు, గ్రామస్థులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

వేములవాడ వార్త

పీహెచ్‌సీని సందర్శించిన డీఎంహెచ్ఓ

వేములవాడ ప్రభాతవార్త:



మండలంలోని చీర్లవంచ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ ప్రోగ్రామ్ అధికారులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పీహెచ్‌సీలో అమలవుతున్న వివిధ జాతీయ ఆరోగ్య కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. మధుమేహం, రక్తపోటు, క్యాన్సర్ వంటి అసాంక్రమిక వ్యాధుల స్క్రీనింగ్, ముందస్తు గుర్తింపు, చికిత్స, ఫాలోఅప్ వివరాలను పరిశీలించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ఎన్‌సీడీ స్క్రీనింగ్ నిర్వహించాలని సిబ్బందికి సూచించారు. డెంగ్యూ, మలేరియా, వైరల్ ఫీవర్స్ వంటి కాలానుగుణ వ్యాధులపై అప్రమత్తంగా ఉండి, ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ, జాతీయ ఆరోగ్య కార్యక్రమాలను లక్ష్యాలమేరకు సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు.కార్యక్రమంలో డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ నాగేందర్ బాబు, ప్రోగ్రామ్ అధికారులు డాక్టర్ వేణుగోపాల్ రెడ్డి, డాక్టర్ రామకృష్ణ, డాక్టర్ సంపత్ కుమార్, వైద్యాధికారి డాక్టర్ శరణ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శ్రీ కృష్ణాష్టమి వేడుకలు

బోయిన్ పల్లి ప్రభాత వార్త



మండలంలోని పలు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలలో శ్రీ కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ పాఠశాలలలో విద్యార్థినీ విద్యార్థులు చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. విద్యార్థినీ విద్యార్థు లు శ్రీకృష్ణుని యొక్క వేషాదరణలో అలరించారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:



కొనరావుపేట మండలం కొలనూరు గ్రామంలోని మార్గదర్శి విద్యానికేతన్ పాఠశాలలు ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించినట్లు కరస్పాండెంట్ చిరంజీవి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కృష్ణుని, గోపికల వేషాధారణాలతో చిన్నారులు వేడుకలను ఘనంగా నిర్వహించారు అన్నారు.అనంతరం ఉట్టిని కొట్టి సంబరాలను ఘనంగా జరుపుకున్నారన్నారు.దీంతో పాఠశాలలో పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయబృందం,విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వృద్ధుడి బలవన్మరణం

కోనరావుపేటరూరల్, ప్రభాతవార్త:

ఒంటరితనం భరించలేక ఓ వృద్ధుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. గ్రామస్తుల కథనం ప్రకారం..కోనరావుపేట మండలం రామన్నపేట గ్రామానికి చెందిన నేతుల రాజయ్య (78) సుతారి కార్మికునిగా పనిచేస్తూ బతుకుతున్నాడు. రాజయ్య భార్య లచ్చవ్వ, కుమారుడు దశరథం గత కొన్నేళ్ల క్రితంమృతి చెందాడు. ముగ్గురు కూతుళ్లకు వివాహాన్ని జరిపించాడు. గత కొంతకాలంగా ఒంటరితనంతో బాధపడుతున్న రాజయ్య బుధవారం రాత్రి గ్రామశివారులో చెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యా ప్రయత్నం చేయగా సర్పంచ్ లక్ష్మి భర్త రాజశేఖరెడ్డి ఆపి తాడును తీసి ఇంటికి పంపించాడు. మళ్లీ గురువారం తెల్లవారుజామున గ్రామశివారులోని ఓచెట్టుకు ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కోనరావుపేట పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

ప్రతి ఒక్కరూ విధిగా ఇంకుడు గుంతలను నిర్మించుకోవాలి



రామగిరి ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు విధిగా ఇంకుడు గుంతల ను నిర్మించుకోవాలని జల శక్తి అభియాన్ సెంట్రల్ అసిస్టెంట్ డైరెక్టర్ చైతన్య అన్నారు. గురువారం రామగిరి మండలంలోని బేగంపేట, బుధవారం పేట, గ్రామంలో జరుగుతున్న ఇంకుడు గుంతల పనులను వారు క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు. గ్రామలలో ఇంకుడు గుంతల నిర్మాణాలు, నిర్వహణ తీరుపై బృందం సభ్యులు సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఇంకుడు గుంతలు నిర్మించుకొని భూగర్భ జలాల పెంపునకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బద్రి శైలజ రాణి, సర్పంచ్ లు కన్నూరి రవీందర్, మంథని చంటి, ఈసీ మోనిక, టి ఏ, అఖిల, డి బి టి, డి. కోటేశ్వర్ పంచాయతీ కార్యదర్శులు, రాకేష్, రత్నాకర్, సిబ్బంది పాల్గొన్నారు.

మంథని శివారులో గుడుంబా డంప్‌పై పోలీసుల దాడి

2 వేల లీటర్ల బెల్లం పానకం ధ్వంసం

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని పట్టణ శివారులోని నిర్మానుష్య ప్రాంతంలో పెద్ద మొత్తంలో అక్రమంగా తయారు చేసిన గుడుంబ, గుడుంబా తయారీకి ఉపయోగించే బెల్లం పానకం నిల్వలపై గురువారం మంథని పోలీసులు దాడులు చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని నిబంధనల ప్రకారం పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకుని అక్కడికక్కడే ధ్వంసం చేశారు. ఈ ఘటనపై పోలీసులు తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. అక్రమ గుడుంబా తయారీ, నిల్వ, రవాణా లేదా విక్రయానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ తెలిపారు. అక్రమంగా తయారు చేసే గుడుంబాను ఎట్టి పరిస్థితుల్లోనూ సేవించవద్దని పోలీసులు సూచించారు. మంథని సర్కిల్, పోలీస్ స్టేషన్ పరిధిలో గుడుంబా తయారీ, నిల్వ లేదా విక్రయానికి సంబంధించిన సమాచారం ఎవరికైనా తెలిసినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని సీఐ తెలిపారు.

విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో ముందుకు సాగాలి

ముత్తారం, ప్రభాతవార్త:



విద్యార్థులు గెలుపోటములను సమానంగా స్వీకరిస్తూ ఎప్పుడూ క్రీడానస్ఫూర్తితో ముందుకు సాగాలని దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ డాక్టర్ కేసరి సంతోష్ కుమార్ తెలిపారు. ముత్తారం మండలంలోని దర్యాపూర్ మోడల్ స్కూల్ వేదికగా మూడు రోజులు నిర్విరామంగా నిర్వహించిన ఎస్.జి.ఎఫ్. మండల స్థాయి పోటీలు గురువారం ఉత్సాహభరిత వాతావరణంలో కబడ్డీ ఆటతో ముగిసాయి. ఈ సందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు క్రీడాస్ఫూర్తితో పోటీల్లో ఉత్సాహంగా పాల్గొని తమ అద్భుతమైన ప్రతిభను ప్రదర్శించారు. ఈ సందర్భంగా దర్యాపూర్ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ సంతోష్ కుమార్ కేసరి మాట్లాడుతూ, క్రీడలు విద్యార్థుల్లో క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సమిష్టి భావన పెంపొందించడంలో ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు. అలాగే ఈ పోటీల్లో సెలక్షన్స్ అయిన క్రీడాకారులు త్వరలో మంథని లో జరిగే జోనల్ స్థాయిలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్.జి.ఎఫ్. గేమ్స్ సెక్రటరీ వెంకటేష్, వ్యాయామ ఉపాధ్యాయులు స్వప్న, రజిత, దుర్గ భవాని కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

ముందస్తు కృష్ణాష్టమి వేడుకలు



రామగిరి ప్రభాతవార్త

సెంటినరీ కాలనీలోని ప్రగతి పాఠశాలలో ముందస్తు శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు విద్యార్థులు సంప్రదాయబద్ధంగా ఉట్టి కొట్టే కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు మరింత శోభను తీసుకొచ్చారు. పాఠశాల కరస్పాండెంట్ అబ్బు కేశవరెడ్డి మాట్లాడుతూ, శ్రీకృష్ణుడి జన్మాష్టమి వేడుకలు కేవలం ఒక పండుగను జరుపుకోవడం మాత్రమే కాదు.. మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, విలువలను చిన్నారులకు పరిచయం చేసే గొప్ప అవకాశం. చదువుతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన కల్పించడమే ప్రగతి పాఠశాల లక్ష్య మన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జ్ కొప్పుల గోవర్ధన్ రావు, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన మండల స్థాయి క్రీడా పోటీలు.

ఓదెల,ప్రభాతవార్త:

గత మూడు రోజులుగా పొత్కపల్లి పాఠశాలలో జరిగుతున్న ఎస్ జిఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు గురువారం ముగిసినట్టు ఎంఈఓ వై. రమేష్ తెలిపారు క్రీడల్లో రాణించిన మండల విద్యార్థులు జోనల్ మరియు జిల్లా స్థాయి లో మండలం అగ్రస్థానం లో నిలబెట్టాలని దానికి కావాల్సిన ట్రేనింగ్ క్యాంప్ ల నిర్వహణ కు సంబంధించి సాధ్యాసాధ్యాలు 2,3 నిర్ణయం తీసుకొనిన్నట్లు తెలిపారు.ఈ టోర్నమెంట్ నిర్వాహనకు ఈ కార్యక్రమం లో ఎంఈఓ వై. రమేష్ , కంప్లెక్స్ హెచ్ఎం. వై. శ్రీనివాస్, మడక హెచ్ఎం అశోక్ రెడ్డి, వ్యాయమా ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆలోచనలకు రెక్కలు

ఓదెల,ప్రభాతవార్త:

పుస్తకాల్లోని జ్ఞానానికే పరిమితం కాకుండా ఆలోచించడం, ప్రయోగించడం, సృష్టించడం, ఆవిష్కరించడం వంటి నైపుణ్యాలను విద్యార్థుల్లో పెంపొందించే లక్ష్యంతో కేజీబీవీ ఓదెలలో "మైండ్‌సెట్ ఆఫ్ ఎ మేకర్" కార్యక్రమాన్ని ప్రారంభించారు విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీసి,వారు ఎదుర్కొనే సమస్యలకు స్వయంగా పరిష్కారాలను రూపొందించేలా ప్రోత్సహించడమే ప్రధాన ఉద్దేశం. విద్యార్థులకు డిజైన్ థింకింగ్, సమస్య పరిష్కారం, సృజనాత్మక ఆలోచన, ఐడియా జనరేషన్, ప్రోటోటైపింగ్, ప్రాక్టికల్ లెర్నింగ్ తదితర అంశాలపై శిక్షణ ఇవ్వనున్నారు.

క్రీడలే ఆరోగ్యానికి బాట.

సు ల్తానాబాద్, ప్రభాతవార్త:

విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, క్రీడలతో శారీరక దారుఢ్యంతోపాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని ఎంఈఓ ఆరేపల్లి రాజయ్య అన్నారు. ఇండియన్ పబ్లిక్ స్కూల్‌లో మూడు రోజులుగా నిర్వహించిన మండల స్థాయి ఎస్‌జీఎఫ్ క్రీడా పోటీలు గురువారం ముగిశాయి. రాజయ్య, జిల్లా ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్, పబ్లిక్ స్కూల్ చైర్మన్ మాటేటి సంజీవ్‌కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హాజరయ్యారు. ఎంఈఓ మాట్లాడుతూ.. విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికితీసేందుకు ఎస్‌జీఎఫ్ పోటీలు ఎంతో దోహదపడతాయన్నారు. ఎస్‌జీఎఫ్ కార్యదర్శి కనుకుంట్ల లక్ష్మణ్ మాట్లాడుతూ.. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. కార్యదర్శి తాండ్ర ప్రణయ్, ఆల్ఫోర్స్ ప్రిన్సిపల్ సత్యం, సీనియర్ ఖోఖో క్రీడాకారుడు భైరగోని రవీందర్, ఖేల్ ఇండియా కోచ్ గెల్లు మధుకర్, టగ్ ఆఫ్ వార్ జిల్లా కార్యదర్శి సంపత్, వ్యాయామ ఉపాధ్యాయులు దాసరి ప్రసాద్, వెంకటేష్, ఆసియా, శ్రీవాణి, సంధ్య, సత్యనారాయణ, శివ, సతీష్, జ్యోతి, రాజేష్, వెంకటలక్ష్మి, సునీత పాల్గొన్నారు.

5న జిల్లా స్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుల ప్రదానోత్సవం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని ఈ నెల 5వ తేదీన నిర్వహించనున్న వేడుకల్లో జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులను సన్మానించనున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి జి.శారద వెల్లడించారు. ఈ సెప్టెంబర్ 5న ఉదయం 10:30 గంటలకు సమీకృత కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరగనున్న జిల్లా స్థాయి కార్యక్రమంలో పాల్గొని, విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి ఆ ప్రకటనలో తెలిపారు.

మంథని వార్త



ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ

మంథని ప్రభాతవార్త:

మంథని పురపాలక సంఘం పరిధిలో ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ కొనసాగుతోందని ఇందులో భాగంగా మంథని మున్సిపాలిటీ పరిధిలోని 13 వార్డుల్లో ఉన్న 17 పోలింగ్ కేంద్రాల ఓటర్ల జాబితాలో సవరణలు అవసరమైన ఓటర్లకు బూత్ లెవెల్ అధికారులు నోటీసులు అందజేశారని మున్సిపల్ కమిషనర్ మనోహర్ తెలిపారు . ప్రత్యేక సమగ్ర సవరణ సమయంలో తయారు చేసిన ఓటర్ల జాబితాలో కొన్ని వివరాలు పొంతన లేకపోవడం లేదా తప్పుగా నమోదై ఉండే అవకాశం ఉన్నందున, తుది ఓటర్ల జాబితాలో తమ పేర్లను కొనసాగించేందుకు సంబంధిత ఓటర్లు అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. భారత ఎన్నికల సంఘం సూచించిన మేరకు ఆధార్ కార్డు, పాన్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ తదితర అవసరమైన ధ్రువీకరణ పత్రాలతో మున్సిపల్ కార్యాలయంలో వారికి నిర్దేశించిన తేదీలలో హాజరు కావాలని కోరారు. నిర్దేశించిన తేదీన హాజరు కాలేని వారు సెప్టెంబర్ 20వ తేదీ లోపు తమకు సంబంధించిన బూత్ లెవెల్ అధికారిని సంప్రదించి అవసరమైన ధ్రువీకరణ పత్రాలను సమర్పించాలన్నారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉండేలా సంబంధిత ఓటర్లు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అయన కోరారు.

బాలికల కళాశాలలో ఘనంగా ఫ్రెషర్స్ వేడుక

మంథని రూరల్ ప్రభాతవార్త :



మంథని పట్టణంలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో గురువారం ఫ్రెషర్స్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ బాలోజీ మాట్లాడుతూ ప్రభుత్వం కల్పించిన సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత ఫలితాలు సాధించాలని సూచించారు. ఇటీవలే విద్యార్థులకు ప్రభుత్వం అల్పాహారం కూడా అందించడం జరుగుతుందన్నారుతర్వాత మధ్యాహ్న భోజనం కూడా ఉంటుందని వెల్లడించారు. అనంతరం విద్యార్థులు చేపట్టిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ విశేషంగా అలరించాయి. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు జాన్సీ, తిరుపతి, రావుల తిరుమల్, శశాంక్, శ్రీదేవి, నగేష్, ఎల్ ఆర్ కే రెడ్డి, మోనిక, సబిత, అతిథి అధ్యాపకులు సురేష్, దీపారాణి, సిబ్బంది బియ్యబాని, రాజయ్య, అర్జయ్య, ప్రభాకర్ పాల్గొన్నారు.

వాటర్ ట్యాంకును పరిశీలించిన ఎంపీడీవో

మంథని రూరల్ ప్రభాతవార్త:



మంథని మండలం మల్లేపల్లి గ్రామంలోని వాటర్ ట్యాంక్ ను మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు సర్పంచ్ లక్కకుల నత్యనారాయణ ఆధ్వర్యంలో ఎంపీడీవో శ్రీజ రెడ్డి గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా వాటర్ ట్యాంకు పరిశుభ్రంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని ఎంపీడీవో సూచించారు ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఏ ఈ కీర్తన కార్యదర్శి రవి తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి అభివృద్ధిపై చర్చకు సిద్ధం : వెయ్యి రోజుల ప్రోగ్రెస్ ను కొప్పులకు పంపిస్తా

మంత్రి అడ్లూరి లక్ష్మ ణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త:



ధర్మపురి నియోజకవర్గ అభివృద్ధిపై ఎలాంటి చర్చకైనా సిద్ధమని రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ధర్మపురి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గురువారం పాత్రికేయుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడారు.వెయ్యి రోజుల కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల వివరాలతో కూడిన ప్రోగ్రెస్ రిపోర్టును మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు పంపిస్తానని, అందులో ఏవైనా తప్పులుంటే దేనికైనా సిద్ధమని సవాల్ విసిరారు.ఎల్లంపల్లి భూ నిర్వాసితులకు రూ.17 కోట్లు విడుదల చేయించడం, డిగ్రీ కళాశాల ఏర్పాటు, ధర్మారం ఐటీఐ, ధర్మపురి ఆలయ అభివృద్ధి, రూ.17 కోట్లతో సివరేజ్ ప్లాంట్ ఏర్పాటుకు నిధులు మంజూరు చేయించడం వంటి పనులు చేపట్టామని మంత్రి తెలిపారు. అక్కపల్లి లిఫ్ట్ పనులు పూర్తి చేసి రైతులకు సాగునీరు అందించడంతో పాటు పత్తిపాక రిజర్వాయర్ ద్వారా శాశ్వత సాగునీటి పరిష్కారానికి చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. నియోజకవర్గంలో వివిధ నిధుల ద్వారా రూ.141 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు వివరించారు.నేరెళ్లలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని, అమృత్ పథకం ద్వారా తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తున్నామని తెలిపారు.ధర్మపురి రెవెన్యూ డివిజన్, బస్ డిపో, సబ్ ట్రెజరీ కార్యాలయాల ఏర్పాటుకు కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.రాష్ట్రంలో వెయ్యి రోజుల ప్రజాపాలనలో జరిగిన అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై అసెంబ్లీలో చర్చకు సిద్ధమని మంత్రి స్పష్టం చేశారు. కేటీఆర్, హరీష్ రావు మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌ను అసెంబ్లీకి తీసుకురావాలని సవాల్ విసిరారు.ఉనికి కాపాడుకోవడానికే బీఆర్ఎస్ తప్పుడు ఆరోపణలు చేస్తోందని విమర్శించారు.గత బి ఆర్ ఎస్ ప్రభుత్వంలో ధర్మపురి పట్టణ ప్రజలు తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడ్డారని, మహిళలు రోడ్లపైకి వచ్చి ధర్నాలు నిర్వహించిన సంఘటనలు బి ఆర్ఎస్ నాయకులు మర్చిపోయారా అని ప్రశ్నించారు.తాను ఎమ్మెల్యేగా గెలుపొందిన నుండి పట్టణ ప్రజలు ఒక్కరోజు సైతం నీటి సమస్యతో ఇబ్బంది పడకుండా చర్యలు తీసుకున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనభట్ల దినేష్,కాంగ్రెస్ పార్టీ నాయకులు టీపిరిశెట్టి రాజేష్, చిలుముల లక్ష్మణ్ ,వేముల రాజేష్, కాసారపు బాలగౌడ్,సంగి ఆనంద్, గాజు సాగర్ తదితరులు పాల్గొన్నారు.

వెయ్యి రోజుల పాలనలో రైతులను విస్మరించిన ప్రభుత్వం

ప్రోగ్రెస్ రిపోర్ట్ అభివృద్ధిపై ప్రజలకు చూపించురైతు బీమా, రైతు బంధు అమలుపై మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ విమర్శలు

గొల్లపల్లి, ప్రభాతవార్త :





రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి వెయ్యి రోజులు పూర్తయినప్పటికీ రైతులకు ఇచ్చిన పలు హామీలు అమలు కాలేదని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆరోపించారు. ఈ మేరకు బీఆర్ఎస్ పార్టీ రాష్ట్రవ్యాప్తంగా చేపట్టిన రైతు నిరసన కార్యక్రమంలో భాగంగా గురువారం గొల్లపల్లి మండల కేంద్రంలో కార్యక్రమం నిర్వహించారు.భారీ సంఖ్యలో రైతులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్న ఈ కార్యక్రమంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి కొప్పుల ఈశ్వర్ పూలమాల వేశారు. అనంతరం ఎడ్లబండిపై ముస్కు శ్యాంసుందర్ గార్డెన్ వరకు చేరుకుని నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు.మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తనకు వెయ్యి రోజుల పాలనకు సంబంధించిన ప్రోగ్రెస్ రిపోర్టు పంపడం కంటే, ప్రజలు ప్రభుత్వ పాలనను ఎలా అంచనా వేస్తున్నారో ముందుగా పరిశీలించుకోవాలని కొప్పుల ఈశ్వర్ సూచించారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో రాష్ట్ర మొత్తం అప్పులు రూ.3.90 లక్షల కోట్లుగా ఉన్నాయని, అందులో ఉమ్మడి రాష్ట్రం నుంచి వచ్చిన అప్పులు కూడా ఉన్నాయని పేర్కొన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం మూడేళ్లు పూర్తి కాకముందే సుమారు రూ.3.50 లక్షల కోట్ల మేర అప్పులు చేసిందని ఆరోపించిన ఆయన, ఆ నిధులతో చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు.రైతు బీమా గడువు ముగిసిన ఇప్పటివరకు ప్రభుత్వం ప్రీమియం చెల్లించలేదన్నారు. రైతు బీమా కోసం ప్రభుత్వం ప్రతి ఏడాది ప్రీమియం చెల్లించి రైతు కుటుంబాలకు కేసీఆర్ భరోసా కల్పించారన్నారు.రోళ్లవాగు ప్రాజెక్టు పనులు సుమారు 95 శాతం పూర్తయినా మిగిలిన పనులతో పాటు గేట్లు బిగించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు.మండలం లోని లొత్తునూరు, దట్నూర్ గ్రామాల బ్రిడ్జి పనులకు నిధులు మంజూరైనా పనులు ప్రారంభం కాలేదని, గొల్లపల్లి మండల కేంద్రంలో ప్రధాన రహదారి విస్తరణకు నిధులు మంజూరైనప్పటికీ పురోగతి కనిపించడం లేదని పేర్కొన్నారు. ఇప్పటికైనా మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ స్థానిక అభివృద్ధి పనులపై దృష్టి సారించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ దావ వసంత, మాజీ ఉమ్మడి జిల్లా డీసీఎంఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్ రెడ్డి, జిల్లా మాజీ సర్పంచుల ఫోరం అధ్యక్షుడు నేరెళ్ల గంగారెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గోస్కుల జెలేందర్, మాజీ వైస్ ఎంపీపీ ఆవుల సత్యం, ఫ్యాక్స్ చైర్మన్లు సుంకిసాని రాజుమన్ రావు, గందే వెంకట మాధవరావు, మాజీ ఎంపీపీ నక్క శంకరయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ కాన్నెల్లి హనుమన్లు, కనుకుట్ల లింగారెడ్డి, మండల యూత్ అధ్యక్షుడు చెవుల రవీందర్, బీఆర్ఎస్వీ అధ్యక్షుడు ఆవారి చందు,మాజీ మండల అధ్యక్షులు బొల్లం రమేష్,మాజీ సర్పంచ్ కచ్చు కొమురయ్య,మాజీ ఉపసర్పంచ్ మారం రాజశేఖర్,సోషల్ మీడియా కన్వీనర్ కోమల్ల జలంధర్, ధర్మపురి మాజీ మార్కెట్ చైర్మన్ అయ్యోరి రాజేష్, పొలాస గంగాధర్,సామల వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

వరంగల్ జాతీయ మహాసభకు భారీగా తరలిరావాలి

రేణిగుంట సాగర్ మాదిగ

గొల్లపల్లి, ప్రభాతవార్త :



ఈనెల 9వ తేదీన వరంగల్‌లో నిర్వహించనున్న మాదిగ జాతీయ మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకుడు రేణిగుంట సాగర్ మాదిగ పిలుపునిచ్చారు.గురువారం ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ ఆధ్వర్యంలో ధర్మపురి నియోజకవర్గ పర్యవేక్షకుడు చెవులమద్ది రమేష్ మాదిగ అధ్యక్షతన మండల కేంద్రంలోని వెంకటేశ్వర కళ్యాణ మండపంలో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా సాగర్ మాదిగ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సమాజంలోని పేద కుటుంబాల అభ్యున్నతి కోసం అనేక పోరాటాలు చేశారని అన్నారు. సామాజిక న్యాయం సాధనతో పాటు పేద వర్గాలకు ప్రయోజనం చేకూరేలా ఉద్యమాలు కొనసాగించారని పేర్కొన్నారు. రాబోయే రోజుల్లో సామాజిక, ఆర్థిక అసమానతలపై మరో ఉద్యమానికి మాదిగలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.అనంతరం గొల్లపల్లి ఎమ్మార్పీఎస్ నూతన మండల కమిటీని ఏర్పాటు చేశారు. మండల అధ్యక్షుడిగా చెవులమద్ది రమేష్ మాదిగ, అధికార ప్రతినిధిగా మారంపల్లి అర్జున్, ఉపాధ్యక్షులుగా రేణిగుంట బాబయ్య, చిర్ర మల్లేష్, ప్రధాన కార్యదర్శులుగా గంగాధర మధుసూదన్, మానాల నరేష్ ఎన్నికయ్యారు.కార్యదర్శులుగా చెవులమద్ది సంతోష్, దేవేందర్, బి. వెంకటేష్, బాలే రవి, కోశాధికారిగా మారంపల్లి శ్రీనివాస్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ జిల్లా నాయకులు దుమల గంగారం, జిల్లా అధికార ప్రతినిధి బెజ్జంకి సతీష్, బోనగిరి కిషన్ మాదిగ, ఎమ్మార్పీఎస్ నాయకులు మారంపల్లి మల్లయ్య, రాజేష్, రాకేష్, బాలే తిరుపతి, మండలంలోని పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

బీమా చెక్కు అందజేత

గొల్లపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని దమ్మన్నపేట గ్రామానికి చెందిన సిల్వేరి సత్యనారాయణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఆయన తెలంగాణ గ్రామీణ బ్యాంకులో ఖాతాదారుడిగా ఉండి ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన (పీఎంజేజేబీవై)బీమా సదుపాయాన్ని పొందారు. ఆయన కుటుంబానికి మంజూరైన రూ.2 లక్షల బీమా చెక్కును గురువారం బ్యాంకు ఫీల్డ్ ఆఫీసర్ నరేష్ మృతుడి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా ఫీల్డ్ ఆఫీసర్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఖాతాదారుడు కేంద్ర ప్రభుత్వ బీమా పథకాలైన ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన(పీఎంజేజేబీవై),ప్రధానమంత్రి సురక్షా బీమా యోజన (పీఎంఎస్‌బీవై) వంటి పథకాలను వినియోగించుకోవాలని సూచించారు. బీమా సదుపాయం కలిగి ఉండటం వల్ల అనుకోని పరిస్థితుల్లో కుటుంబానికి ఆర్థిక చేయూత లభిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ముదాం గౌతమి జానారెడ్డి,జిల్లా లీడ్ బ్యాంకు ఎఫ్ఎల్‌సీ మధుసూదన్, సీఎఫ్ఎల్ కౌన్సిలర్లు వెంకటేష్, రమేష్, విజయ్, వీవో ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణ పరిరక్షణకై ప్రతి ఒక్కరూ కృషి చేయాలి

ధర్మపురి,ప్రభాతవార్త.



పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని డి ఆర్ డి ఓ రఘువరన్ సూచించారు.వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ధర్మపురి మండలంలోని రాయపట్నం గ్రామంలో అధికారులు స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొక్కలు నాటడంతో పాటు వాటి పరిరక్షణ కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ మదన్ మోహన్, ఎంపీడీవో రవీందర్, గ్రామానికి చెందిన ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

సీపీఎస్ ఉద్యోగుల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

ధర్మపురి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర కంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం ఉద్యోగుల సంఘం ధర్మపురి మండల నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకోగా, మండల అధ్యక్షుడిగా బండారి రాజు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. అలాగే ప్రధాన కార్యదర్శిగా సందారికారి రాజేశ్, కోశాధికారిగా ఎల్చుల రాజశేఖర్, గౌరవ అధ్యక్షుడిగా మారంపల్లి రాజేష్, మహిళా అధ్యక్షురాలిగా చెట్పల్లి రజిత ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా నూతన బాధ్యులు మాట్లాడుతూ సీపీఎస్ రద్దు కోసం చేపడుతున్న పోరాటంలో ధర్మపురి మండల ఉద్యోగుల భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేస్తామని, ఉద్యోగుల హక్కుల సాధనకు నిరంతరం కృషి చేస్తామని పేర్కొన్నారు.నూతన కార్యవర్గం ఎన్నికపై మండలంలోని వివిధ శాఖల ఉద్యోగులు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నికల పరిశీలకులుగా వీరబత్తిని శ్రీనివాస్, నరెడ్ల భూంరెడ్డి,సందుపట్ల రమేష్ లు వ్యవహరించారు.

ఇచ్చిన హామీలను
గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం

మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్
ఎడ్ల బండ్లతో బీఆర్ఎస్ శ్రేణుల భారీ నిరసన ప్రదర్శన

ముత్తారం, ప్రభాతవార్త: ఎన్నికల సమయంలో ఎన్నో మాయమాటలు చెప్పి పీఠం ఎక్కిన తర్వాత ఇచ్చిన మాటలను కాంగ్రెస్ ప్రభుత్వం గాలికొదిలేసిందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ధ్వజమెత్తారు. బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఇచ్చిన పిలుపు మేరకు ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ వెయ్యి రోజుల అసమర్థ పాలన వల్ల వ్యవసాయ రంగంకు ఏర్పడ్డ నష్టాలను ఎండగడుతూ గురువారం భారీ నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ రైతన్నలతో కలిసి ఎడ్ల బండ్లపై ర్యాలీ తీసి వ్యవసాయంపై ప్రభుత్వం చూపుతున్న నిర్లక్ష్యానికి వైఖరిని ఖండించారు. మంత్రి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్ ప్రత్యేకంగా మేనిఫెస్టో రూపొందించి ఎన్నో అంశాలు పొందుపరిచినా, ఒక్కటంటే ఒక్క పథకాన్ని కూడా అమలు చేయకుండా మంథని గడ్డపై ప్రజలను, రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ ప్రభుత్వం నిండా ముంచిందన్నారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లోనే అన్ని వాగ్దానాలు అమలు చేస్తామని, వెయ్యి రోజులు గడిచినా ఇచ్చిన మేనిఫెస్టోలోని అంశాలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యిందని ఎత్తిచూపారు. ప్రభుత్వ ప్రచార ఆర్భాటాల కోసం ఖర్చు పెట్టే ప్రజాధనాన్ని సంక్షేమానికి కేటాయిస్తే నాలుగు వేల పింఛను అందేదని, ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం మన ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం అందజేయవచ్చని గుర్తుచేశారు. ఆ పని చేయకుండా కేవలం దోపిడీనే వృత్తిగా మార్చుకుని, ఆ వసూలు చేసిన మొత్తాన్ని ఢిల్లీ పెద్దలకు కడుతూ రాహుల్ గాంధీకి సంచులు మోయడమే పనిగా పెట్టుకున్నారని ఆరోపించారు. రైతాంగాన్ని, సామాన్య ప్రజలను చైతన్యపరిస్తే ఆ ఢిల్లీకి వెళ్లే నిధులు ఇక్కడి ప్రజలకే దక్కుతాయని, అందుకోసమే బీ ఆర్ ఎస్ పార్టీ పోరాట బాట పట్టిందని అన్నారు. తాము నిలదీస్తున్నదంతా ఎన్నికల్లో వారు ఇచ్చిన హామీలు, డిక్లరేషన్ల గురించేనని, వీటన్నింటికీ మంత్రి శ్రీధర్‌బాబు సమాధానం చెప్పితీరాలని డిమాండ్ చేశారు. తొమ్మిదేళ్ల పాటు బీఆర్ఎస్ హయాంలో అన్నదాతలు సుభిక్షంగా ఉండటాన్ని చూసి ఓర్వలేకపోయిన వీరు, రైతు డిక్లరేషన్ అంటూ మాయమాటలు చెప్పి మోసగించారని మండిపడ్డారు. రాష్ట్రంలో కాంగ్రెస్ సర్కార్ ఏర్పాటయ్యాక మొదటి ఏడాదిలోనే రెండు లక్షల రుణమాఫీ, ఇందిరమ్మ భరోసా అమలు చేస్తామని చెప్పి నేటికి ఎంతమంది ఖాతాల్లో జమ చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలని కోరారు. భూములున్న రైతులతో పాటు కౌలు రైతులకు ఏడాదికి ఎకరానికి పదిహేను వేల రూపాయలు ఇస్తున్నారా అని ప్రశ్నించారు.



లెక్కలేనన్ని హామీలిచ్చి ఒక్కటి కూడా ఆచరణలో పెట్టకుండా కాలయాపన చేయడమే కాంగ్రెస్ నైజంగా మారిందని మండిపడ్డారు. ప్రజల పక్షాన నిలబడి నిలదీస్తే స్థానిక కాంగ్రెస్ నాయకులు ప్రజలకు ఒరిగిందేమి లేకపోయినా, మంథని ఎమ్మెల్యే చెప్పుల చుట్టూ తిరుగుతూ ఇక్కడ ఆయన సామంతులుగా మాట్లాడుతున్నారని విమర్శించారు. భూభారతి పేరుతో ఇరవై రెండవ సెక్షన్‌ను అడ్డుపెట్టుకుని పేదల భూములన్నింటిని సీలింగ్ జాబితాలో పెట్టి తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదేనా ఇందిరమ్మ పాలనలో రైతులకు ఒనగూడే సంక్షేమం అని ప్రశ్నించారు. మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌కు ఈ ప్రాంత ప్రజలతో ఓటు సంబంధం మాత్రమే ఉందే తప్ప ఎలాంటి ఆత్మీయ బంధం లేదని పునరుద్ఘాటించారు. తనను వేలు పట్టుకుని నడిపించిన నాయకుడిపైనే రౌడీషీట్ కేసులు బనాయించేలా చేశారని, కన్నెత్తి ఆదుకున్న వారిపైనే అక్రమ కేసులు పెట్టిన చరిత్ర దుద్దిళ్లదేనని దుయ్యబట్టారు. గతంలో కాళేశ్వరం ప్రాజెక్టు కట్టినప్పుడు రైతులకు ఎలాంటి అన్యాయం జరగకుండా రెట్టింపు నష్టపరిహారం ఇప్పిస్తే, నేడు అదే ముంపు బాధితులను ఆదుకుంటామని, కరకట్టలు నిర్మిస్తామని మేనిఫెస్టోలో రాసి ఏ ఒక్కటైనా అమలు చేశారా అని నిలదీశారు. అభివృద్ధి జరగాలంటే కేవలం రైతు సంక్షేమంతోనే సాధ్యమవుతుందని, అప్పట్లో బీ ఆర్ ఎస్ అధికారంలోకి రాగానే రైతుబంధు, ఇరవై నాలుగు గంటల కరెంటు, ఉచిత ఎరువులు అందించి వ్యవసాయాన్ని పండుగ చేసిన ఘనత కేసీఆర్ కే చెందుతుందని కొనియాడారు. రైతులంతా ఏకమై కాంగ్రెస్ పార్టీకి తగిన తీర్పునివ్వాలని, అప్పులు తెచ్చి సంపద సృష్టిస్తామన్న దుద్దిళ్ల మోసపూరిత వలయాన్ని ప్రజలు అర్థం చేసుకోవాలని సూచించారు. కాంగ్రెస్ పాలనపై అన్ని వర్గాల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందని, మళ్లీ కేసీఆర్ రాకతోనే అన్ని వర్గాలకు మేలు జరుగుతుందని ప్రజలు ఎదురుచూస్తున్నారని, రాబోయే కాలం కచ్చితంగా బీఆర్ఎస్ పార్టీదేనని స్పష్టం చేశారు. ప్రజా గొంతుకై నిలబడే ఏకైక వేదిక బీఆర్ఎస్ మాత్రమేనని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అనంతరం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

ప్రయోగాత్మక ఆవిష్కరణలకు కేంద్రబిందువు ఐడియా ల్యాబ్

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త: విద్యార్థుల సృజనాత్మక ఆలోచనలను ప్రయోగపూర్వకంగా ఆవిష్కరణలుగా మార్చేందుకు ఖిఐడియా ల్యాబ్‌ఖి ఎంతగానో దోహదపడుతుందని కిట్స్ కళాశాల చైర్మన్, మాజీ ఎంపి, కెప్టెన్ వి. లక్ష్మీకాంతరావు అన్నారు. హుజురాబాద్ మండలం సింగాపూర్‌లోని కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో ఏఐసీటీఈ సౌజన్యంతో ఏర్పాటు చేసిన ఐడియా ల్యాబ్ ప్రారంభోత్సవం గురువారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ అధ్యక్షతన ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తరగతి గదిలో నేర్చుకున్న శాస్త్రీయ, సాంకేతిక విషయాలను ఆచరణలో పెట్టి, సమాజానికి అవసరమైన వస్తువులను తయారుచేసేందుకు ఈ ల్యాబ్ ఉపయోగపడుతుందన్నారు. ఖిలెర్నింగ్ బై డూయింగ్‌ఖి అనే విధానంతో విద్యార్థులను పారిశ్రామికవేత్తలుగా, స్టార్టప్ స్థాపకులుగా తీర్చిదిద్దే శక్తి ఈ ల్యాబ్‌కు ఉందన్నారు. భవిష్యత్తులో పరిశోధనల కోసం విద్యార్థులు హైదరాబాద్, బెంగళూరు, ఢిల్లీ లాంటి ప్రాంతాలకు వెళ్లకుండా.. కళాశాలలోనే 3డి ప్రింటర్, లేజర్ కటింగ్, ఇంటిగ్రేటెడ్ సర్క్యూట్స్ లాంటి అత్యాధునిక యంత్రాలు, సాఫ్ట్‌వేర్లతో ఉచితంగా ప్రయోగాలు చేసుకోవచ్చని ప్రిన్సిపాల్ డాక్టర్ శంకర్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం, కళాశాల యాజమాన్యం సంయుక్త నిధులతో దీనిని



ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. అనంతరం ఐడియా ల్యాబ్ సమన్వయకర్త, సిఎస్ఈ అధ్యాపకుడు ఎన్. రఘు పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా ల్యాబ్ ముఖ్య ఉద్దేశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ, మాజీ ఎమ్మెల్యే వి. సతీష్ కుమార్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ వి. ఇంద్రనీల్, మెకానికల్ విభాగాధిపతి డా. ఎస్. రాజేంద్రప్రసాద్, సీఎస్ఈ హెచ్ఓడీ డా. మేజర్ కె. రవీంద్రబాబు, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హుజూరాబాద్‌లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్..

బీఆర్ఎస్‌లోకి కీలక నేతలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త: హుజూరాబాద్ నియోజకవర్గంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు వరుస షాక్‌లు తగులుతున్నాయి. బీఆర్ఎస్ పార్టీపై ప్రజల్లో, నాయకుల్లో నమ్మకం పెరుగుతుండటంతో వివిధ పార్టీలకు చెందిన నాయకులు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారు. గురువారం ఇల్లంతకుంట మండలంలో కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గొట్టే రాజశేఖర్, సిరిసేడు గ్రామానికి చెందిన ఎస్సీ సెల్ నాయకులు రేనుకుంట్ల జానీ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి వారికి బీఆర్ఎస్ పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంపై ప్రజలకు పూర్తి విశ్వాసం ఉందని అన్నారు. తెలంగాణ అభివృద్ధి, సంక్షేమం కోసం కేసీఆర్ ప్రభుత్వం చేసిన కృషిని ప్రజలు గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. హుజూరాబాద్ నియోజకవర్గంలో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, రాబోయే రోజుల్లో మరిన్ని చేరికలు ఉంటాయని పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన గొట్టే రాజశేఖర్, రేనుకుంట్ల జానీ మాట్లాడుతూ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధి కోసం పనిచేస్తామని తెలిపారు. పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మాజీ ఎంపీపీ సరిగొమ్ముల పావని వెంకటేష్, సిరిసేడు సర్పంచ్ కుమార్, దామోదర్, మాజీ ఎంపీటీసీ చిన్న రాయుడులతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.





రాజీతోనే మనశ్శాంతి..

సమయం, డబ్బు ఆదాతో పాటు వ్యాజ్యాల నుంచి విముక్తి
జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి.నీరజ
బార్ అసోసియేషన్లతో సమన్వయ సమావేశం

సిరిసిల్ల అర్బన్ ప్రభాత వార్త: కోర్టు వివాదాల్లో ఇరువర్గాలు సామరస్యంగా రాజీ కుదుర్చుకోవడం వల్ల అమూల్యమైన సమయం, ధనం ఆదా కావడంతో పాటు ఏళ్ల తరబడి సాగే వ్యాజ్యాల నుంచి విముక్తి లభిస్తుందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ (డీఎల్ఎస్ఏ) అధ్యక్షురాలు పి.నీరజ స్పష్టం చేశారు. గురువారం స్థానిక జిల్లా కోర్టు ప్రాంగణంలో సిరిసిల్ల, వేములవాడ బార్ అసోసియేషన్ల ప్రతినిధులు, న్యాయవాదులతో ఆమె సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి మాట్లాడుతూ.. వివాదాలను పరస్పర అవగాహనతో పరిష్కరించుకునేలా కక్షిదారులకు న్యాయవాదులు దిశానిర్దేశం చేయాలని సూచించారు. ముఖ్యంగా చెక్ బౌన్స్ (ఎన్ఐ యాక్ట్) సంబంధిత కేసులపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందన్నారు. త్వరలో జరగనున్న లోక్‌అదాలత్‌లో పెద్ద సంఖ్యలో కేసులు పరిష్కారమయ్యేలా న్యాయవాదులు పూర్తి సహకారం అందించాలని కోరారు. దీనిపై బార్ అసోసియేషన్ ప్రతినిధులు స్పందిస్తూ.. లోక్‌అదాలత్ విజయవంతానికి, కేసుల సత్వర పరిష్కారా నికి తమవంతుగా తోడ్పాటు నందిస్తామని తెలిపారు. సమావేశంలో పోక్సో కోర్టు న్యాయ మూర్తి రాధిక జైస్వాల్, సిరిసిల్ల సీనియర్ సివిల్ జడ్జి/డీఎల్ఎస్ఏ ఇన్‌ఛార్జి కార్యదర్శి పి.లక్ష్మణాచారి, సిరిసిల్ల బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఆవునూరి రమాకాంతరావు, ప్రధాన కార్యదర్శి చి.వెంకయ్య సహా పలువురు సీనియర్, జూనియర్ న్యాయవాదులు పాల్గొన్నారు.

గణేష్ ఉత్సవాలు-2026
ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించాలి

కరీంనగర్ టౌన్ ఏ సి పి వెంకటస్వామి

కరీంనగర్ క్రైమ్, ప్రభాతవార్త : రాబోయే గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలు, క్రమశిక్షణ, ప్రశాంత వాతావరణంలో నిర్వహించుకోవాలని కరీంనగర్ టౌన్ ఏసిపి వెంకటస్వామి సూచించారు విగ్రహాల ప్రతిష్ఠాపన నుండి నిమజ్జనం వరకు నిర్వాహకులు భద్రతా నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పేర్కొన్నారు

ప్రధాన మార్గదర్శకాలు:

మండపాల ఏర్పాటుకు ముందే సంబంధిత శాఖల ఎన్‌ఓసి పొంది, కమిటీ సభ్యుల వివరాలను పోలీసులకు సమర్పించాలి.

స్వచ్ఛంద విరాళాలు: ఉత్సవాల పేరుతో బలవంతపు వసూళ్లు, ఒత్తిళ్లకు పాల్పడకూడదు.

ట్రాఫిక్ భద్రత: రహదారులు, అంబులెన్స్ మార్గాలకు అంతరాయం కలగకుండా మండపాలు నిర్మించాలి. పరిసరాల్లో సీసీ కెమెరాలు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు ఏర్పాటు చేయాలి.

సౌండ్ సిస్టమ్స్: డీజేలపై నిషేధం ఉంది; లౌడ్‌స్పీకర్లను అనుమతించిన శబ్ద పరిమితి లోపే, నిర్ణీత సమయాల్లో వినియోగించాలి.

శాంతిభద్రతలు: ఇతర వర్గాల మనోభావాలు దెబ్బతినే నినాదాలు, ప్లెక్సీలు వాడరాదు. మద్యం, జూదం, చట్టవిరుద్ధ కార్యకలాపాలకు తావులేదు.

ఊరేగింపు నిమజ్జనం: పోలీసుల మార్గదర్శకాల ప్రకారమే నిర్ణీత మార్గాల్లో ఊరేగింపు సాగాలి. డ్రైవర్లు మద్యం సేవించకూడదు, వాహనాలపై స్టంట్లు నిషేధం. నిమజ్జనం తర్వాత మండప ప్రాంతాన్ని వెంటనే శుభ్రం చేయాలి. ప్రజల భద్రతే ధ్యేయంగా నిర్వాహకులు పోలీస్, మున్సిపల్, విద్యుత్ శాఖలతో సమన్వయం చేసుకుంటూ ఉత్సవాలను విజయవంతం చేయాలని ఏసిపి కోరారు. ఈ కార్యక్రమంలో సిఐలు తిరుమల్, రామచంద్రరావు, సృజన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



గణేష్ నిమజ్జనానికి యుద్ధప్రాతిపదికన ఏర్పాట్లు

గతేడాదికంటే ఘనంగా.. ప్రశాంతంగా

ఉత్సవాల నిర్వహణకు నిర్ణయం

గోదావరిఖని, ప్రభాతవార్త: .



..... గణేష్ ఉత్సవాలు, శోభాయాత్రలు, నిమజ్జనోత్సవాలను గతంలో కంటే మరింత వైభవంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు అధికార యంత్రాంగం సమాయత్తమైంది. రామగుండం నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన సన్నాహక సమావేశంలో నిమజ్జన ఏర్పాట్లపై విస్తృతంగా చర్చించారు. రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ అధికారులకు దిశానిర్దేశం చేశారు. గోదావరి వంతెన వద్ద నిమజ్జనానికి రామగుండం నగర పరిధితోపాటు మంచిర్యాల, చెన్నూరు ప్రాంతాల నుంచి కూడా పెద్ద సంఖ్యలో విగ్రహాలు తరలివస్తాయని సమావేశంలో ప్రస్తావించారు. దీంతో నిమజ్జనం రోజు గోదావరి



వంతెన, పరిసర ప్రాంతాల్లో భారీ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికతో చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఆయా ప్రాంతాల అధికారులతోపాటు సింగరేణి, పోలీసు శాఖల సమన్వయాన్ని తీసుకోవాలని అన్నారు. రామగుండం నగర పరిధిలోని గణేష్ విగ్రహాలను ఒకేరోజు నిమజ్జనం చేయాలంటూ మండపాల నిర్వాహకుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయని ఎమ్మెల్యే తెలిపారు. దీనిని దృష్టిలో ఉంచుకుని భారీ సంఖ్యలో విగ్రహాలు ఒకేసారి తరలివచ్చినా ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని సూచించారు. శోభాయాత్రలు, నిమజ్జన సమయంలో అత్యవసర సేవలకు అంతరాయం కలగకుండా అంబులెన్స్‌లు వెళ్లేందుకు ప్రత్యేక మార్గాలు అందుబాటులో ఉంచాలని చెప్పారు. మండపాల ఏర్పాటులోనూ జాగ్రత్తలు తప్పనిసరని స్పష్టం చేశారు. రహదారులను తవ్వకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని నిర్వాహకులను కోరారు. గణేష్ మండపాలకు ఉచిత విద్యుత్ కనెక్షన్లు అందిస్తున్నందున అక్రమంగా విద్యుత్ తీగలను లైన్లకు తగిలించరాదని ఎమ్మెల్యే హెచ్చరించారు. షార్ట్‌సర్క్యూట్ వంటి ప్రమాదాలను నివారించేందుకు ఎంసీబీలు ఏర్పాటు చేసుకోవాలని, మండపాల వద్ద ఇసుక బకెట్లు, నీటి డ్రమ్ములు సిద్ధంగా ఉంచాలని సూచించారు. పరిశుభ్రతపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ నిమజ్జన శోభాయాత్రలు సాఫీగా సాగేందుకు రహదారులపై గుంతలను వెంటనే పూడ్చాలని సూచించారు. విగ్రహాల తరలింపునకు అడ్డంకిగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించాలని చెప్పారు. నిమజ్జనం రోజు విద్యుత్ సమస్యలు తలెత్తకుండా ఎన్‌పీడీసీఎల్ చర్యలు తీసుకోవాలని, గోదావరి వంతెన వద్ద మొబైల్ ట్రాన్స్‌ఫార్మర్‌ను సిద్ధంగా ఉంచాలని కోరారు. బి పవర్‌హౌస్ నుంచి గోదావరి వంతెన వరకు ప్రత్యేక పారిశుద్ధ్య చర్యలు చేపట్టడంతోపాటు అన్ని వీధి దీపాలు పనిచేసేలా చూడాలని ఆదేశించారు. నగరంలోని ప్రధాన కూడళ్లను వినాయక చవితి నుంచి సిరీస్ దీపాలతో అలంకరించాలని సూచించారు. అదనపు కలెక్టర్ జె. అరుణశ్రీ మాట్లాడుతూ ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ రంగ సంస్థల సమన్వయంతో సమగ్ర కార్యాచరణ ప్రణాళిక అమలు చేస్తామని తెలిపారు. రహదారుల మరమ్మతులు, ప్రత్యేక పారిశుద్ధం, విద్యుద్దీపాలు, బారికేడ్లు, సీసీ కెమెరాల ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. నిమజ్జనం రోజు అంబులెన్స్‌లతోపాటు ప్రత్యేక వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తామని డీఎంహెచ్‌వో పవిత్ర తెలిపారు. గత అనుభవాల దృష్ట్యా పోలీసు శాఖ మరింత అప్రమత్తంగా పనిచేస్తుందని ఏసీపీ ముడుత రమేష్ చెప్పారు. విగ్రహాలను సాధ్యమైనంత త్వరగా నిమజ్జన ప్రాంతానికి తరలించేందుకు ఉత్సవ కమిటీలు సహకరించాలని కోరారు. రోడ్ల మధ్య వాహనాలను నిలిపితే కేసులు నమోదు చేస్తామని ట్రాఫిక్ అధికారులు హెచ్చరించారు. ట్రాఫిక్ సిబ్బందికి ప్రజలు సహకరించాలని కోరారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ పాతపెల్లి ఎల్లయ్య, కార్పొరేటర్లు, నగరపాలక సంస్థ అధికారులు, సింగరేణి, ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్, జెన్‌కో, ఎన్‌పీడీసీఎల్, పోలీసు, వైద్య, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులు, వివిధ హిందూ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గా సింగం

అంతర్గాం, ప్రభాత వార్త :



అంతర్గాం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గా పెద్దంపేట గ్రామానికి చెందిన సింగం కిరణ్ గౌడ్ నియామకం అయ్యారు. ఈ మేరకు రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ గురువారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం లో నియామకపు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగం కిరణ్ గౌడ్ మాట్లాడుతూ తనపై నమ్మకం తో అప్పగించిన భాద్యత ను సమర్థంగా నిర్వహించి మండలం లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు పనిచేస్తూ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం లోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను అర్హులైన పేదలకు అందేలా స్థానిక ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ నాయకత్వం లో తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ మండల అధ్యక్ష పదవికి తనను ఎంపిక చేసిన ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ కు సింగం కిరణ్ గౌడ్ ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు. మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గా సింగం నియామకం కావడం పట్ల మండలానికి చెందిన సర్పంచ్ లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గౌడ సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడిగా ప్రేమ్ సాగర్ రెడ్డి

ఓదెల,ప్రభాతవార్త:



ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి మరోసారి నియమితులయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, డీసీసీ అధ్యక్షులు, ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్ ఠాకూర్, ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మరోసారి మండల అధ్యక్షుడిగా బాధ్యతలు అప్పగించినందుకు కాంగ్రెస్ పార్టీని మండలంలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యలను తెలుసుకుని, వాటి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుగా మూల ప్రేమ్ సాగర్ రెడ్డి నియామకం పట్ల కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు

పాలకుర్తి అభివృద్ధికి రాజ్‌ఠాకూర్ రూట్‌మ్యాప్

గోదావరిఖని ,ప్రభాతవార్త:

..... రామగుండం నియోజకవర్గ అభివృద్ధిలో పాలకుర్తి మండలానికి ప్రత్యేక ప్రాధాన్యం కల్పించేందుకు ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్‌ఠాకూర్ కార్యాచరణకు శ్రీకారం చుట్టారు. పరిపాలనా వ్యవస్థను బలోపేతం చేసే దిశగా తహసీల్దార్, సంయుక్త సబ్ రిజిస్ట్రార్, కార్యనిర్వాహక మేజిస్ట్రేట్ కార్యాలయాలు అందుబాటులోకి వచ్చాయి. వీటిని ఎమ్మెల్యే గురువారం ప్రారంభించారు. త్వరలో ఎంపీడీవో కార్యాలయం ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించడంతో పాలకుర్తిలో పరిపాలనా సేవల విస్తరణకు మరింత ఊతం లభించనుంది. నూతన కార్యాలయాల ఏర్పాటుతో రెవెన్యూ, రిజిస్ట్రేషన్, ఇతర ప్రభుత్వ సేవల కోసం ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సిన పరిస్థితి తగ్గుతుందని తెలిపారు. ప్రభుత్వం-అధికార యంత్రాంగం సమన్వయంతో నియోజ కవర్గాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నామని చెప్పారు. పరిపాలన నుంచి పారిశ్రామిక ప్రగతి వరకు..పాలకుర్తిని కేవలం మండల కేంద్రంగా కాకుండా భవిష్యత్తులో పారిశ్రామికంగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని రాజ్‌ఠాకూర్ పేర్కొన్నారు. మౌలిక వసతులు మెరుగుపర చడంతోపాటు పరిశ్రమలకు అనుకూల వాతావరణం కల్పించి స్థానికంగా ఉపాధి అవకాశాలు పెంచేందుకు కృషి చేస్తానన్నారు. ప్రభుత్వ కార్యాల యాల విస్తరణ, అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలతో పాలకుర్తి రూపు రేఖలు మార్చే దిశగా అడుగులు వేస్తున్నట్లు తెలిపారు. మహిళా భవన్‌కు రూ. 2 కోట్లు మహిళల కోసం పాలకుర్తిలో రూ. 2 కోట్లతో ప్రత్యేక మహిళా భవన్ నిర్మించేందుకు చర్యలు చేపడుతున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. మహిళా సంక్షేమం, సాధికారతకు ప్రాధాన్యం ఇస్తున్నామని, వారికి అవసరమైన వసతులను ఒకే వేదికపై అందుబాటులోకి తీసుకురావడమే లక్ష్యమన్నారు. సంక్షేమానికి డిజిటల్ కార్డుల అనుసంధానంఅనంతరం మహిళలకు నూతన డిజిటల్ రేషన్ కార్డులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. అర్హత ఉన్న ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా చర్యలు తీసుకుం టామని తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలు చేరువ చేయడంతో పాటు అభివృద్ధి ఫలాలు క్షేత్రస్థాయికి చేరేలా పనిచేస్తామని చెప్పారు .కార్యక్రమంలో రెవెన్యూ, మండల పరిషత్, పోలీసు శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, సర్పంచులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఇంటర్నిషిప్ అనుభవం ఎంతో కీలకం

పెద్దపల్లి, ప్రభాతవార్త:



విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు ఇంటర్నిషిప్ అనుభవం ఎంతో కీలకమని గాయత్రి డిగ్రీ కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ అన్నారు. గురువారం పెద్దపల్లిలోని గాయత్రి డిగ్రీ, పీజీ కళాశాలలో ఇండియన్ పోస్ట్ పేమెంట్ బ్యాంక్ (ఐపీపీబీ) ఆధ్వర్యంలో ఇంటర్నిషిప్ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్ల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్‌తోపాటు ఐపీపీబీ సీనియర్ మేనేజర్ రాజేష్, మేనేజర్ శ్రీనివాస్, పోస్ట్ ఉమెన్ అనూష ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులకు ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ అల్లెంకి శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు ఇంటర్నిషిప్ ద్వారా ఆర్జించే ఆచరణాత్మక జ్ఞానం, అనుభవం భవిష్యత్తులో వారి కెరీర్ అభివృద్ధికి ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. ఇలాంటి ప్రాజెక్టులు, శిక్షణా కార్యక్రమాలు విద్యార్థులలో నైపుణ్యాలను పెంపొందించి, భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించడానికి చక్కటి బాటలు వేస్తాయని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా విద్యార్థులు తమకు చక్కటి అనుభవాన్ని అందించిన ఐపీపీబీ బృందానికి, కళాశాల యాజమాన్యానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక బృందం, ఐపీపీబీ అధికారులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

సన్‌షైన్ వేద వ్యాస పాఠశాలలలో కృష్ణ జన్మాష్టమి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవా

మండల కేంద్రంలోని వేదవ్యాస పాఠశాలలో పెగడపల్లి గ్రామంలోని సన్‌షైన్ లెర్నింగ్ పాఠశాలలలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను గురువారం అత్యంత భక్తిశ్రద్ధలతో, నిర్వహించారు. పాఠశాల లా ప్రాంగణమంతా ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడగా, విద్యార్థులు శ్రీకృష్ణుడు, రాధ గోపికల వేషధారణలో అందరినీ ఆకట్టుకున్నారు. చిన్నారుల అందమైన వేషధారణలు, భక్తి గీతాలు, నృత్యాలు మరియు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. సన్‌షైన్ పాఠశాలలో సర్పంచ్ ఆ రెల్లి రమేష్ మాజీ ఎంపీపీ గోపగోని సారయ్య గౌడ్, హాజరై వేడుకలను ప్రారంభించారు. శ్రీకృష్ణుని జీవితం ప్రతి ఒక్కరికీ ఆదర్శప్రాయమని అన్నారు. ధర్మాన్ని కాపాడటం, సత్యం కోసం నిలబడటం, కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవడం వంటి గొప్ప సందేశాలను శ్రీకృష్ణుడు తన జీవితం ద్వారా ప్రపంచానికి అందించారని తెలిపారు. అనంతరం పాఠశాల ల కరస్పాండెంట్ సయ్యద్ నసీర్ ఉమామహేశ్వర్ లు మాట్లాడుతూ, భారతీయ సంస్కృతి సంప్రదాయాలను చిన్నారులకు పరిచయం చేయడం ఎంతో ముఖ్యమని అన్నారు. ఇటువంటి పండుగలు పిల్లల్లో భక్తి, సంస్కారం, ఐక్యత మంచి విలువలను పెంపొందిస్తాయని తెలిపారు. శ్రీకృష్ణుని జీవితం ప్రేమ, స్నేహం, ధైర్యం, కర్తవ్యనిష్ఠ ధర్మానికిప్రతీక అనిపేర్కొన్నారు. పిల్లలు చిన్నప్పటి నుంచే మన భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు మరియు గొప్ప వ్యక్తుల జీవిత చరిత్రలను తెలుసుకోవాలని ఆయన సూచించారు. విద్యతో పాటు నైతిక విలువలు కూడా ఎంతో అవసరమని, మంచి విలువలతో కూడిన విద్యార్థులే భవిష్యత్తులో సమాజానికి ఉపయోగపడే మంచి పౌరులుగా ఎదుగుతారని అన్నారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాఠశాలల సిబ్బంది పాల్గొన్నారు